Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శనివారం, నవంబర్ 30, 2024 | సంపుటి - 20 | సంచిక 61 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



విలేకరులు కావలెను

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064


# మహిళా కానిస్టేబుల్ హత్య

## కారుతో ఢీకొట్టి గొంతుకోసి హతమార్చిన తమ్ముడు

- రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో ఘటన
- నెలరోజుల క్రితమే ప్రేమ వివాహం చేసుకున్న నాగమణి



**హైదరాబాద్,డిసెంబర్8**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో మహిళా కానిస్టేబుల్ నాగమణి హత్యకు గురయ్యారు. రాయపోలు నుంచి ఎండ్లగూడ వెళ్లే రహదారిపై ఈ ఘటన జరిగింది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో నాగమణి విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఆమెకు వివాహం జరగ్గా, 10 నెలల క్రితం భర్తతో విడాకులయ్యాయి. అనంతరం నెల రోజుల క్రితం మరో వ్యక్తిని కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. 2లో..

## డ్యూటీకి వెళ్తూ..
# మృత్యువాత

### రోడ్డు ప్రమాదంలో ఐపీఎస్ అధికారి మృతి




**న్యూఢిల్లీ**

శిక్షణ పూర్తి చేసుకొని డ్యూటీలో చేరేందుకు వెళ్తున్న ఓ ఐపీఎస్ ఆఫీసర్‌ని మృత్యువు వెంటాడిరది. రోడ్డు ప్రమాదంలో సదరు ఆఫీసర్ ప్రాణాలు కోల్పోయాడు. విధుల్లో చేరాల్సిన అతను విగతజీవిగా మార్చురీలో చేరాడు. ఈ ఘటన కర్ణాటక రాష్ట్రంలో చోటు చేసుకుంది. మధ్యప్రదేశ్‌కు చెందిన హర్ష వర్ధన్ (26) సివిల్స్‌లో మంచి ర్యాంక్ సాధించి ఐపీఎస్ ఎంచుకున్నారు. కర్ణాటక కేడర్‌లో ఐపీఎస్‌కు ఎన్నికైన అతను.. మైసూరులోని కర్ణాటక పోలీస్ అకాడమీలో తన నాలుగు వారాల శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలో హసన్ జిల్లాలో ప్రొబేషనరీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా అతనికి తొలి పోస్టింగ్ వచ్చింది. 2లో..

# నిబంధనలకు పాతర

## తెలంగాణలో ఇష్టారీతిన వైద్యం దందా

- కాసుల కోసం ఆర్ఎంపీ, పీఎంపీలకు పర్సంటేజీలు..
- వైద్యులకు మందుల కంపెనీల కార్ల, టూర్ల బహుమతుల ఎర
- ఆగని వైద్యుల ఆగడాలు.. అడ్డదారుల్లో వైద్య పట్టాలు
- ప్రజలను ఆకర్షించడానికి అసలు కన్నా నకిలీ వైద్యులకే డిగ్రీలు ఎక్కువ..



- నాడి చూడటం తెలిస్తే చాలు నలుగురు వైద్యులు జతకలిసి నర్సింగ్ హోంలు తెరుస్తారిక్కడ
- అవసరం లేకున్నా ఆ పరేషన్లు
- వైద్యులు రాసిన మందుల పేర్లు తెలియట్లే అంటున్న "పేషంట్లు"
- ఆగని లింగ నిర్ధారణ "పరీక్ష"లు అక్రమ "సంబంధాల" అబార్షన్లు

**స్టేట్‌బ్యూరో**
**హైదరాబాద్, డిసెంబర్2**

ప్రభుత్వ నిబంధనలకు పాతరేసి తెలంగాణ రాష్ట్రంలో వైద్య వ్యాపారం విరాజిల్లుతుంది. లింగ నిర్ధారణ పరీక్షలు, అక్రమ సంబంధాల అబార్షన్లు ఆగట్లేదు. ప్రజలను ఇట్టే ఆకర్షించడానికి అసలు కన్నా నకిలీ వైద్యులు డిగ్రీలెక్కువ పెట్టుకుంటూ పెద్ద డాక్టర్లుగా చలా"మణి" పొందుతున్నారు. కా"కే"సుల కోసం ఆర్ఎంపీ, పీఎంపీలకు పర్సంటేజీల పరంపర సాగుతుంది. వైద్యులకు మందుల కంపెనీల కార్ల, టూర్ల బహుమతుల నజరానాల ఎరగా వేస్తున్నారనేది జగమెరిగిన సత్యం. అనారోగ్యంతో ఆసుపత్రికి వస్తే ప్రజలు ఆరోగ్యంగా తిరిగి వెళ్ళేలా వైద్య సేవలు అందించాలనే సేవా భావాన్ని వైద్యులు మరిచారనే విమర్శలు ఉన్నాయి. ప్రజల ఆరోపణలు, ప్రత్యారోపణలకు తగ్గట్టు వైద్యుల పని తీరు అద్దం పడుతుంది. అడ్డదారుల్లో వైద్య పట్టాలు పొందిన వారు. నాడి చూడటం వస్తే చాలు నలుగురు జతకలిసి నర్సింగ్ హోంలు తెరిచి కా"కే"సుల కోసం కక్కుర్తిపడి అవసరం లేకున్నా ఆపరేషన్లు చేస్తూ వైద్య వృత్తికే కళంకం తీసుకొస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైద్యులు రాసిన మందుల పేర్లు తెలియట్లే, నర్సింగ్ హోమ్‌ల ఆవరణలో ఉన్న మెడికల్ షాప్ ల నిర్వాహకులకు తప్పా ఇతర మెడికల్ షాప్ వారికి గీతల రాతలు అర్థం కావట్లేదని అంటున్నారని దీంతో నర్సింగ్ హోంల ఆవరణలో మెడికల్ షాప్ లను ఆశ్రయించక తప్పట్లేదని "పేషంట్లు" గగ్గోలు పెడుతున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తరువాయి2లో

## వాజేడు ఎస్ఐ
# ఆత్మహత్య..

- సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని సూసైడ్
- వ్యక్తిగత కారణాలే అంటున్న పోలీసులు
- ఎన్‌కౌంటర్ జరిగిన తెల్లవారే ఘటన
- ములుగు జిల్లాలో కలకలం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ ములుగు ప్రతినిధి,(**

తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఓ ఎస్ఐ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ములుగు జిల్లాలో కలకలం రేపుతోంది. ములుగు జిల్లా వాజేడు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న హరీష్ ముళ్లకట్ట సమీపంలోని ఫెరిడో రిసార్ట్స్‌లో సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

## చేవెళ్లలో ఘోర
# రోడ్డు ప్రమాదం

### నలుగురు మృతి,9మందికి తీవ్ర గాయాలు

- పలువురి పరిస్థితి విషమం
- రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముతున్న వారి పైకి దూసుకెళ్లిన లారీ
- లారీ క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్, పరిస్థితి విషమం
- రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గేటువద్ద ఘటన





**చేవెళ్ల, డిసెంబర్ 02 (నినాదం):**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని ఆలూరు గేటు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చేవెళ్ల పట్టణ కేంద్రం మీదుగా హైదరాబాద్ – బీజాపూర్ వెళ్లే రోడ్డు లో గత కొంల కాలం నుంచి రైతులు పండించిన కూరగాయలను రోడ్డు పక్కన కూరగాయలు వ్యాపారం చేసుకుంటున్నారు.

దారిలో వేళ్లే వారు ఆపి కూరగయాలు కొనంటూ ఉంటారు. సోమవారం దాదాపు నాలుగు గంటల 30 నిమిషాల సమయంలో చేవెళ్ల నుంచి వికారాబాద్ వైపుగా వెళ్తున్న లారీ రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకుంటున్న వారిపై మృత్యువు రూపంలో దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో అక్కడే కూరగాయలు అమ్ముకుంటున్న వ్యాపారస్తులపై నుంచి లారీ వెళ్లడంతో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందారు. వారి శరీర భాగాలు గుర్తుపట్టలేనంతగా నుజ్జునుజ్ అయ్యాయి మరొకరు పరిస్థితి విషమించడంతో చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి లోగా మృతి చెందారు. తీవ్ర గాయాల పాలైన వారిని మెరుగైన చికిత్స కోసం దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి తరలించారు. 2లో

## పది నెలల్లోనే అద్భుతాలు
# జరుగుతాయా?



- తెలంగాణ సమాజమే మా కుటుంబం
- ప్రభుత్వంపై విషప్రచారాన్ని తిప్పికొట్టండి
- మా తలరాతలు మార్చిన ప్రజాప్రభుత్వం
- మీరే ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి!
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలే అవుతోందని, ఈ పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా? అయినా ఈ కాలంలో మనం చేయాల్సింది చేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై జరుగుతోన్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మీరు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అన్నారు. ఈ ప్రభుత్వం కష్టం మీద వచ్చిందని చెప్పడం లేదని, కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించడం ద్వారా మా తలరాతను మార్చి పెద్ద బాధ్యతలు ఇచ్చారని, కాబట్టి విషప్రచారాన్ని కూడా తిప్పికొట్టే బాధ్యత మీదే అన్నారు.

**హైదరాబాద్,డిసెంబర్**

ప్రజాపాలన... [illegible] వేస్తే ఉరి అన్న కేసీఆర్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని సీఎం అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉత్సవాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌లో గల హెచ్ఎండీఏ మైదానంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు.

213 అంబులెన్స్‌లను ప్రారంభించారు. 108, 102 వాహనాలను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత విద్య, వైద్యం అన్నారు. 2లో..

- ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం
- అంబులెన్సులు ప్రారంభించిన సీఎం
- సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా ఇందిరమ్మ పాలన
- దిగ్విజయంగా సాగుతున్న గృహజ్యోతి పథకం
- ప్రజాప్రభుత్వం సంకల్పం సత్ఫలితాలిస్తోంది
- హైదరాబాద్ లో 10 లక్షలకు పైగా కుటుంబాలకు లబ్ది
- గృహజ్యోతి పథకంపై సీఎం రేవంత్ ట్వీట్

## పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు
## మావోయిస్టుల మృతదేహాలను
# భద్రపరచండి

ఏటూరు నాగారం ఎన్‌కౌంటర్‌పై విచారణ


**హైదరాబాద్, డిసెంబర్8(నినాదం):**



ఏటూరు నాగారంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. భోజనంలో మత్తుపదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని, చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారని న్యాయస్థానానికి తెలిపారు. తరువాయి2లో

## 'ప్రగతి'తో పరుగులు పెడుతోన్న అభివృద్ధి

- మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోంది
- 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌ల వేగవంతం
- సైద్ బిజినెస్ స్కూల్, గేట్స్ ఫౌండేషన్ వెల్లడి
- ప్రధాని మోడీ పనితీరుపై ఆక్స్‌ఫర్డ్ ప్రశంసలు




**న్యూఢిల్లీ, నవంబర్ 2(:**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డిజిటల్ గవర్నెన్స్ ప్లాట్‌ఫారమ్ ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోందని ఆక్స్‌ఫర్ విశ్వవిద్యాలయం, గేట్స్ ఫౌండేషన్ అధ్యయనాల్లో వెల్లడైంది. 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌లను వేగవంతం చేసింది. దీని విలువ సుమారు 205 బిలియన్ల డాలర్లు. 'ఇది కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రూపకల్పన విషయంలో రెడ్ టేప్ బ్యూరోక్రసీని తగ్గించడానికి వీలు కల్పించింది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 44 2లో..

## జైలునుంచి విడుదలైన మరుసటి రోజే
# మంత్రి పదవా?!

**మంత్రి హోదాలో ఉంటే సాక్షుల్లో ఆందోళన నెలకొనదా?**

**సెంథిల్ బాలాజీ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆగ్రహంన్యూఢిల్లీ,**

మనీ లాండరింగ్ కేసులో... [illegible] బెయిల్ పొందిన తమిళ నాడు నేత సెంథిల్ బాలాజీకి... జైలు నుంచి విడుదలైన మరుసటి రోజే మంత్రి పదవి లభించడంపై సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. మేం బెయిల్ ఇచ్చాం... తర్వాత రోజే మీరు ... జరుగుతోంది? అంటూ జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ... సెంథిల్ బాలాజీ బెయిల్ తీర్పును రీకాల్ చేయాలంటూ దాఖలైన పిటిషన్ ను 2లో..



## తెలుగు విశ్వవిద్యాలయం క్యాంపస్‌ను
# ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,డిసెంబర్8**

[illegible] విశ్వవిద్యాలయం నూతన క్యాంపస్ ను సోమవారం నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. 100 ఎకరాల సువిశాల ప్రాంగణంలో ఏర్పాటైన ఈ యూనివర్సిటీ నిర్మాణానికి ఇప్పటి దాకా రూ.35 కోట్లు వ్యయం చేసారు.

దినోత్సవాలను కూడా మంత్రి ప్రారంభించారు. విశ్వవిద్యాలయ విద్యార్థులకు కంప్యూటర్ల వినియోగంలో ప్రావీణ్యం కోసం 100 కంప్యూటర్లను కేటాయించనున్నట్టు శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. 2లో..

## మహిళా కానిస్టేబుల్ హత్య

ఇది నచ్చని ఆమె సోదరుడు పకడ్బందీగా ప్లాన్ చేసి, డ్యూటీకి వెళ్తుండగా కార్‌తో ఢీ కొట్టి, వేట కొడవలితో నరికి హత్య చేశాడని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ‘8 సంవత్సరాలుగా నేను నాగమణి ప్రేమించుకుంటున్నాం. మా ప్రేమ విషయం తెలిసి ఇంట్లో వాళ్లు నాగమణిని పట్టించుకోవడం మానేశారు. 2021లో ఆమెకు కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. అంతకుముందు 4 సంవత్సరాలు తను హాస్టల్?లోనే ఉంది. ఆ సమయంలో నేనే ఆమెకు కావాల్సిన అవసరాలు తీర్చి చదివించాను. కానిస్టేబుల్ జాబ్ వచ్చాక తల్లిదండ్రులు ఆమెకు దగ్గరయ్యారు. నవంబర్ 10వ తేదీన యాదగిరిగుట్టలో మేం పెళ్లి చేసుకున్నాం. పెళ్లి చేసుకున్న వెంటనే మాకు ప్రాణహాని ఉందని పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేశాం. మేం పెళ్లి చేసుకున్నప్పటి నుంచి మమ్మల్ని చంపుతామని నాగమణి కుటుంబసభ్యులు బెదిరిస్తూ వచ్చారు. ఈరోజు అనుకున్నట్టే నా భార్యను వాళ్ల తమ్ముడు చంపేశాడు. రాయపోల్ నుంచి హయత్?నగర్ బయలుదేరే ముందు నాకు ఫోన్ చేసింది. మా తమ్ముడు నన్ను చంపేస్తున్నాడు అంటూ ఫోన్ కట్ చేసింది. వెంటనే మా అన్నయ్యకు విషయం చెప్పాను. ఆయన వెళ్లేలోపే రక్తపు మడుగులో నాగమణి కొట్టుకుంటుంది.’ అని నాగమణి భర్త శ్రీకాంత్ వివరించారు.

## డ్యూటీకి వెళ్తూ.. మృత్యువాత

సోమవారం డ్యూటీలో రిపోర్ట్ చేయాల్సి ఉంది. దీంతో అతను ఆదివారం రాత్రి అక్కడికి పయనమయ్యారు. ఇంతలో మృత్యువు రోడ్డు ప్రమాదం రూపంలో వెంటాడిరది. సోమవారం తెల్లవారుజామున ఆయన ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. కారు టైరు ఒక్కసారిగా పేలింది. అనంతరం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఇంటిని, ఆపక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో హర్ష వర్ధన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే, ప్రమాద తీవ్రత కారణంగా అతను చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. డ్రైవర్ మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

## జైలు నుంచి విడుదలైన మరుసటి రోజే మంత్రి పదవా?!

జస్టిస్ ఓకా, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసీ ధర్మాసనం విచారించింది. మేం ఇలా బెయిల్ ఇచ్చామో లేదో, అలా మీరు మంత్రి అయిపోయారు... ఇప్పుడీ కేసులో సాక్షుల పరిస్థితి ఏంటి? మీరు మంత్రి హోదాలో అధికార పీఠంపై ఉన్నందున సాక్షుల్లో ఆందోళన నెలకొనదా? అని సుప్రీం ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. అయితే సెంథిల్ బాలాజీ బెయిల్ పై పునరాలోచన లేదని, అతడి బెయిల్ రద్దు చేయబోమని స్పష్టం చేసింది. కానీ, సాక్షులు ఆందోళనకు గురవుతారన్న అంశాన్ని మాత్రం పరిగణనలోకి తీసుకుంటామని, ఆ అంశం వరకు విచారణ జరుపుతామని తెలిపింది. ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ డబ్బు వసూలు చేసిన కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీని ఈడీ 2023 జూన్ 14న అరెస్ట్ చేసింది. సెంథిల్ బాలాజీ 2011-15లో అన్నాడీఎంకే ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు ఈ స్కాం జరిగింది. సెంథిల్ బాలాజీ 2018లో అన్నాడీఎంకేను వీడి డీఎంకే పార్టీలో చేరారు. స్టాలిన్ ప్రభుత్వంలో మంత్రి పదవిని చేపట్టారు. అయితే, క్యాష్ ఫర్ జాబ్ స్కాంలో ఆయన జైలుకు వెళ్లడంతో మంత్రి పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. సెంథిల్ బాలాజీకి గత సెప్టెంబరులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయగా, విడుదలైన మరుసటి రోజే ఆయనకు స్టాలిన్ సర్కారు మళ్లీ మంత్రి పదవి ఇచ్చింది.

తెలుగు విశ్వవిద్యాలయం క్యాంపస్‌ను

## ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

కృత్రిమ మేథలో విద్యార్థులు ప్రావీణ్యం సంపాదించుకోవాలని శ్రీధర్ బాబు సూచించారు. విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేసుకునేలోగా వారికి ఇష్టమైన రంగంలో నైపుణ్య శిక్షణ అందిస్తాం. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం పైనే సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల వారసత్వాన్ని భావితరాలకు అందించే లక్ష్యంతోనే తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు.
పద్మభూషణ్ వరప్రసాద రెడ్డికి విశిష్ట పురస్కారం అందించిన మంత్రి శ్రీధర్ బాబు. పురస్కారంతో పాటు లక్ష రూపాయల నగదు బహుమతి అందజేత విశ్వవిద్యాలయ అభివృద్ధికి కోటి రూపాయల విరాళం అందించిన వరప్రసాద రెడ్డి, విశ్వవిద్యాలయం విద్యార్థుల చిత్ర లేఖనం ప్రతిభను అమెరికా, మలేషియా దేశాల్లో ఏర్పాటు చేసిన ప్రదర్శనల్లో చూసాం. ఇప్పటి దాక విశ్వవిద్యాలయ కీర్తిని చాటుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటుతూ వచ్చిన మహనీయులకు ధన్యవాదాలు, ఉప కులపతి నిత్యానందరావు నేతృత్వంలో ఇంకా అభివృద్ధి చెందాలని’ ఆకాంక్షించారు.

## ‘ప్రగతి’తో పరుగులు పెడుతోన్న అభివృద్ధి

ప్రగతి సమావేశాలు నిర్వహించి మొత్తం రూ.18.12 లక్షల కోట్లతో 355 ప్రాజెక్టులపై సమీక్షించారు ‘అని డిసెంబర్ 2 న విడుదల చేసిన అధ్యయనంలో వెల్లడిరచాయి. కాగా తాజా సమావేశంలో రోడ్డు కనెక్టివిటీకి సంబంధించి రెండు, రెండు రైలు, బొగ్గు, విద్యుత్, జలవనరుల రంగాల్లో ఒక్కో ప్రాజెక్టుతో సహా ఏడు ప్రాజెక్టులపై సమీక్ష జరిగింది. ఈ ప్రాజెక్టుల వ్యయం మొత్తం రూ.76,500 కోట్లకు పైగానే. ఈ ప్రాజెక్టులు 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించినవి. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, జార?ండ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, ఒడిశా, గోవా, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఢల్లీలో ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. 340 ప్రాజెక్టులలో చాలా వరకు మూడు నుండి 20 సంవత్సరాల వరకు గడువు ముగిసినట్లు కేస్ స్టడీ పేర్కొంది. ప్రగతి ప్లాట్ ఫామ్ లో ప్రాజెక్ట్ పర్యవేక్షణ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డ్ ఉంది. ఇది దశాబ్దాల నుండి నెలల వరకు ఆలస్యాన్ని తగ్గించడంలో సహాయపడిరది. 2015లో ప్రారంభించబడిన ప్రగతి ప్లాట్‌ఫారమ్ ప్రజల ఫిర్యాదులను పరిష్కరిస్తుంది, అలాగే ముఖ్యమైన కేంద్ర కార్యక్రమాలను అలాగే రాష్ట్రాలు ఫ్లాగ్ చేసిన ప్రాజెక్టులను పర్యవేక్షిస్తుంది. వాటిని సమీక్షిస్తుంది. అలాగే కేస్ స్టడీ కొన్ని ప్రాజెక్ట్‌లను హైలైట్ చేస్తుంది. జమ్మూ కాశ్మీర్‌లోని చీనాబ్ వంతెన, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు వంతెన, అస్సాంలోని బ్రహ్మపుత్రపై బోగీబీల్ వంతెన, 2018లో పూర్తయింది. జల్ జీవన్ మిషన్, భారతదేశంలోని ప్రతి గ్రామీణ గృహానికి ఇండోర్ ట్యాప్ వాటర్ కనెక్షన్‌లను అందించే కార్యక్రమం. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, రాష్ట్ర స్థాయి అమలు చేసే ఏజెన్సీల మధ్య మెరుగైన సమన్వయాన్ని సులభతరం చేయడం ద్వారా ప్రగతి సమీక్షలు ఈ చొరవపై పురోగతిని వేగవంతం చేయడంలో సహాయపడ్డాయి. ‘‘ఉదాహరణకు 2021లో జరిగిన ఒక సమీక్ష, ఆరు నెలల వ్యవధిలో నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో కొత్త కుళాయి కనెక్షన్‌ల రేటులో 20 శాతం పెరుగుదలకు దారితీసింది’ అని అధ్యయనం తెలిపింది. ‘2019లో, మొత్తం భారతీయ కుటుంబాలలో కేవలం 17 శాతం మాత్రమే నీటి సరఫరాను కలిగి ఉన్నాయిబీ నవంబర్ 2024 నాటికి, 79 శాతం మంది ఉన్నారు’ అని ఈ అధ్యయనాల్లో తేలింది.

## రాజ్యాంగంపై చర్చకు పార్లమెంట్ రెడీ

**ఫ్లోర్ లీడర్లతో లోక్‌సభ స్పీకర్ సమావేశం**

**నేటి నుంచి యథావిధిగా పార్లమెంటు సమావేశాలు**

న్యూఢిల్లీ : పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటికీ విపక్షాల ఆందోళనలతో ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. పలు అంశాలపై చర్చ జరపాలన్న విషయంపై కేంద్రం, విపక్షాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. ముఖ్యంగా రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో ఈ నెల 13, 14వ తేదీల్లో లోక్‌సభలో, 16, 17వ తేదీల్లో రాజ్యసభలో చర్చించేందుకు తేదీలు ఖరారు చేసినట్లు పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. మంగళవారం నుంచి ఉభయసభలు సజావుగా సాగేలా విపక్షాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.పార్లమెంట్‌లో అదానీ వ్యవహారం, మణిపుర్ పరిస్థితి, సంభాల్ ఘటన వంటి అంశాలపై చర్చ జరపాలని విపక్షాల డిమాండ్ చేశాయి. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో విపక్షాలు లేవనెత్తిన పలు అంశాలను చర్చించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం వల్ల కేంద్రం, విపక్షాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు తెరపడిరది. ముఖ్యంగా లోక్‌సభలో సంభాల్ అంశం, బంగ్లాదేశ్ పరిస్థితులపై చర్చించేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. . ఈ సమావేశంపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. పార్లమెంటు ప్రతిష్టంభనపై కేంద్రం, విపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చాయని... రేపటి నుంచి ఉభయ సభలు సజావుగా నడుస్తాయని ఆశిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా... పార్లమెంటు ఉభయ సభల్లో రాజ్యాంగంపై చర్చ జరగనుందని వెల్లడిరచారు. లోక్‌సభలో డిసెంబరు 13, 14 తేదీల్లో... రాజ్యసభలో డిసెంబరు 16, 17 తేదీల్లో భారత రాజ్యాంగంపై చర్చ చేపడుతున్నట్టు కిరణ్ రిజిజు వివరించారు.

# చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం

**- ముగ్గురు అక్కడికక్కడే మృతి**

ప్రమాదంలో అక్కడికక్కడే ఘటన స్థలంలో ముగ్గురు మరణించగా మరణించినట్లు స్థానికులు చెప్పారు. మృతులు నక్కలపల్లి రాములు (48) తండ్రి అంజయ్య ఆలూరు గ్రామం, దామరగిద్ద కృష్ణ (22) తండ్రి జంగయ్య ఆలూరు గ్రామం, ఎస్, సుజాత (38) భర్త వెంకట్‌రెడ్డి గ్రామం నాంచెర్ గ్రామాలుగా గుర్తించారు. మరో వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది, ఇదిలా ఉండగా మరో ఐదుగురు హైదరాబాద్‌లోని ఆసుపత్రిలలో చికిత్స పొందుతున్నారు. వారి ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదంలో డ్రైవర్ కూడా తీవ్ర గాయాల పాలైయ్యాడు, ప్రమాదం జరిగిన స్థలంలోనే లారీ క్యాబిన్‌లో ఇరుకుని నడం నుంచి కింద బాగం ఇరుకుని కదలేని పరిస్థిలో ఉన్నట్లు, హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు.

**బగ్గుమన్న స్థానిక నాయకులు...**

రోడ్డు పరిస్థితి బాగులేకనే ఇలాంటి ఘోరాలు జరుగుతున్నాయని, ఎన్నో ఏళ్లుగా హైదరాబాద్-బీజాపూర్ రోడ్డు కోసం ధర్నాలు చేసిన, వినతి పత్రాలు ఇచ్చిన రోడ్డు పరిస్థితి మారడం లేదని, ఇదిగో వచ్చింది, అదిగో రోడ్డు వచ్చిందంటూ కబుర్లు చెబుతున్నారే తప్పా పనులు మాత్రం ముందుకు సాగడంలేదని మండిపడుతున్నారు.
మృతుల కుటుంబాలను పరిమర్శించిన నాయకులు..
చేవెళ్ళ ప్రభుత్వ ఆసుపత్రికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ



ఎమ్మెల్యే కేఎస్ రత్నం, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పామెన భీంభరత్‌లు వారి కుటుంబాలకు పరామర్శించి, ప్రగాఢ సానుభూమి తెలిపారు.

## పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా?



తాము అధికారంలోకి వచ్చాక ఈ రెండిరటిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఏడాదిలోపు తమ ప్రభుత్వం వైద్యశాఖలో 14 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. వైద్య శాఖ బలోపేతమైతేనే ఆరోగ్య తెలంగాణ నిర్మాణమవుతుందన్నారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున వైద్య శాఖలో ఎవరూ భర్తీ చేయలేదన్నారు. దేశంలోనే అత్యధిక డాక్టర్లను అందించే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ సమాజమే తమ కుటుంబం అనుకొని తాము ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ ఎనిమిది మెడికల్ కాలేజీలను ఇచ్చి కనీస వసతులు కల్పించలేదని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఉద్యోగాలు ఊడితేనే యువతకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. పరీక్షలు వాయిదా వేయమని చాలామంది డిమాండ్ చేశారని, కానీ విద్యార్థుల విలువైన సమయం వృథా అవుతుందని అలా చేయలేదన్నారు. కానీ గత ప్రభుత్వం పలుమార్లు వాయిదా వేసిందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని... తాము మాత్రం పంటలు వేసేలా ప్రోత్సహించామన్నారు. సన్నాలకు రూ.500 బోనస్ ప్రకటించామని గుర్తు చేశారు. తాము అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు పడుతుంటే కొంతమందికి భయం పట్టుకుందన్నారు. సంక్రాంతికి ముందు గంగిరెద్దుల వాళ్లు వచ్చినట్లు కొంతమంది వస్తారని, కానీ వారు వచ్చేది పంచాయతీ ఎన్నికల కోసమే అన్నారు. సీఎంగా తన పనిని ఆపి పక్కన పెడితే... అభివృద్ధి ఆగిపోతుందన్నారు. అందుకే తాను పని మీద దృష్టి సారించానన్నారు. మీరు (కార్యకర్తలు, ప్రజలు) భుజాలపై మోస్తేనే తాము అధికారంలో కూర్చున్నామన్నారు. మాకు కుర్చీ రావడానికి కారణం ఈ ప్రజలు, కార్యకర్తలే అన్నారు. కాబట్టి ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మీదే అన్నారు. అందుకే ప్రతిపక్షం చేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టే బాధ్యత కూడా మీదేనని సభకు వచ్చిన వారిని ఉద్దేశించి అన్నారు. పేదలపై కరెంట్ బిల్లు భారం తప్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ‘గృహజ్యోతి’ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించే కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా కరెంట్ అందిస్తోంది. దీంతో ఆయా కుటుంబాలకు కరెంట్ బిల్లు చెల్లించే అవసరం తప్పింది. ఆమేరకు కుటుంబాలపై భారం తగ్గింది. ఈ పథకంపై తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. పేదల ఇంట విద్యుత్ వెలుగులు పంచాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పం సత్ఫలితాలను ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద కేవలం హైదరాబాద్ లోనే 10.52 లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నాయని సీఎం చెప్పారు. ఈ పరిణామం హర్షణీయం అని పేర్కొన్నారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా ఇందిరమ్మ పాలన నిలుస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

## వైఎస్ జగన్ ఆస్తులపై సీబీఐ, ఈడీలను ఆదేశించిన సుప్రీంకోర్టు

అమరావతి : వైఎస్ జగన్ ఆస్తుల కేసులపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. జగన్ ఆస్తులు కేసులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని సీబీఐ, ఈడీలను ఆదేశించింది. ఈ కేసులకు సంబంధించిన పూర్తి వివరాలు రెండు వారాల్లోగా అందించాలని.. కింది కోర్టులో ఉన్న డిశ్చార్జ్ పిటిషన్ల వివరాలు ఇవ్వాలని ధర్మాసనం పేర్కొంది. వీటితో పాటుగా తెలంగాణ హైకోర్టులో ఉన్న పెండిరగ్ అప్లికేషన్ల వివరాలు అందించాలని సుప్రీం కోర్టు పేర్కొంది. అలాగే సీబీఐ, ఈడీ కేసుల వివరాలు విడివిడిగా చార్ట్ రూపంలో అందించాలని.. ఈ మేరకు అన్ని వివరాలతో అఫిడవిట్లు రెండు వారాల్లో దాఖలు చేయాలని ఆదేశించింది. వైఎస్ జగన్ ఆస్తుల కేసులపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. విచారణ ఆలస్యం అవుతోందని.. కేసు విచారణ మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని గతంలో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. సోమవారం ఈ పిటిషన్‌పై జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం విచారణ చేయగా.. రోజువారీ పద్ధతిలో విచారణకు ఇప్పటికే ఆదేశాలున్నాయని ఇరుపక్షాల లాయర్లు తెలిపారు. ఈ మేరకు తెలంగాణ హైకోర్టు ఆదేశించినట్లు కోర్టుకు తెలిపారు.

## మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి




మావోయిస్టుల మృతదేహాలపై తీవ్ర గాయాలు ఉన్నాయని న్యాయవాది కోర్టులో వాదించారు. కనీసం వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టం చేశారన్నారు. ఎన్?హెచ్?ఆర్సీ నిబంధనలకు విరుద్ధంగా మావోయిస్టుల పట్ల పోలీసులు వ్యవహరించారని హైకోర్టుకు తెలిపారు. అనంతరం ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదిస్తూ, పోలీసులు భద్రత దృష్ట్యా మృతదేహాలను ఆసుపత్రికి తరలించామని కోర్టుకు తెలిపారు. కేఎంసీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలోనే పోస్టుమార్టం నిర్వహించారని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియను మొత్తం వీడియో తీశారని పేర్కొన్నారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలని పోలీసులకు ఆదేశాలిచ్చింది. అలాగే మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు చూపించాలని తెలిపింది. ఈ విషయంపై తదుపరి విచారణను రేపటికి(03-12-2024)కి హైకోర్టు వాయిదా వేసింది. మావోయిస్టుల ఎన్?కౌంటర్?పై డీజీపీ జితేందర్? రెడ్డి స్పందించారు. మావోయిస్టులపై విషపదార్థాలు ప్రయోగించారనేది దుష్ప్రచారమని అన్నారు. మావోయిస్టులు స్పృహ కోల్పోయాక కాల్పులు జరిపామనడం అవాస్తమని తెలిపారు. వారు అత్యాధునిక ఆయుధాలతో పోలీసులపై కాల్పులు జరిపారని వివరించారు. పెట్రోలింగ్? చేస్తున్న పోలీసులపై మావోయిస్టులు కాల్పులు జరపడంతో, పోలీసులు ఎదురు తిరిగి కాల్పులు జరపడంతో ఏడుగురు మావోయిస్టులు మరణించారని వెల్లడిరచారు. హైకోర్టు, ఎన్?హెచ్?ఆర్సీ సూచనల మేరకు శవపరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఎన్?కౌంటర్? కేసు దర్యాప్తు అధికారిగా వేరే జిల్లా డీఎస్పీని నియమించినట్లు డీజీపీ జితేందర్? ప్రెస్? నోట్?లో వివరాలు వెల్లడిరచారు. కాగా ములుగు జిల్లా ఏటూరు నాగారంలో జరిగిన ఎన్‌కౌంటర్?లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ బూటకు ఎన్?కౌంటర్?పై తెలంగాణ హైకోర్టులో పౌరహక్కుల సంఘం లంచ్ మోషన్ పిటిషన్?ను దాఖలు చేసింది. మావోయిస్టుల భోజనంలో విషప్రయోగం జరిగిందని పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై న్యాయస్థానం మధ్యాహ్నం విచారణను చేపట్టింది. మృతదేహాలను వైద్య నిపుణుల సమక్షంలో పోస్టుమార్టం జరపాలని పిటిషన్?లో పౌరహక్కుల సంఘం పేర్కొంది. పోస్టుమార్టాన్ని వీడియో ద్వారా రికార్డు చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించారు. మరోవైపు కుర్సం మంగు, అలియాస్ భద్రుపై రూ.20 లక్షల రివార్డు ఉన్నట్లు జిల్లా ఎస్పీ శబరీష్? తెలిపారు. పూలకొమ్మ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న గ్రౌండ్స్? బలగాలపై మావోయిస్టులు దాడి చేయడంతో ఆత్మ రక్షణ నిమిత్తం కాల్పులు జరిపామని తెలిపారు. మావోయిస్టుల మృతదేహాల తరలింపులో హైడ్రామా చోటుచేసుకుంది. తెల్లవారుజామున ఎన్?కౌంటర్ జరిగినా, రాత్రి ఏడు గంటల వరకూ మృతదేహాల తరలింపు జరగలేదు. తొలుత ములుగు ఏరియా ఆసుపత్రికి మృతదేహాలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఫ్రీజర్లను సైతం సిద్ధం చేశారు. ఆఖరి నిమిషంలో రాత్రి పదకొండున్నర గంటల ప్రాంతంలో ఏటూరునాగారం సామాజిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇవాళ ఫోరెన్సిక్ వైద్యులు శవ పరీక్షలు నిర్వహించిన అనంతరం, మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు.వారం రోజుల పాటు పీపుల్స్ గెరిల్లా ఆర్మీ వారోత్సవాలు జరుగుతాయని మావోయిస్టులు ముందే ప్రకటించగా, దానికి ఒకరోజు ముందే ఈ ఘటన జరగడంతో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలినట్లైంది. ములుగు ఎన్?కౌంటర్? ఘటనపై తెలంగాణ పౌర హక్కుల సంఘం నేతలు పలు సందేహాలు వెలిబుచ్చుతున్నారు. పోలీసులెవ్వరికీ గాయాలు కాలేదని, అసలు ఎన్?కౌంటర్? జరిగినట్లు లేదని, అన్నంలో విషం పెట్టి, స్పృహ కోల్పోయిన తర్వాత చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపారని సంఘం నేతలు ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్?కౌంటర్?పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, నిపుణులైన వైద్య బృందం పర్యవేక్షణలో వైద్య పరీక్షలు జరగాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనా స్థలం నుంచి ఆయుధాలు, కిట్ బ్యాగులు, మావోయిస్టు విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వ నిబంధనలకు పాతర... ఇష్టారీతిన వైద్యం దందా

**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణ రాష్ట్రంలో అసలు వైద్యుల కన్నా, నకిలీ వైద్యులు డిగ్రీలు ఎక్కువ పెట్టుకొని ప్రజల ఆకర్షించడానికి యత్నాలతో కలకలం సృష్టిస్తున్నారు. అర్హత లేకున్నా నాసిరకం వైద్యంతో ప్రజల ప్రాణాలను తీస్తున్నారు. వైద్య, ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ నకిలీ వైద్యుల ఆగడాలు పెరిగిపోతున్నాయి. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాలను కాపాడే వైద్య వృత్తిలో నకిలీ డాక్టర్లు చేరుతున్నారు. చీమల పుట్టలో పాములు చేరినట్లు వైద్య వృత్తిలో నకిలీలు చేరి ప్రాణాంతకంగా మారుతున్నారు. ఆ వృత్తికే కళంకం తెస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతు న్నారు. నకిలీ వైద్య పట్టాలు కొను"గోల్" చేసి వైద్యులు గా చలా"మణి" పొందుతూ ప్రజలను మోసం చేస్తున్నారు. వారికి తెలిసిన అరకొర వైద్యంతో రోగుల ప్రాణాల తో చెడుగుడు ఆడుకుంటున్నారు. ధనార్జనే ధ్యేయంగా వైద్యం పేరుతో అడ్డగోలుగా రోగులను నిలువు దోపిడీ చేస్తున్నారు. మెడికల్ ఫీల్డ్ లో కొన్నేళ్ల పాటు అనుభవం ఉన్న కొందరు ఆర్ఎంపీలు, పీఎంపీలు సొంత క్లినిక్ లు తెరిచేస్తున్నారు. వీరిలో కొందరు వైద్యం వృత్తిలో బాగా అనుభవం ఉండి క్రిటికల్ కేసులను సైతం డీల్ చేయగలిగే నైపుణ్యం ఉన్న వారు బీడీఎంఎస్, బీహెచ్ఎంఎస్ వంటి వైద్య పట్టాలు పొంది అడ్డదారిలో భారీగా సంపాదించుకోవడానికి నర్సింగ్ హోం లెవెల్ లో ఆసుపత్రులు నడుపుతున్నారు. ప్రజల ప్రాణాలకు హాని కలిగించే నకిలీ వైద్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో సుమారు మూడు లక్షలకు పైగా ఆర్ఎంపీ, పీఎంపీలు నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోనూ వైద్యం చేస్తున్నారు. వీరిలో చాలా మందికి సరైన విద్యార్హతలు కూడా లేకపోవడం గమనార్హం. కనీస డిగ్రీ లేకుండా ఆర్ఎంపీ, పీఎంపీలుగా కొనసాగుతున్నారు. వారు మూడు లక్షకు పైగా ఉన్నట్లు అనధికారిక రికార్డులను బట్టి తెలుస్తోంది. యూనివర్శిటీల్లో వైద్య విద్యను అభ్యసించి పట్టాను సంపాదించు కున్నట్లుగా మార్కెట్ లో ప్రచారం చేసుకుంటూ క్లినిక్ లు నడుపుతున్నారు. ఫైల్స్, సుఖవ్యాధులు, ఎగ్జిమా, చర్మ సంబంధిత వ్యాధులతో పాటు ప్రభుత్వం నిషేధించిన అబార్షన్ కేసులు కూడా తాము సేఫ్ గా రహస్యంగా చేస్తామని, పేషెంట్ల వివరాలు బయటకు చెప్పకుండా గోప్యాన్ని పాటిస్తామని ప్రచారం చేసుకుంటూ రోగులను ఆకర్షిస్తూ లింగనిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. నకిలీ వైద్యులు అనేక మంది దర్జాగా నడుపుతున్న క్లినిక్ లు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా ఉన్నాయని ఇటీవల క్లినిక్ లపై రైడ్ చేసిన సంబంధిత శాఖ అధికారులు వెల్లడించడం గమనార్హం. అయితే వైద్య వృత్తిలో అనుభవమున్న కొందరు నకిలీ పట్టాలతో ఇతర రాష్ట్రాల నుంచి తీసు"కొని" వచ్చి క్లినిక్ లు ఓపెన్ చేసి డాక్టర్లుగా చెలా"మణి" పొందుతున్నారు. నకిలీ వైద్యులు వారికున్న వాక్చాతుర్యం, ఆహార్యంతో అసలైన డాక్టర్లుగా చెలామణి అవుతున్నారు. పెద్ద పెద్ద హోర్డింగులు, బోర్డులు పెట్టి క్లినిక్ లు స్టార్ట్ చేసి వైద్యం చేస్తున్నారు. భారీగా పెట్టుబడి పెట్టి అవసరమైన ఎక్విప్ మెంట్ కొనుగోలు చేసి, మెడికల్ ల్యాబ్ లు, మెడికల్ షాపులు, ఇతర అటాచ్డ్ డిపార్ట్మెంట్ ను ఏర్పాటు చేసుకుని ఓ ఫుల్ ఫ్లెడ్జ్ హాస్పిటల్ ను సెటప్ చేసుకుంటున్నారు. తాము నకిలీ డాక్టర్లమనే భయం వారిలో మచ్చుకైనా కనిపించకుండా మేనేజ్ చేస్తూ నిర్భీతిగా వైద్యవృత్తిలో కొనసాగుతున్నారు.

### తెలంగాణ వైద్య మండలి బృందం దాడులతో నకిలీ వైద్యుల బాగోతాలు బట్టబయలు

తెలంగాణ వైద్య మండలి వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్, సభ్యులు డాక్టర్ బండారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలోని యాంటీ క్వేకరీ బృందం ఆకస్మిక దాడులతో నకిలీ వైద్యుల భాగోతం బయట పడింది. ఇది ఒక జిల్లాకే పరిమితం చేయక రాష్ట్ర వ్యాప్తంగా దాడులు ముమ్మరం చేస్తే మరిన్ని విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని సంబంధిత శాఖ అధికారులు పేర్కొంతుండటం గమనార్హం. తెలంగాణ రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లో క్లినిక్ లపైన ఆకస్మిక రైడ్ లు నిర్వహించి నిజామాబాద్ జిల్లా లో పలువురు నకిలీ వైద్యులు ఉన్నట్లు గుర్తించి15 మంది నకిలీ డాక్టర్లపై కేసులు నమోదు చేసింది. తమ దాడులతో భయపడి చాలా మంది నకిలీ డాక్టర్ లు క్లినిక్ లు మూసేసుకున్నారని, మరోసారి రైడ్స్ నిర్వహిస్తామని అధికారులు చెపుతున్నారు. ఈ రైడ్స్ జరిగే వరకు వైద్య ఆరోగ్య శాఖలు సైతం ఈ నకిలీ డాక్టర్ ల భాగోతాన్ని పసిగట్ట లేకపోతున్నారు. నిజంగానే ఆ శాఖ అధికారులకు తమ పరిధిలో నకిలీ డాక్టర్లు వైద్య దందా చేస్తున్నారనే సమాచారం లేక యాక్షన్ తీసుకోలేదా? లేదంటే ధనంమూలం ఇదమ్ జగత్ అనే సూక్తికి ఆకర్షితులై నకిలీలతో కుమ్మక్కై వారి ఆటలను అనధికారికంగా పర్మీషన్లు ఇచ్చారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ వైద్యారోగ్యశాఖ తీరు ఎలా ఉన్నప్పటికీ అసలైన డాక్టర్లు, ఐఎంఏ లకు కూడా నిజంగా ఈ నకిలీ డాక్టర్ల బాగోతం తెలియలేదా? లేదంటే తమకెందుకులే అని మిన్నకుండిపోయారా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా అందరి మెదళ్లను తొలుస్తున్న ప్రశ్నలా మిగిలిపోయింది.

### అడ్డగోలుగా యాంటి బయోటిక్స్ వాడకం

హాస్పిటల్స్ కు వచ్చిన పేషంట్లకు ఈ నకిలీ డాక్టర్లు అడ్డగోలుగా యాంటీబయోటిక్ డ్రగ్స్ ఇస్తున్నట్లు తమ విచారణలో వెల్లడైందని తనిఖీలు చేపట్టిన అధికారులు చెబుతుండటం గమనార్హం. పేషంట్లకు ప్రతి చిన్న రోగానికి యాంటి బయోటిక్ డ్రగ్స్ కు అలవాటు చేయడం వలన భవిష్యత్తులో యాంటి బయోటిక్ డ్రగ్ కూడా పని చేయకుండా పోతుందని వారన్నారు. చిన్నపాటి జ్వరంతో వచ్చినా ఇన్ పేషంట్ గా చేర్చుకుని పేషంట్ కు ఐవీ ఫ్లూయిడ్స్ ఇవ్వడం, అధిక మోతాదులో స్టెరాయిడ్స్ ఇవ్వడం దృష్టికి వచ్చిందని అధికారులు పేర్కొన్నారు. ఇలాంటి ట్రీట్మెంట్ పేషంట్ల ప్రాణాలకు ప్రమాదకరంగా పరిణమించే అవకాశాలు కూడా ఉన్నాయని వారన్నారు.

### నిబంధనలతిక్రమించి నిర్భీతిగా అబార్షన్లు..

కొందరు మహిళలు అక్రమ సంబంధాలు, బాయ్



ఫ్రెండ్స్ వలలో పడి ప్రెగ్నెంట్ గా మారిన టీనేజ్ అమ్మాయిలకు అబార్షన్ చేస్తూ లక్షలు సంపాదించే ఈ నకిలీలను కొందరు ఏజెంట్ల ద్వారా బాధితులు వీరిని ఆశ్రయిస్తున్నారు. ఇలాంటి సందర్భాలను నకిలీ డాక్టర్లు భారీగా దండుకునేందుకు దొరికిన అవకాశంగా మలుచుకుంటున్నారు. అబార్షన్ సమయంలో పేషెంట్ పరిస్థితి ఉన్నట్టుండి క్రిటికల్ మారితే పేషంట్ ప్రాణాలకు ప్రమాదం వాటిల్లకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి. కానీ, ఇలాంటివేవీ చేసుకోకుండానే హడావిడిగా అబార్షన్ లు చేస్తున్నారు. ఒక్కసారి ఈ ప్రయత్నాలు బెడిసి కొట్టి పేషంట్ల పరిస్థితి విషమిస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. అలాంటప్పుడు పేషంట్లను వారి బంధువులు కార్పొరేట్ హాస్పిటల్స్ కు పేషంట్ ను ఉన్నఫలంగా తరలించిన సందర్భాలు కూడా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపీలు, పీఎంపీలు చేసిన అబార్షన్లు వికటించి మహిళల కు గర్భసంచి తొలగించిన దాఖలాలు కూడా ఉన్నాయి. ఈ కేసుల్లో ఆర్ఎంపీ, పీఎంపీ ల నుంచి లక్షల్లో నష్టపరిహారం వసూలు చేసి కేసులను మాఫీ చేయించుకున్న సంఘటనలు కోకొల్లలు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుకునే నకిలీ వైద్యుల ఆగడాలను అరికట్టేందుకు ప్రభుత్వం ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# జిల్లా ఆస్పత్రిలో గణనీయంగా పెరిగిన సేవలు

- జిల్లా ఆసుపత్రి వైద్య విభాగానికి ప్రత్యేక అభినందనలు
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందే వైద్య సేవలు గణనీయంగా పెరిగాయని, దీనికి కృషి చేసిన వైద్య విభాగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ నెలలో జిల్లా ఆసుపత్రిలో మొత్తం 10 వేల 539 ఔట్ పేషెంట్ లు, 1289 మంది ఇన్ పేషెంట్లు వైద్య సేవలు పొందారని కలెక్టర్ తెలిపారు. మన జిల్లా ఆసుపత్రిలో నవంబర్ నెలలో కంటి చరిత్ర చికిత్సలు నవంబర్ 22న ప్రారంభించామని, ఇప్పటి వరకు 18 మందికి కంటి శత్రువు చికిత్స సర్జరీలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో మొత్తం 5 వేల 88 మంది ఔట్ పేషెంట్లు, 667 మందు ఇన్ పేషెంట్లు వైద్య సేవలు పొందారని, నవంబర్ నెలలో మొత్తం 210 ప్రసవాలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ విభాగం, కంటి శాస్త్ర చికిత్స విభాగం, గైనకాలజిస్టులు, జనరల్ సర్జన్, ఈ.ఎన్.టి , డెంటల్ విభాగంలో నిపుణులైన డాక్టర్లు, అత్యాధునికమైన పరికరాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ సేవలు సైతం అందుబాటులో ఉన్నాయని వీటిని అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# వ్యాపారులకు న్యాయం జరిగేదాకా పోరాటం

- 3వ తేది ఎన్టీపీసీ గోదావరిఖని బజార్ బందు జయప్రదం చేయండి
- అభివృద్ధి పేర విధ్వంసం సృష్టిస్తూ చిరువ్యాపారుల జీవితాలను రోడ్డుపై పడేశారు
- చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపకుండా దుకణాలు కుల్చారు
- రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్




**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** రామగుండం నియోజకవర్గంలో గోదావరిఖని, ఎన్టీపిసి లో పాలకుల అభివృద్ధి పేరిట విద్వసం సృష్టిస్తూ వ్యాపారులను, చిరువ్యాపారులను ఆర్థిక నష్టానికి గురిచేస్తున్నారు. చిరు వ్యాపారులకు ఎటువంటి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయకుండా వారి వ్యాపార సంస్థలను కూల్చివేయడం వలన వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. చిరు వ్యాపారులకు న్యాయం జరిగేంతా వరకు పోరాడుతని మంగళవారం బజరుబంద్ కు వ్యాపారులు ప్రజలు పాల్గొని జయపద్రం చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ కోరారు. లక్ష్మినగర్, కళ్యాన్ నగర్, గణేష్ నగర్ ప్రాంతాల్లో రోడ్ల వెడల్పు పేర్ల మీద ఇండ్లు, షాపులను కూల్చి వేయడం వలన వ్యాపారస్తులు ఆర్థిక సంక్షోబానికి గురి అవుతున్నారని తెలిపారు. కళ్యాన్ నగర్ ప్రాంతంలో రోడ్లు తవ్వి వదిలేయడం వలన వ్యాపారాలు సాగాక ఆర్థిక నష్టానికి లోనవుతున్నారన్నారు. ఎన్టీపిసి గాంధీ మార్కెట్ చిరు వ్యాపారుల దుకాణాలను తొలగించడంతో వారు ఆకలితో అలమటిస్తు దిక్కు తోచని స్తితిలో ఉన్నారని వారికి ప్రత్యాంన్యాయం చూపించి వారిని ఆదుకోవాలన్నారు. రోజురోజుకు జనాభ తగ్గుతున్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వ్యాపారాలు నడవక ఇబ్బంది పడుతున్న స్తితిలో సుందరీకరణ పేరిట, రోడ్డు విస్తరణ పేరిట, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పేరిట ప్రశాంతంగా ఉన్న వ్యాపార ప్రాంతాల్లో కల్లోలం రేపుతున్న కూల్చివేతలకు నిరసనగా వ్యాపారులు, చిరువ్యాపారులు, కార్మిక కర్షక సకలజనులు ఐక్యం అవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఈ నేపథ్యంలో కూల్చివేతలను నిలిపి వేయాలని చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసిన తరువాతే వారి షాపులను తొలగించాలని అన్నారు. రోడ్డు వెడల్పుతో లక్ష్మీనగర్లో నిర్మాణాల కూల్చివేతలకు గురి అయ్యే ఇండ్లకు వ్యాపార సంస్థలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ 3 వ తేది మంగళవారం గోదావరిఖని, ఎన్టీపిసిలో జరిగే బజార్ బంద్ వ్యాపారులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ మోసం పై గర్జించిన మానకొండూరు నియోజకవర్గ బిజెపి శ్రేణులు

## - కొత్తగట్టు నుండి అలుగునూరు చౌరస్తా వరకు భారీ వాహన ర్యాలీ



**కరీంనగర్ టౌన్, డిసెంబర్2(ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు, వాగ్దానాలు ఇచ్చి, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ప్రజలను నమ్మించి మోసం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మానకొండూర్ నియోజకవర్గ బిజెపి శ్రేణులు ఆందోళన బాటపట్టారు. శంకరపట్నం మండలం కొత్తగట్టు, తాడికల్ ,గట్టుదుద్దనపల్లి, చెంజర్ల , మానకొండూర్, ముంజంపల్లి, పోరండ్ల, మన్నెంపెల్లి, ఇందిరానగర్ రామకృష్ణకాలనీ, తిమ్మాపూర్, మహాత్మా నగర్ , ఎల్ ఎండి కాలనీ మీదుగా అలుగునూరు చౌరస్తా వరకు భారీ వాహన ర్యాలీ చేపట్టింది. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు ఆయా గ్రామాలలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వాహన ర్యాలీని కొనసాగించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు, ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విడిచి పెట్టేదిలేదని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి, మాడ వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేదా మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వేంకట్ రెడ్డి. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధులు అలువెలి సమ్మిరెడ్డి, బొంతల కల్యాణ్ చంద్ర, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, ఏలేటి చంద్రరెడ్డి, శంకరపట్నం, మనకొండూర్, గన్నెరువరం బెజ్జంకి మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్, రాపాక ప్రవీణ్, నగునూరి శంకర్, కోలి పాక రాజు, నాయకులు దసరపు నరేందర్, కత్తి ప్రభాకర్, గొట్టే ముక్కల తిరుపతిరెడ్డి, సొన్నకుల శ్రీనివాస్, బోణాల మోహన్, ఎర్రోజు లక్మన్ కోటా శ్రవణ్ రెడ్డి, కనుకం సాగర్, బీజిలి సారయ్య, ప్రదీప్, పల్లె శివారెడ్డి ,అడప రవి, చిగురు శ్రీనివాస్, రాసమల శ్రీనివాస్, బోడ తిరుపతిరెడ్డి, దాసరి సంపత్, బొజ్జా సాయి ప్రకాష్, పుదారి రమణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా నిలవాలి..

## - దుప్పట్లు చీరలు పంపిణీ చేసిన సునీల్‌కు ఘనంగా సన్మానం



**జమ్మికుంట డిసెంబర్ 2 (ది క్రైమ్ న్యూస్):** మున్సిపల్ పరిధిలోని మారుతి నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న నిరుపేద వృద్ధులు వితంతువులకు చలి వణికిస్తున్న సమయంలో కన్న వారే పట్టించుకోని ఈ రోజుల్లో జమ్మికుంట సెయింట్ జోసెఫ్ హై స్కూల్ కరస్పాండెంట్ సునీల్ సోమవారం 10 కుటుంబాలకు 10 వేలు విలువ చేసే దుప్పట్లు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ సునీల్ మానవత్వంతో గత 25 సంవత్సరాల నుండి జమ్మికుంట ప్రాంతంలో ఉన్నటువంటి ఎందరో నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంతోపాటు విద్య వ్యాపారంగా కాకుండా జ్ఞాన సమాజ నిర్మాణం కోసం పాటుపడ్డారని, తమ విద్యాసంస్థలు చదివినటువంటి నిరుపేద విద్యార్థిని విద్యార్థులు, ఇంజనీర్లు, డాక్టర్లు ,లాయర్లు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, మేధావులు అయ్యారని తెలిపారు.నాటి నుండి నేటి వరకు అనేక సేవా కార్యక్రమాలు చేసి వందలాది కుటుంబాలకు చేయూతను అందించడంలో ముందు వరుసలో ఉన్నాడని అభివర్ణించాడు. ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకొని నిరుపేదలకు అండగా నిలవాలని కోరారు.మారుతి నగర్ ప్రాంతంలో ఉన్నటువంటి కాగితాలు ఇనుప సామాన్లు ఏరుకుని జీవించే నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి పక్కా ఇండ్లు, కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.అనంతరం సునీల్ శాలువాతో సత్కరించి అభినందనలు, కృత్ఞతలు తెలిపారు.

# కరాటే పోటీలలో ఆదర్శ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** హనుమకొండ జకిరియా ఫంక్షన్ హాల్‌లో బిఎంఆర్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలలో పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి శ్రీ ఆదర్శ స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచి గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ప్రతిభ కనబరిచిన విధ్యార్థులను పాఠశాల కరెస్పాండంట్ చిప్ప భాస్కర్, ప్రధానోపాధ్యాయులు సుజాత, ఉపాధ్యాయులు, బిఎంఆర్ అకాడమీ ఫౌండర్ బండారి సంతోష్, కరాటే మాస్టర్ కర్ర వెంకటేష్ అభినందించారు.

# జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు నిర్మించాలి





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు నిర్మించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సిపిఎం పెద్దపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కల్లేపల్లి అశోక్, సీపెల్లి రవీందర్ లు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంగా ఏర్పడ్డాక జిల్లా కేంద్రానికి వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అనేక పనుల నిమిత్తం, జిల్లా కేంద్రంలో ప్రధాన ప్రభుత్వాసుపత్రి జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం, రైల్వే స్టేషన్, వ్యాపారాల కొరకు జిల్లా కేంద్రానికి ప్రజలు వస్తూ వెళ్తున్నారు.ఈ క్రమంలో వాహనాల రద్దీ పెరిగి 2021 నుండి 2024 వరకు సుమారుగా పెద్దకాల్వల గ్రామంనుండి మంథని బ్రిడ్జి వరకు 70 రోడ్డు ప్రమాదలు జరిగినవి. దీంట్లో 30 మంది ప్రాణాలు కోల్పోయారు.40 మంది అంగవైకల్యం పాలయ్యారని అన్నారు.దీనితో బాధిత కుటుంబాలు పడుతున్నారు.కావున జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు నిర్మించి రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో కి భారీ వాహనాలు రావడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు బైపాస్ రోడ్ నిర్మిస్తే భారీ వాహనాలు జిల్లా కేంద్రంలోనికి రాకుండా ఉంటాయి.దీని వలన కొంతవరకు ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంటుందని అన్నారు.వెంటనే పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు మంజూరు చేయించి నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మోదుంపల్లి శ్రావణ్, జిల్లాల ప్రశాంత్, ఎండి ఖాజా, కల్లేపల్లి సూరజ్,నితిన్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# రామానుజన్ జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీల నిర్వహణ




**ముత్తారం.డిసెంబర్.02.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల విద్యావనరుల కేంద్రంలో శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకుని తెలంగాణ గణిత ఫోరం (టీఎంఫ్ )పెద్దపల్లి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు గణిత శాస్త్ర పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి స్థానంలో ఇంద్రరాణి జడ్పీహెచ్ఎస్ ముత్తారం, రెండవ స్థానంలో నక్షత్ర జడ్పీహెచ్ఎస్ ముత్తారం, మూడో స్థానంలో యశ్వంత్ జడ్పీహెచ్ఎస్ ఖమ్మంపల్లి గెలుపొందారు. అదేవిధంగా సొసైటీ పాఠశాలకు సంబంధించి మొదటి స్థానంలో అక్షయ మోడల్ స్కూల్, రెండవ స్థానంలో సాయికీర్తన కేజీబీవీ,మూడవ స్థానంలో సహస్ర కేజీబీవీ గెలుపొందారు.ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఏంఈఓ ఓదెలు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో టిఎంఎఫ్ ముత్తారం మండల అధ్యక్షులు నారాయణ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉషన్నపల్లి గ్రామ బి.ఆర్.ఎస్ నాయకులు



**సుల్తానాబాద్, డిసెంబర్ 02( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి నియోజక వర్గం ఎలిగేడు మండలం,శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే విజయరమణా రావు నివాసంలో సోమవారం కాల్వశ్రీరాంపూర్ మండలం, ఉషన్నపల్లి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ముస్కు శ్రీనివాస్ బి. ఆర్.ఎస్ అధ్యక్షులు, ఆవుల తిరుపతి, మాజీ వార్డు సభ్యులు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పూస సతీష్, మేడి శంకర్, ముస్కె రాజు కుమార్ కు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి, విజయాలకు కృషి చేయాలని సూచించిన ఎమ్మెల్యే. చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల అధ్యక్షులు గజానావేనా సదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మునీర్, ఈద సత్యనారాయణ రెడ్డి, వేమా రెడ్డి, అశోక్, బద్రి, బాల సమ్మయ్య, రానవేనా రవీందర్, బాల శివ ప్రసాద్, నోముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

సంపాదకీయం



### తెలంగాణ రాజకీయ చరిత్రపై
# చెరగని సంతకం

తెలంగాణ తొలి దశ ఉద్యమ సారథి.. రెండు సార్లు ముఖ్యమంత్రి పదవి.. సుదీర్ఘ కాలం పాటు గవర్నర్ బాధ్యతలు.. చిన్న వయసులోనే మంత్రి హోదా... ఆయనే డాక్టర్ మర్రి చెన్నారెడ్డి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై చెన్నారెడ్డి వేసిన ముద్ర చాలా ప్రభావవంతమైనది. రాజకీయ దురంధరుడిగా.. పాలనాదక్షుడుగా ఆయన నడిచిన బాట అనితర సాధ్యం. తెలంగాణ రాష్ట్ర సాధనకు కారణభూతుడు కూడా ఆయనే. 1969 ఉద్యమాన్ని పతాక స్థాయికి చేర్చి.. మలిదశ ఉద్యమానికి మార్గం సుగమం చేశారు డాక్టర్ చెన్నారెడ్డి. 1971 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజా సమితి (టీపీఎస్) అఖండ విజయం సాధించినప్పటికీ, సీపీఐ నేత ఎస్ఏ డాంగే సలహాతో ఇందిరాగాంధీ రాష్ట్ర ఏర్పాటుకు నిరాకరించారని చెబుతారు. కొన్ని రక్షణలను హామీగా పొందడంతో సరిపెట్టుకొని, చెన్నారెడ్డి టీపీఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేశారు. చెన్నారెడ్డి, 'తెలంగాణ అభిమాని, నిర్ద్వంద్వంగా తెలంగాణవాది.' చెన్నారెడ్డి మాటలు ఎంతో ప్రేరణాత్మకంగా, ఆసక్తికరంగా, ఉల్లాసంగా ఉండేవని ఆయనను కలిసిన వారు..ఆయన గురించి తెలిసిన వారు చెబుతారు. రాజకీయాలలో ఎదుగుతున్న, ఎదగాలనుకున్న యువ నాయకులకు చెన్నారెడ్డి జీవితం గొప్ప పాఠ్యగ్రంథం. ఆయనకు వున్న రాజకీయ పరిజ్ఞానం, నేతృత్వ లక్షణాలు, సంక్షోభ నిర్వహణలో నైపుణ్యత, క్లిష్టమైన రాజకీయ పరిస్థితుల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించే తీరు ఇతరులలో అరుదుగా కనిపిస్తుంది.1950లో ప్రొవిజనల్ పార్లమెంట్‌కు నామినేట్ కావడం, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ విప్‌గా నియమితులవడం కాక ముందు, చెన్నారెడ్డి మూడు సంవత్సరాలు వైద్యవృత్తిలో వున్నారు. చిన్ననాటి నుంచి డాక్టర్ కావాలని కలగన్న చెన్నారెడ్డి తన 22వ ఏట ఎంబీబీఎస్ పట్టా తీసుకోవడం ద్వారా ఆయన కల నెరవేర్చుకున్నారు. ఆ తర్వాత వరంగల్ గాంధీ ఆస్పత్రిలో ప్రభుత్వ డాక్టర్ గా నియమితులయ్యారు. ఉద్యోగంలో చేరిన రెండు నెలల్లోనే రాజీనామా చేసి హైదరాబాద్ లో సొంతంగా రెండు హాస్పిటళ్లు ఏర్పాటు చేసి వైద్యం చేయడం మొదలుపెట్టారు. రెండేండ్ల తర్వాత ఆ రెండు హాస్పిటళ్లను మూసివేసి, తన జీవితాన్ని దేశ రాజకీయాలకు అంకితం చేశారు. 30 సంవత్సరాలు పీసీసీ వర్కింగ్ కమిటీ సభ్యునిగా ఉన్నారు. పార్లమెంటులో హైదరాబాద్ లోని విషమ పరిస్థితులను గురించి చెన్నారెడ్డి చేసిన ప్రసంగాలు నెహ్రూ, రాజాజీ వంటి వారిని ఆకర్షించాయి. దీంతో చెన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ విప్ గా ఎన్నికయ్యారు. 1952లో, హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికై, బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. 1967 సాధారణ ఎన్నికల తరువాత, ఇందిరాగాంధీ కేంద్ర కేబినెట్‌లో చేరమని సూచించినప్పటికీ, ముఖ్యమంత్రిగా కొనసాగడానికే మొగ్గుచూపిన బ్రహ్మానందరెడ్డి తనకు బదులుగా చెన్నారెడ్డి పేరును ప్రతిపాదించారు. ముల్కీ ఉద్యమాన్ని నడిపేందుకు 'తెలంగాణ ప్రజా సమితి' (టీపీఎస్)ను స్థాపించిన ఏ.మదన్‌మోహన్, తన అధ్యక్ష స్థానాన్ని చెన్నారెడ్డికి అప్పగించారు. ఇది చెన్నారెడ్డి నేతృత్వ సామర్థ్యాలను, నాయకత్వ పటిమను ప్రజలు తెలుసుకోవడానికి, తరువాత జరిగిన 1971 లోక్‌సభ, 1978 అసెంబ్లీ, 1980 లోక్‌సభ, 1989 లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికలలో 'భారీ విజయాలు' సాధించడానికి మార్గం సుగమం చేసింది. ఈ విజయాల వల్ల చెన్నారెడ్డి 'అద్భుతమైన నాయకత్వ నైపుణ్యం' ఉన్న వ్యక్తిగా నిరూపితమయ్యారు. ఎన్టీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ, జైలు భరో కార్యక్రమం అద్భుతంగా ఆయన నిర్వహించడంతో రాష్ట్ర కాంగ్రెస్‌ను ఉత్తేజపరిచాయి. 1989 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ 294 సీట్లలో 181 సీట్లు గెలుచుకుంది. డాక్టర్ చెన్నారెడ్డి రెండవ సారి ముఖ్యమంత్రి అయ్యారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి వంటి వ్యక్తులు రాజకీయాల్లోకి రావడం తెలంగాణ ప్రజల భాగ్యం. తెలంగాణ ఉద్యమానికి ఆయన దిశానిర్దేశర, నాయకత్వ నైపుణ్యం, ప్రజలతో సన్నిహితంగా మమేకం కావడం వంటి ప్రత్యేకతలు ఆయనను అసాధారణ నేతగా నిలిపాయి. రాజకీయ చతురతతోనూ, ప్రగతిశీల ఆలోచనలతోనూ, అత్యున్నత ప్రజాసేవా దృక్పథంతోనూ ఆయన తన సేవలు అందించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర అపూర్వం, అపురూపం. దీనిపై రెండో మాట లేదు. వర్తమాన తెలంగాణ విజయగాథలో చెన్నారెడ్డి స్ఫూర్తి ప్రతిబింబిస్తున్నది. ఆయన విలువలు, ఆలోచనల నుంచి మనం ఎన్నో, ఎన్నెన్నో పాఠాలు నేర్చుకోవాలి. మర్రి చెన్నారెడ్డి లేకుండా తెలంగాణ ఉండేది కాదు. అందుకే ఆయన చిర స్మరణీయులు. తెలంగాణ రాజకీయ చరిత్రలో చెరగని సంతకం.

**(డిసెంబర్ 2` మర్రి చెన్నారెడ్డి వర్ధంతి)**

### బీజేపీ నుంచి షిండే, అజిత్ ల
# ఎగ్జిట్ ఎన్నడు?



మహారాష్ట్ర అసెంబ్లీలో మొత్తం స్థానాలు 288. కనీస మెజారిటీ 145. ప్రస్తుతం బీజేపీకి సొంతంగా 132 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. శివసేన (షిండే) పార్టీ తరఫున గెలిచన వారి సంఖ్య 57. ఎన్సీపీ (అజిత్) పార్టీ తరఫున 41 మంది గెలిచారు. ప్రస్తుతం బీజేపీ ఫార్ములా ప్రకారం.. సీఎం సీటు బీజేపీ నేతకు, షిండే, అజిత్ లకు డిప్యూటీ సీఎం పదవులు అని అంటున్నారు. మొన్నటి వరకూ షిండేకు డిప్యూటీగా ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్ సీఎం అవటం దాదాపు ఖాయమైంది. గతంలో తను సీఎంగా వ్యవహరించినప్పటికీ ఫడ్నవీస్ అవసరార్థం ఆ తర్వాత షిండేకు డిప్యూటీగా చేశాడు కాబట్టి, ఇప్పుడు షిండే ఆయనకు డిప్యూటీగా చేయడంలో పెద్ద ఘోరం ఏమీ లేదనేది బీజేపీ థియరీ. ఇక రెండవ డిప్యూటీ సీఎం పాత్రను అజిత్ పవార్ మరోసారి పోషిస్తాడు. అజిత్‌కు ఈ సర్దుమాటు సరే.. కానీ షిండే లోనే అసంతృప్తి ఉంది. మోడీ, షాలు ఏది చెబితే అది అని అంటున్నారాయన. కానీ శివసేనను చీల్చుకొచ్చినప్పుడు తనను సీఎంగా చేశారు కాబట్టి, ఇప్పుడు కూడా తననే సీఎంగా చేయాలనే డిమాండ్ ఆయన వైపు నుంచి వినిపించింది. ఇలాంటి డిమాండ్ చేసినందుకే కదా.. ఉద్ధవ్ ఠాక్రేని బీజేపీ దెబ్బతీసిన విషయం షిండేకు తెలియనిది కాదు! రాజీ పడటం మినహా షిండేకు మరో మార్గం లేదు. ఆయన ఆ మాత్రం లౌక్యం తెలియనివాడూ కాదు. అయితే సీఎం హోదాలో ఉన్నప్పుడే షిండే పలు సార్లు అలిగాడు. తనను సీఎంగా కూర్చోబెట్టి మొత్తం బీజేపీ వాళ్లు ఆడుకుంటున్నారనే ఆక్రోశం ఆయనలో గతంలోనూ ధ్వనించింది. ఒక దశలో ఆయన అలిగి వెళ్లిపోయారనే ప్రచారమూ జరిగింది. సీఎంగా తను ఉండగా.. కేబినెట్ గురించి అయినా, మరో విషయంలో అయినా డిప్యూటీ సీఎం ఢిల్లీకి వెళ్లి చర్చించి రావడం గురించి షిండే నొచ్చుకున్నారు! అయితే అప్పుడు అలా నొచ్చుకున్నా పెద్ద మార్పేం కనిపించలేదు. గత్యంతరం లేక బీజేపీతోనే షిండే ఎన్నికలకు వెళ్లారు. మరి ఇప్పుడు ఆయన కొత్తగా చేయగలిగింది ఏమీ లేదనే చెప్పాలి. ఐతే, షిండే డిప్యూటీ సీఎం తీసుకోకపోవడమే మంచిదని. కావాలంటే కేంద్ర మంత్రి పదవి, లేదా ఈ కూటమి కన్వీనర్ వంటి పదవి తీసుకుంటే మంచిదని అనేది ఆయన సన్నిహితుల సలహా. అయితే ఏ హోదాలో ఉన్నా, షిండే కు పెద్దగా ప్రాధాన్యత ఉండదనేది మాత్రం నిజం. బీజేపీ తన అవసరార్థమే షిండేకు సీఎం సీటు ఇచ్చింది. అయినా ఇప్పుడు ప్రతీకారం అయితే గట్టిగానే ఉండొచ్చు. బీజేపీ కోరిక మేరకే షిండే శివసేనను చీల్చు కొచ్చారు. బీజేపీతోనే కలిసి సాగుతున్నారు. అయినా షిండేకు చుక్కలు కనిపించడం ఖాయం. పైగా ఇలాంటివి బీజేపీకీ అలావాటైనవే. కాబట్టి తన వద్ద 57 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని షిండే మురిసిపోవాల్సిందేమీ లేదు! వారిలోంచి మరో షిండేను పుట్టించాల్సిన అవసరం కూడా ఇప్పుడు బీజేపీ లేదు. గంప గుత్తగా శివసేనను బీజేపీ లో విలీనం చేసేసుకున్నా అరిచి గగ్గోలు పెట్టే నాథుడు లేడు! బీజేపీ అనుకుంటే.. ఈ విలీనం రోజుల వ్యవధిలో పూర్తవుతుంది. షిండే ఒక్కడూ అప్పుడు గగ్గోలు పెట్టినా పట్టించుకునే వారు ఉండరు. అప్పుడు ఉద్ధవ్ కు నువ్వు నామాలు పెడితే, ఇప్పుడు నీకు బీజేపీ నామాలు పెట్టిందనే మాటే సర్వత్రా వినిపిస్తుంది. ఇక అజిత్ పవార్ సంగతి సరే సరి. ఆయనకు పెద్దగా ఆశలు లేవు. కేసులు, ఇబ్బందులు లేకపోతే చాలు. మంత్రి పదవి, డిప్యూటీ సీఎం.. హోదాల గురించి పట్టించుకునే పరిస్థితి ఉండదు గతంలో తాము తీవ్ర అవినీతి పరుడుగా చెప్పిన అజిత్ కు బీజేపీ ఎప్పుడో మంచి వాడనే సర్టిఫికేట్ ఇచ్చింది. కాబట్టి.. బీజేపీ ప్రాపకంలో అజిత్ బ్యాలెన్స్ రాజకీయ జీవితం కొనసాగవచ్చు! అది ఆయన అదృష్టం. కానీ, అజిత్ ను బీజేపీ వదిలించుకోవాలనే డిమాండ్ కమలం పార్టీలోని ఒక వర్గం నుంచి వినిపిస్తూ ఉంది. అవసరానికి తీసుకున్నారు సరే, ఇప్పుడు అతడి అవసరం లేదని, ఇక శంకరగిరి మాన్యాలు పట్టించాలని ఈ వర్గం వాదిస్తూ ఉంది. కాబట్టి.. అజిత్ వీలైనంతా సాగిలా పడటమే మిగలవచ్చు! ఏదేమైనా, మహారాష్ట్ర రాజకీయాల్లో షిండే, అజిత్ పేర్లు ఇక వీలైనంత తక్కువగా, వీలైనంత చిన్నగా వినిపిస్తాయి. వచ్చే ఎన్నికల నాటికి వీరిని రాజకీయ చిత్రం నుంచి వీరి ప్రాధాన్యత తగ్గుతుంది. అసలు వీరొకరు ఉన్నారనే విషయాన్ని ప్రజలు, పరిశీలకులు కూడా పట్టించుకోని పరిస్థితి రావచ్చు.



# కాలం చెల్లిన వాహనాలతో కాలుష్య సమస్యలు

***ఫిట్ నెస్ లేక పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు..***
****రవాణా శాఖ "స్క్రాప్ పాలసీ"తక్షణమే కఠిన తరం చేయాలి..***
***ఫిట్ నెస్ లేని, కాలం చెల్లినవాహనాలు రోడ్లపై తిరగనివ్వరాదు..***
***పర్యావరణానికి,మానవాళి హితం కోసం సమిష్టి బాధ్యత..***

మానవులు మెరుగైన పర్యావరణ పరిస్థితుల్లోనే శారీరకంగా,మానసికంగా,ఆరోగ్యంగా ఉంటేనే దేశాభివృద్ధికితోడ్పుడుతారు. ఆధునిక నాగరికత,టెక్నాలజీ సమాజ,పర్యావరణ హితాన్ని కోరుకోవాలి. వ్యక్తిగత సౌలభ్యం,సౌకర్యం కోసమో ఉమ్మడి బాధ్యతలు విస్మరిస్తున్న తీరును చూస్తున్నాం.
★కాలం చెల్లిన వాహనాలు తో వాయు కాలుష్యం, ఫిట్నెస్ లేక జరుగుతున్న ప్రమాదాల ప్రభావాల్ని విశ్లేషిద్దాం..
మన ఆర్థిక స్తోమతను బట్టి నూతన వాహనాలను ప్రయాణ సౌలభ్యం కోసమో,సమయం ఆదా కోసమో సౌకర్యవంతుమైన ప్రయాణం కోసమో బైకులు,కార్లు, ఆటోలు,ఫోర్ వీల్స్, సిక్స్ వీల్స్ తదితర వాహనాలను రవాణా కోసం కొనుగోలు చేస్తుంటాము. ఇలా మనం కొత్త వాహనం కొన్నప్పుడు రవాణా శాఖ 15 సంవత్సరాలకే అనుమతిస్తూ రిజిస్ట్రేషన్ చేస్తుంది. తరువాత కూడా తిరగాలంటే రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసుకోవాలి. ఫిట్ గానే ఉందా! లేదా? నిర్ధారించి రవాణా శాఖ అనుమతిస్తుంది.15 ఏళ్లు దాటిన వాహనాలకు ఫిట్నెస్ తగ్గి ప్రమాదాలకు ఆస్కారం అధికంగా ఉంటుంది. వీటి నుండి పొగ అధికంగా వస్తూ పర్యావరణం పై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ నేపథ్యంలో జీవితకాలం దాటిన బండ్ల(వాహనాల)కు ఫిట్నెస్ పరీక్షలతో పాటు గ్రీన్ టాక్స్ ను రవాణా శాఖ విధిస్తుంది. పేరుకు నిబంధనలు ఉన్నా ఇలాంటి వాహనాలను తనిఖీలు చేయడం లేదు,రోడ్లపై ఎదేచ్ఛగా తిరుగుతున్నాయి. ఫిట్నెస్ సమస్య, కాలుష్యం అధికంగా వెదజల్లే కాలం చెల్లిన వాహనాలు హైదరాబాద్,రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలతో కూడిన (జి హెచ్ ఎం సి)పరిధిలో 23,86,641 అంటే 57శాతానికిపైగా ఉన్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితుల నుంచి బయటపడడానికి ఈమధ్య రవాణా శాఖ "స్క్రాప్ పాలసీ"ని తీసుకువచ్చింది. కాలం చెల్లిన వాహనాన్ని ఇస్తే కొత్త బండి జీవిత పన్ను, త్రైమాసిక పన్నుపై నిర్ణీత శాతం మినహాయింపు ఇస్తామని పేర్కొంది. అయితే ఈ తుక్కు విధానం స్వచ్ఛందమేనట. ఇలాంటి వాహనాలతో తలెత్తే సమస్యను వీలైనంత తగ్గించేందుకు మరో కీలక నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తుందని తెలుస్తోంది.15 ఏళ్లు దాటిన వాహనాల్ని రోడ్లపై తిరగనీయకుండా ప్రత్యేక విధానం తీసుకొస్తామని సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాదులో జరిగిన (ఏ ఎం వి ఐ)ల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాలు చెప్పారు.కాలం చెల్లిన వాహనాల విషయంలో ఢిల్లీ ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి విధానం ఉందో.. సాధకబాధకాలు ఏంటో అన్న విషయంపై దృష్టి పెట్టనున్నట్లు రవాణా శాఖలో కీలక అధికారులు అంటున్నారు. గ్రీన్స్ టాక్స్ ను పెంచడంతో సహా పలు ఇతర ప్రతిపాదనలపై చర్చిస్తున్నట్లు సమాచారం.తెలంగాణ రాష్ట్రంలో కాలం చెల్లిన వాహనాల సంఖ్య భారీగా పెరిగిపోతుంది. అన్ని రకాలవి కలిపి అక్టోబర్ ఆఖరి నాటికి ఏకంగా 41.86లక్షల వాహనాల జీవితకాలం ముగిసింది. ఇందులో ద్విచక్ర వాహనాలే ఏకంగా 31.36లక్షలు(75.38% )ఉన్నాయి.ఆ తర్వాత అన్ని రకాల కార్లు కలిపి 5,53,777 ఉన్నాయి .రాష్ట్రంలో రహదారి ప్రమాదాల్లో నిత్యం 20 మంది చనిపోతున్నారు.ఈ ప్రమాదాల్లో ఫిట్ నెస్ లేని వాహనాల ప్రభావం కూడా ఉంది. ఈ నేపథ్యంలో 15 ఏళ్లు దాటిన వాహనాల విషయంలో ప్రభావంతంగా ఉండేలా తాజాగా నూతన విధానం తీసుకుని రావడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ పరిణామం అభినందనీయమే అయినప్పటికీ రవాణా వాహనాలు సాధారణంగా ఎనిమిదేళ్ల వరకే ఫిట్ గా ఉంటాయి.

### రాష్ట్రంలో ఏకంగా 4.15 లక్షల రవాణా వాహనాలు

15 ఏళ్లు దాటినా రోడ్ల పైన తిరుగుతున్నాయి.★రవాణా వాహనాలు 15 ఏళ్లు దాటినవి★.. ఆటో రిక్షాలు: 1,14,933./కాంట్రాక్టు క్యారేజీలు: 4,375./బడి,కళాశాల బస్సులు: 5,824./ గూడ్స్ క్యారేజీలు:1,81,387./మ్యాక్స్ క్యాబులు: 4,609./మోటార్ క్యాబ్లు: 24,111./ ప్రైవేట్ సర్వీస్ వాహనాలు: 1,542./ఇతర వాహనాలు: 4,683./స్టేజి క్యారేజీలు: 6,869./ ట్రాక్టర్లు, ట్రైలర్లు:66,787./ ★★జీవితకాలం దాటినవి రవాణా వాహనాలు :4,15,131./ వ్యక్తిగత వాహనాలు: 37,71,606./★★
★★ ఇక 15 ఏళ్లు దాటిన వ్యక్తిగత వాహనాలు★★.. ఆటో రిక్షాలు:1,026./ కార్లు: 5,25,057./మోటార్ సైకిల్: 31,36,599./ ఇతర వాహనాలు: 24.904./ ట్రాక్టర్లు,ట్రాలర్లు: 84,020. ఇలా జీవితకాలం దాటిన మరియు 15 ఏళ్ల దాటిన వాహనాలపై కాలయాపన చేయకుండా కాలం చెల్లిన వాహనాలు రోడ్లపై తిరగకుండా గ్రీన్ టాక్స్ పెంపుతో సహా కాలం చెల్లిన వాహనాల "స్క్రాప్ పాలసీ" ప్రతిపాదనలు కఠిన తరం చేయాల్సిన అవసరం ఉంది.

మనిషి వస్తు వినిమయ ప్రపంచంలో జీవిస్తున్నప్పటి,వాటి జీవితకాల పరిమితి మేరకే వాడుకోవాలి.అంతకంటే ఎక్కువ కాలం వాడుకుంటే సభ్య సమాజానికి, పర్యావరణానికి పూడ్చలేని నష్టం చేసినన వారు అవుతారు. నిజ జీవితంలో బాధ్యతగా ఉండటం ప్రధాన కర్తవ్యంగా భావించాలి,కానీ చాలామంది ఇతరుల బాధ్యతలను గుర్తు చేస్తారు. కానీ ఎవరి బాధ్యతలను వారు తూ.చ తప్పకుండా అమలు చేయాలనే సోయి చాలా అవసరం.ఈ నిర్ణయం వల్ల పర్యావరణంలో కాలుష్యాన్ని తగ్గించడం.అలాగే ప్రతి నిత్యం జరిగే ఫిట్నెస్ లేని వాహనాల ప్రమాదాలకు అడ్డుకట్ట వేయబడుతుంది. ఈ మానవ నిర్లక్ష్యానికి తోడు ప్రభుత్వాల ఉదాశీనత వీడి వెంటనే పాలకులు,పాలితులు కట్టుదిట్టమైన కార్యాచరణతో కాలం చెల్లిన వాహనాలు రోడ్లపైన తిరుగకుండా ఉంటేనే సమాజ, పర్యావరణ హితాన్ని కోరుకున్న వారు అవుతారు.



**మేకిరి దామోదర్,**
**సామాజిక విశ్లేషకులు, వరంగల్, ఫోన్: 9573666650**

# రేవంత్ రెడ్డి ఏడాది పాలన!



తెలంగాణ రెండవ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ఏడాది పదవీకాలాన్ని పూర్తిచేసుకుంటున్నారు. అనేక ప్రచారాలు, ఒత్తిళ్ల మధ్య కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక ఏడాది పాటు ముఖ్యమంత్రిగా బాధ్యతలను పూర్తిచేయడమనేది పెద్ద విషయమే. అయితే ఈ ఏడాదిలో ఆయన ఏం సాధించారో చూడటం కూడా అవసరమే.
వై ఎస్ రాజశేఖర్ రెడ్డి లా రేవంత్ రెడ్డి జీన్స్ లో కాంగ్రెస్ రక్తమున్న నాయకుడు కూడా కాదు. భారతీయ జనతా పార్టీ మూలాలతో, తెలుగుదేశం పార్టీ శిక్షణలో రాటుదేలి ఎదిగిన నాయకుడు! అలాంటి రేవంత్ రెడ్డి కొన్ని తరాలుగా కాంగ్రెసు పార్టీనే నమ్ముకుని ఉన్న నాయకులందరినీ బైపాస్ చేసి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించగలిగారంటే.. అది కేవలం ఆయన కష్టార్జితం. శ్రమ ఫలం.

రేవంత్ రెడ్డి దూకుడు, కష్టనష్టాలకు వెరవని తత్వం ఇవన్నీ కలిపి ఆయనను రేసులో ముందంజలో ఉంచి ముఖ్యమంత్రి అయ్యేలా చేశాయి. సీఎం పదవికి తాను ఎంపిక కావడానికి దారి తీసిన కారణాలు, పార్టీ అధిష్ఠానాన్ని ఇంప్రెస్ చేసిన అర్హతలు ఏవైనా కావొచ్చు గాక.. ఎన్నయినా ఉండవచ్చు గాక.. పదవిలో కలకాలం కొనసాగడానికి అవి చాలవు అనే సంగతి రేవంత్ కు చాలా బాగా తెలుసు. అందుకే సీఎం అయ్యేదాకా ఒక తీరు .. అయిన తర్వాత మరో తీరు అన్నట్టుగా ఆయన తన పనితీరును నిర్దేశిరచుకున్నారు. 'ఆరు గ్యారంటీలు' అనే జనాకర్షక హామీలతో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకువచ్చిన రేవంత్ రెడ్డి.. పగ్గాలు చేపట్టిన వెంటనే రెండిరటిని నెరవేర్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారు. ఆరోగ్య శ్రీ బీమా లిమిట్ ను పది లక్షల రూపాయలకు పెంచారు. సర్వత్రా జనామోదం పొందిన నిర్ణయాలు అవి.
ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చిన తర్వాత తీసుకుంటున్న నిర్ణయాలు, అనుసరిస్తున్న విధానాలు, దూకుడు విషయంలో సహచరులు నోరెత్తలేక మౌనంగా ఉండి పోయే పరిస్థితిని సృష్టించాలని రేవంత్ రెడ్డి ముందుగానే ఒక స్థిరాభిప్రాయానికి వచ్చినట్లుగా కనిపిస్తోంది. ఆయన పనితీరు దానికి తగ్గట్టుగానే ఉంది.దానికి తగ్గట్లుగానే ఆయన పని చేసుకుంటూ పోతున్నారు. పార్టీలో సీనియర్ సహచరులలో అసంతృప్తి రాకుండా తనకు చేతనైన చర్యలు తీసుకుంటున్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఎన్నికల ఫలితాల సమయంలోనే డిప్యూటీ ముఖ్యమంత్రిగా కూర్చుండబెట్టారు. అప్పటి వరకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నివాసం గా ఉన్న భవంతిని, తన జమానాలో డిప్యూటీ అయిన భట్టికి కేటాయించారు. అంతేకాదు, అన్ని ప్రభుత్వ కార్యక్రమాలలో ముఖ్యమంత్రితో సమానంగా భట్టివిక్రమార్కకు ప్రాధాన్యం ఇస్తూ వచ్చారు. చివరికి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసే ఫోటోల విషయంలో కూడా ముఖ్యమంత్రితో సమానంగా భక్తి విక్రమార్క ఫోటోలు కూడా పెట్టిస్తూ ఆయనను సంతృప్తి పరిచారు.

పరిపాలన పరంగా తన ముద్ర చూపించుకోవడం లక్ష్యంగా, తాను మాత్రమే చేయగలిగిన శైలి పనులు ఇవి అనిపించేంత దూకుడుగా ఆయన నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభించారు. తెలంగాణ చరిత్రలోనే హైడ్రా కూల్చివేతలు ప్రత్యేక అధ్యాయం! నీటి వనరులను, సరస్సులు, కాలువలను కాపాడడానికి చాలా మొండి ధైర్యంతో హైడ్రా ఆలోచనకు రేవంత్ రూపకల్పన చేశారని చెప్పాలి. అన్ని రకాలుగానూ.. ఇంతటి వైభవోపేతమైన భాగ్యనగరం.. వర్షాకాలంలో దుర్భర జీవితానికి ఆలవాలం అవుతున్నదంటే.. నీటివనరులు శాశ్వత దురాక్రమణలకు గురై ఉండడమే అనే కఠోరసత్యాన్ని సీరియస్ గా పట్టించుకున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. నీటి వనరుల ఆక్రమణల విషయంలో ఎంతటి వారి ఆస్తులైనా సరే, ఎంత విలువైన నిర్మాణాలు అయినా సరే.. వెనక్కు తగ్గేది లేదని.. సమూలంగా నేలమట్టం చేసేయడమే అని ఆయన పలు సందర్భాల్లో నిరూపించుకుని ముందుకు సాగారు.
అలాగని, రేవంత్ రెడ్డి పరిపాలనలో లోపాలు లేవని చెప్పలేం. సకాలంలో రైతుబంధు నిధులు ఇవ్వకపోగా రుణమాఫీ చేస్తానని ప్రకటించిన హామీ ఇవాళ్టి దాకా పూర్తి స్థాయిలో అమలు కాలేదు. హైడ్రా కూల్చివేతల విషయంలో చిన్న చిన్న అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి. మూసీ నది ప్రక్షాళన విషయంలో పేదల ఇళ్లు కూల్చి వేయడం అనేది పెద్ద రాద్ధాంతంగా మారిపోయింది.

మూసీ నదిని ప్రక్షాళన చేయడం ఆ ప్రాంతం మొత్తానికి పూర్వవైభవం తీసుకురావడం అనేది అతి పెద్ద బృహత్కార్యం. ఇలాంటి కార్యాన్ని తలపెట్టినప్పుడు అవాంతరాలు రావడం సహజం. రాజకీయ అభ్యంతరాలను పట్టించుకోకుండా ప్రజలకు మంచి చేస్తున్నానా లేదా, అలాగే తన నిర్ణయం వలన ఎన్ని పేద కుటుంబాలు పూర్తిగా ఛిద్రమవుతాయి అందుకు తన ప్రభుత్వం చూపగలిగిన పరిష్కారం ఏమిటి? ఇలాంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. పేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా వారి ఉపాధులు ఏమాత్రం దెబ్బ తినకుండా వారు అదనపు ఇబ్బందులు పడకుండా తన ఆత్మ సాక్షికి తెలిసేలాగా పరిష్కారాలను చూపగలి గారా లేదా అనేది ముఖ్యం. ఆ విషయంలో రేవంత్ రెడ్డి ఇంకా పూర్తిగా దృష్టి సారించినట్లుగా అనిపించడం లేదు
మరోవైపు, సీఎం మార్పు బూచీనా చూపిస్తే రేవంత్ రెడ్డి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడానికి, ఆయనలో ఒకరకమైన భయాన్ని రేకెత్తించడానికి ప్రతిపక్షాలు తమ శక్తివంచన లేకుండా పనిచేస్తూనే ఉన్నాయి. కేటీఆర్, కిషన్ రెడ్డి వంటి విపక్ష నాయకులు ఇప్పటికి కొన్ని వందల సార్లు.. రేవంత్ రెడ్డి పదవి త్వరలోనే పోతుందని చెబుతూ వచ్చారు. కానీ వారి అలాంటి మైండ్ గేమ్ కు రేవంత్ ఏ మాత్రం లొంగలేదు. మరింత దూకుడుగా, మరింత ఆత్మవిశ్వాసంతో, మరింత ఘనంగా అడుగులు వేస్తున్నారు. అవినీతి మరకలు తనకు అంటకుండా చూసుకుంటున్నారు. ఎక్కడ నెగ్గాలో కాదు.. ఎక్కడ తగ్గాలో తెలియడం గొప్ప అనే సిద్ధాంతాన్ని ఆయన కూడా పాటిస్తున్నారు. ప్రజాందోళనల్ని ఆయన గౌరవిస్తున్నారు. ఒక రాజకీయ నాయకుడికి ఇది చాలా ముఖ్యమైన లక్షణంగా ఉండాలి. చాలా మంది ప్రజాందోళనల్ని గుర్తించకుండా, గౌరవించకుండా.. తమ భవిష్యత్తును తామే నాశనం చేసుకుంటూ ఉంటారు. రేవంత్ రెడ్డి అలాంటి తప్పులు అంతగా చేయడం లేదు.
ఒక పార్టీ అధికారంలోకి వస్తే.. తొలి ఏడాదిలోనే మేనిఫెస్టో మొత్తం పూర్తిచేసేస్తుందని, చేసేయాలని ఎవ్వరూ ఆశించరు. కానీ హామీల గురించి ప్రతిపక్షాలు ప్రతినిత్యం గోలచేస్తూనే ఉన్నాయి. రేవంత్ అన్ని హామీలకు డెడ్ లైన్ల సహా ఒక కార్యచరణ ప్రణాళిక ప్రకటిస్తే.. ప్రతిపక్షాల నోర్లకు తాళాలు పడతాయి. ఆయన ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది.

# నిరుద్యోగ విజయోత్సవ సభను విజయవంతం చేయాలి

- 4వ తేదీన పెద్దపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన
- గ్రూప్ 4తో పాటు వివిధ పరీక్షలు ఎంపికైన 9 వేల మంది అభ్యర్థులకు సిఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేత
- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** డిసెంబర్ 4వ తేదీన పెద్దపల్లి లో జరుగబోయే నిరుద్యోగ విజయోత్సవ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పిలుపునిచ్చారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన పెద్దపల్లిలో జరుగబోయే నిరుద్యోగ విజయోత్సవ సభకు పెద్ద ఎత్తున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని 4న జరగబోయే యువ వికాస బహిరంగ సభ ద్వారా ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా గత 10 రోజుల నుండి అనేక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ యంత్రాంగంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలందరు పాల్గొనడం జరుగుతుందన్నారు. స్వర్గీయ ఇందిరా గాంధీ గారి పేరు పై వరంగల్ లో మహిళా సభ, మహబూబ్నగర్ లో రైతు వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో బహిరంగ సభ మరియు 4 వ తారీఖున పెద్దపల్లిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో యువ వికాస బహిరంగ సభ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అలాగే గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఉద్యోగకల్పనే ద్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు. గత ప్రభుత్వం లెక్క రైతులను మోసం చెయ్య లేదని, ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని, ఔటర్ రింగురోడ్డు అమ్ముకొని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నామమాత్ర రుణమాఫీ చేస్తే రైతులకు అప్పులకు సరిపోలేదు రైతుల విషయంలో నల్ల చట్టాలను అమలు చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదే కానీ ఇప్పుడు రైతుల పై మొసలి కన్నీరు కరుస్తున్నారని దమ్ము ధైర్యం ఉంటే రుణమాఫీ విషయం లో ఏ నాయకుడైనా రండి పెద్దపల్లి జిల్లా కు మేము నిరూపిస్తం ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీ తప్పుడు ఆరోపణలు మానుకోవాలని అన్నారు. ఎలాంటి కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు 24 గంటలలో రైతుల ఖాతాలో జమ చేస్తున్నాం.సన్న వడ్లకు రూ. 500 చొప్పున కూడా రైతుల ఖాతాల్లో వెంట వెంటనే ప్రభుత్వం జమ చేస్తున్నదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని ఓర్వలేక బి ఆర్ ఎస్ పార్టీ విష ప్రచారం చేస్తుంది.అబద్ధాల పునాదుల మీద పుట్టిన పార్టీ బిఆర్ఎస్ పార్టీనే, బిఆర్ఎస్ పార్టీ బ్రోకర్ ముచ్చట్లు బంద్ చెయ్యండని, ఇప్పటికైనా నిజాలు చెప్పాలని అన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికి రైతు ప్రభుత్వమేనని అన్నారు. యువకులు సోషల్ మీడియాలో వచ్చిన తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసం పై గర్జించిన మానకొండూరు నియోజకవర్గ బిజెపి శ్రేణులు

## - కొత్తగట్టు నుండి అలుగునూరు చౌరస్తా వరకు భారీ వాహన ర్యాలీ



**కరీంనగర్ టౌన్, డిసెంబర్2(ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు, వాగ్దానాలు ఇచ్చి, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ప్రజలను నమ్మించి మోసం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మానకొండూర్ నియోజకవర్గ బిజెపి శ్రేణులు ఆందోళన బాటపట్టారు. శంకరపట్నం మండలం కొత్తగట్టు, తాడికల్ ,గట్టుదుద్దనపల్లి, చెంజర్ల , మానకొండూర్, ముంజంపల్లి, పోరండ్ల, మన్నెంపెల్లి, ఇందిరానగర్ రామకృష్ణకాలనీ, తిమ్మాపూర్, మహాత్మా నగర్ , ఎల్ ఎండి కాలనీ మీదుగా అలుగునూరు చౌరస్తా వరకు భారీ వాహన ర్యాలీ చేపట్టింది. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు ఆయా గ్రామాలలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వాహన ర్యాలీని కొనసాగించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు, ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విడిచి పెట్టేదిలేదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, మాడ వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేదా మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వేంకట్ రెడ్డి. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధులు అలువెలి సమ్మిరెడ్డి, బొంతల కల్యాణ్ చంద్ర, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, ఏలేటి చంద్రరెడ్డి, శంకరపట్నం, మనకొండూర్, గన్నెరువరం బెజ్జంకి మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్, రాపాక ప్రవీణ్, నగునూరి శంకర్, కోలి పాక రాజు, నాయకులు దసరపు నరేందర్, కత్తి ప్రభాకర్, గొట్టే ముక్కల తిరుపతిరెడ్డి, సొన్నకుల శ్రీనివాస్, బోణాల మోహన్, ఎర్రోజు లక్మన్ కోటా శ్రవణ్ రెడ్డి, కనుకం సాగర్, బీజిలి సారయ్య, ప్రదీప్, పల్లె శివారెడ్డి ,అడప రవి, చిగురు శ్రీనివాస్, రాసమల శ్రీనివాస్, బోడ తిరుపతిరెడ్డి, దాసరి సంపత్, బొజ్జా సాయి ప్రకాష్, పుదారి రమణ తదితరులు పాల్గొన్నారు.

# బూటకపు ఎన్కౌంటర్లను ఖండిస్తున్నాం

## - ఎన్కౌంటర్ పై సిట్టింగ్ జడ్జ్ చే న్యాయ విచారణ జరిపించాలి

## - తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ డిమాండ్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ములుగు జిల్లాలోని చల్పక అటవీ ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు మావోయిస్టు పార్టీ నాయకులను పట్టుకొని బూటకపు ఎన్కౌంటర్ పేరుతో కాల్చి చంపడాన్ని తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ పక్షాన తీవ్రంగా ఖండిస్తూన్నామని తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్,కో కన్వీనర్లు గుమ్మడి కొమరయ్య, గాండ్ల మల్లేషం లు పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి ముందు మా పార్టీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్య పునరుద్ధరణ, పౌర స్వేచ్ఛను కల్పిస్తామని రేవంత్ రెడ్డి ఏడో గ్యారంటీ గా ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఫాసిజానికి, బీజేపీ పార్టీకి వ్యతిరేకంగా పోరాడాలని దేశవ్యాప్తంగా తిరుగుతూ పిలుపునిస్తా ఉంటే రాష్ట్రంలో మాత్రం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి సంవత్సర కాలంలో దామరతోగు బూటకపు ఎన్కౌంటర్ మొదలు ఇప్పుడు ములుగు జిల్లాలో ఎన్కౌంటర్ వరకు తెలంగాణలో ఎన్కౌంటర్ల పరంపర కొనసాగిస్తూ ఇక్కడా అదే విధానాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. గత పది సంవత్సరాల ప్రజా కంటక కెసిఆర్ చీకటి పాలన అంతం కావడానికి ప్రజాసంఘాలు, విప్లవ పార్టీలు నిర్వహించిన పాత్ర తెలంగాణ ప్రజానీకానికి , కాంగ్రెస్ పార్టీకి తెలియంది కాదని, నిరాయుధులను, అన్నంలో విషం పెట్టి స్పృహ కోల్పోయిన తర్వాత పట్టుకుని చంపడం కన్న న్యాయ వ్యవస్థ మీద వారికి గౌరవం ఉంటే వారిని కోర్టులో హాజరు పరచవలసిన అవసరం ఉండేది కానీ అలా కాకుండా ఎన్కౌంటర్ చేయడం దారుణమ్మెన చర్య అని పేర్కొన్నారు. దామగుండంలో రాడార్ ప్రాజెక్టు కోసం వందలాది ఎకరాల అటవీ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం, ఫార్మా సిటీ కోసం లగచర్లలో ప్రజల భూములను గుంజుకోవడం అక్కడ ప్రజల తిరుగుబాటు, ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా దివాల్పూర్ రైతుల పోరాటాల నుండి ప్రభుత్వం గుణపాఠం నేర్చుకోనట్లుందన్నారు. వివిధ వార్త పత్రికలలో, సామాజిక మధ్యమాలలో వచ్చిన వార్తలను, చనిపోయిన మావోయిస్టుల శరీరాలను, వారికీ అయినా గాయలను, ఆ ప్రాంతాన్ని గమనించినట్లయితే వారిని పట్టుకొని చిత్రహింసలకు గురిచేసి చంపినట్లుగా ప్రజలు భావిస్తున్నారని, ఇంత పెద్ద ఎన్కౌంటర్ జరిగిన అవతలి వైపు పోలీసులకు ఎలాంటి గాయాలు కాకపోవడం ఎన్ కౌంటర్ పై పలు అనుమానాలను కలిగిస్తున్నదని పేర్కొన్నారు. మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ, అమిత్ షా, బీజేపీ ప్రభుత్వం శరవేగంగా ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తుందని, 2025 నాటికీ వామపక్ష తీవ్రవాదాన్ని, మావోయిస్టు పార్టీని, ప్రజా ఉద్యమాలను అంతం చేస్తామని డీజీపీ ల సమావేశంలో హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దాంట్లో భాగంగానే ఆపరేషన్ కగార్ పేరుతొ ఆదివాసీలను అడవుల నుండి వెళ్లగొట్టే క్రమంలో పసిగుడ్డు మొదలు పండు ముసలి వరకు దాడులు, హత్యలు,గృహ దహనాలు,లూఠిలు,స్త్రీ లపై అత్యాచారాలకు, డ్రోన్ దాడులకు పాల్పతూ వారిని చంపుతున్నారని, ఇప్పటికైనా రాజ్యాంగం ద్వారా ఆదివాసీలకు దాఖాలు పడ్డ 1/70 యాక్ట్, పేసా చట్టం, 5,6 షెడ్యూల్, అటవీ హక్కుల చట్టం, గ్రామసభ తీర్మానలను అమలు చేయాలనీ, ఆపరేషన్ కగార్ ను నిలుపుదల చేయాలని, ఆదివాసీ ప్రాంతాలలో సైనిక క్యాంపులను ఎత్తివేయాలని, మావోయిస్టు పార్టీ ని శాంతి భద్రతల సమస్యగా కాకుండా సామాజిక, ఆర్థిక, రాజకీయ కోణంలో పరిశీలించి వారితో శాంతి చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని పేర్కొన్నారు.కావున మూలుగు జిల్లాలో జరిగిన బూటకపు ఎన్కౌంటర్ పై నిపుణులైన ఫోరోనిక్స్ అధికారులతో పోస్టుమార్టం నిర్వహించి,సిట్టింగ్ జడ్జ్ చే న్యాయ విచారణ జరిపించి నిజా నిజాలను తెలంగాణ ప్రజల ముందు ఉంచాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, ఈ ఘటనను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, బుద్ధిజీవులు ఖండించాలని కోరుతున్నామని తెలిపారు.

# ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని బిజెపి శ్రేణుల బైక్ ర్యాలీ



**శంకరపట్నం (ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టులో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కొత్తగట్టు నుండి తాడికల్, గట్టుదుద్దనపల్లి, చెంజర్ల, మానకొండూర్, మన్నెంపల్లి మీదుగా అలుగునూర్ చౌరస్తా వరకు నియోజకవర్గ స్థాయి బిజెపి నాయకులు"బైక్ ర్యాలీని" నిర్వహించారు. అనంతరం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డిమాట్లాడుతూ.... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఒక్క హామీ నెరవేర్చకుండా సంబరాలు ఎలా చేసుకుంటుందని ప్రశ్నించారు. 6గ్యారెంటీలు, 66 మోసాలతో అన్ని వర్గాల ప్రజల నడ్డి విరిచిందని,. వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేయకపోతే రానున్న రోజుల్లో బిజెపి తరఫున మరిన్ని ఉద్యమాలు చేస్తామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు అలివేలు సమ్మిరెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు ఏలేటి చంద్రారెడ్డి, మానకొండూర్ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్,కేశపట్నం మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్,గన్నేరువరం మండల అధ్యక్షులు నగునూరి శంకర్, బెజ్జంకి మండలం అధ్యక్షులు కొలిపాక రాజు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# నేడు సదరం స్లాట్ బుకింగ్

## - డి.ఆర్.డి.ఓ. ఆర్.రవీందర్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అదివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం డిసెంబర్ 3న మంగళవారం ఉదయం 11-35 గంటల నుండి మీ- సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, సదరం క్యాంప్ మొదటి గురువారం డిసెంబర్ 5న, మూడవ గురువారం డిసెంబర్ 19న పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో , రెండవ గురువారం డిసెంబర్ 12న, చివరి శుక్రవారం డిసెంబర్ 27న గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పెద్దపల్లి జనరల్ ఆసుపత్రిలో నిర్వహించు సదరన్ క్యాంపులో శారీరక అంగ వైకల్యం గలవారు, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు డిసెంబర్ 5న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, దృష్టి లోపం, వినికిడి లోపం ఉన్నవారు డిసెంబర్ 19న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో నిర్వహించు సదరన్ క్యాంపులో శారీరక అంగ వైకల్యం గలవారు, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు డిసెంబర్ 12న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, దృష్టి లోపం, వినికిడి లోపం ఉన్నవారు డిసెంబర్ 27న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దివ్యాంగులు డిసెంబర్ 3న ఉదయం 11-35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారులు మీసేవ సదరం స్లాట్ బుకింగ్ రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ లను తీసుకొని రావాలని అన్నారు. కొత్తగా సదరం సర్టిఫికెట్ కావాల్సిన వారు ఇంతకు మునుపే మీసేవ కేంద్రంలో స్లాట్ బుక్ చేసినట్లయితే మీరు ఇచ్చిన మొబైల్ నెంబర్ కు డిపార్ట్మెంట్ ద్వారా క్యాంప్ యొక్క వివరాలు మెసేజ్ (ఎస్.ఎం.ఎస్.) ద్వారా వస్తాయని, అట్టి మొబైల్ ఫోను తప్పనిసరిగా క్యాంపుకు తీసుకొని రావాలని డి.ఆర్.డి.ఓ. ఆర్. రవీందర్ ప్రకటనలో తెలిపారు.

# బీఆర్ఎస్వి గురుకుల పర్యటన





**కరీంనగర్ టౌన్, డిసెంబర్2(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నియోజకవర్గంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, కరీంనగర్ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా కో ఆర్డినేటర్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ వి గురుకుల పర్యటన కార్యక్రమం కొనసాగింది ఈ సందర్భంగా కరీంనగర్ లోని సుమారుగా 10 గురుకుల, కేజీబీవీ మోడల్ స్కూల్ అన్ని కలిపి సందర్శించారు.ఈ సందర్భంగా వారికి వివిధ రకాల సమస్యలను విద్యార్థులు తెలియజేసినారు వాటిని ఒక నివేదిక రూపంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కమిటీకి అందజేస్తున్నారు వాటన్నింటిని కలిపి రాబోవు అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వానికి టీఆర్ఎస్ పార్టీ నివేదించబోతుంది కావున అన్ని గురుకులాల్లో వారి సమస్యలను టిఆర్ఎస్వి నుండి వచ్చే ప్రతినిధులకు తెలియజేయాలని ఉన్న మనీ కుమార్ గౌడ్ తెలియజేశారు ఈ సందర్భంగా వివిధ అంశాలను విద్యార్థుల నడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు ప్రతి పాఠశాల కళాశాలలో పూర్తిస్థాయిలో వివిధ సమస్యల పైన ఒక నివేదిక తయారుచేసి మాజీ మంత్రివర్యులు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నేతృత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి కమిటీ కి అందజేయనున్నారు ఈ కార్యక్రమంలో రాబోవు రెండు మూడు రోజుల్లో గంగుల కమలాకర్ కూడా నగరం లోని వివిధ గురుకులాలను పరిశీలనకు స్వయంగా వెళ్ళనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. వి నగర అధ్యక్షులు బొంకూరి మోహన్, టిఆర్ఎస్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు మొగిలి గణేష్, ఏదుల జితేందర్, శనిగరపు సతీష్ గుర్రం మహేందర్ సోహెల్ పరుశురాం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంబరాల పేరుతో ప్రజలను ఆగం చేస్తుండ్లు

## - సంక్రాంతికిస్తమని ముందే రైతు సంబరాలు చేసిండ్లు - లీడర్లను నిలదీస్తనే పథకాలు వస్తయని ప్రజలు బావిస్తాండ్లు - ప్రభుత్వంపై నమ్మకం సన్నగిల్లేలా పరిపాలన సాగుతోంది - అండగా ఉంటరనే బీఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో విశ్వాసం ఉంది - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**రామగిరి, (ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 02:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది కాలంలో అన్ని చేశామంటూ మరోసారి సంబరాల పేరుతో ప్రజలను ఆగం చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో బాగంగా సోమవారం రామగిరి మండలంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ సర్కార్ అన్ని రంగాల్లో విఫలం అయిందని, ఏ వర్గానికి మేలు చేయకుండా కేవలం గొప్పలు చెప్పుకోవడానికే పరిమితం అయిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను మోసం చేసేలా 420 హామీలను తయారు చేసిన మంథని ఎమ్మెల్యే గతంలో ఐదు సార్లు మంథని ప్రజలను మోసం చేశారని, ఈసారి ఏకంగా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా పేరుతో దగా చేసిన రేవంత్ సర్కార్ సంక్రాంతికి రైతు భరోసా ఇస్తామంటూ ముందస్తుగా రైతు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే రెండు సార్లు రైతు భరోసా ఇవ్వకుండా ఎగ్గొట్టిన ఘనత రేవంత్ సర్కార్‌కే దక్కుతుందన్నారు. ఈనెల 4న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్దపల్లి జిల్లాకు వస్తున్నారని, యువకుల పేరుతో నిర్వహించే సభకు హాజరు కానున్నారని, అయితే యువతకు, విద్యార్థులకు ఏం చేశారో సమాధానం చెప్పాలన్నారు. విద్యాభరోసా కింద ఐదు లక్షల రూపాయల కార్డులు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఐదు రూపాయాలు కూడా ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలో ఏ వర్గాన్ని వదలిపెట్టలేదని, రైతులను, యువకులు, విద్యార్థులను, మహిళలను, ఆడబిడ్డలను అందరిని పథకాల పేరుతు దగా చేశారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తే వాటికి సంబంధించిన ఆర్డర్ కాపీలు ఇచ్చి మేమే ఉద్యోగాలు ఇచ్చామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల్లో నమ్మకం పోయిందని, ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును తెలుసుకున్న ప్రజలకు బీఆర్ఎస్ పార్టీనే మాకు అండగా నిలుస్తుందని విశ్వాసంతో తమ వద్దకు వస్తున్నారని ఆయన అన్నారు. లీడర్లను నిలదీస్తనే పథకాలు అందుతాయనే బావన ప్రజల్లో మొదలైందని, ఇప్పటి వరకు చరిత్రలో జరుగని రీతిలో నిర్మల్, లగచర్ల సంఘటనలు జరిగాయని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించే రోజులు దగ్గర పడ్డాయని, ఈ క్రమంలో కాంగ్రెస ప్రజావంచన దినాలను నిర్వహించడం జరుగుతోందని ఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు.అలాగే రామగిరి మండలం రత్నాపూర్ మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్ అయ్యప్ప మాల ధరించి 48 రోజుల పాటు మహా పాదయాత్ర ద్వారా శబరిమలై వెళ్లి అయ్యప్ప స్వామి నీ దర్శించుకుని వచ్చిన సందర్భంగా వారిని కల్వచర్ల మారుతినగర్ హనుమాన్ దేవాలయం వద్ద మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శాలువా,పూలమాల తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కమాన్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, రామగిరి మండల వైస్ ఎంపీపీ కాపుర బోయిన శ్రీదేవి, సెంటనరీ కాలనీ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కాపురబోయిన భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాదరవేణ కుమార్ యాదవ్, అల్లం తిరుపతి, యాసం తిరుపతి, మెడగోని రాజన్న, బుర్ర శంకర్ గౌడ్, మారగొని కుమార్, మైదం కుమార్, సైండ్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.







# బీ.ఆర్.యస్ పార్టీలో చేరిన యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయి కిరణ్ రావు..

## - లండన్‌లో బీ.ఆర్.యస్ పార్టీలో చేరిన పలువురు ఎన్నారైలు

**కరీంనగర్ టౌన్, డిసెంబర్2(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లాకి చెందిన కాంగ్రెస్ నాయకుడు సాయి కిరణ్ రావు, తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన నర్సింగ రావు, పవన్ కళ్యాణ్, భరత్ రావు, హర్ష వర్ధన్ రెడ్డి, సంజయ్ రెడ్డి, నందీప్ దొగ్గల తదితర ఎన్నారైలు, ఎన్నారై బీ.ఆర్.యస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం ఆధ్వర్యంలో బీ.ఆర్.యస్ పార్టీ లో చేరడం జరిగింది. వీరికి అనిల్ కూర్మాచలం కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. సాయి కిరణ్ రావు కరీంనగర్ నియోజికవర్గ ఎన్. ఎస్. యూ. ఐ రాష్ట్ర కార్యదర్శిగా, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పని చేసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశానని, కానీ తెలంగాణలో సంవత్సర కాలంగా జరిగిన విధ్వసం చూసి చాలా బాధపడ్తున్నానని, ప్రపంచంతో పోటీపడి కెసిఆర్, కేటీఆర్, తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశారని ఇలాంటి నాయకత్వం ఉంటేనే తెలంగాణకు మేలు జరుగుతుందని భావిస్తూ నేడు బీ.ఆర్.యస్ పార్టీలో చేరుతున్నట్టు సాయి కిరణ్ రావు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో, విఫలమైందని, కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలనే ఉద్దేశంతో బీ.ఆర్.యస్ పార్టీ లో చేరుతున్నట్టు నర్సింగ రావు, పవన్ కళ్యాణ్, భరత్ రావు, హర్ష వర్ధన్ రెడ్డి, సంజయ్ రెడ్డి, నందీప్ దొగ్గల తెలిపారు. ఒక రాజకీయ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పని చేసి ఎంతో కష్టపడి, నేడు అధికారం వచ్చినప్పుడు అందులో ఉండకుండా తెలంగాణ అభివృద్ధి కేవలం కెసిఆర్ నాయత్వంతోనే జరుగుతుందని భావించి బీ.ఆర్.యస్ పార్టీ లో చేరిన సాయి కిరణ్ రావు, ఇతర ఎన్నారైలు నర్సింగ రావు, పవన్ కళ్యాణ్, భరత్ రావు, హర్ష వర్ధన్ రెడ్డి, సంజయ్ రెడ్డి, నందీప్ దొగ్గల అభినందించి, రానున్న రోజులల్లో వారికి తగిన గౌరవం పార్టీ ఇస్తుందని, అలాగే వారి అనుభవాన్ని నాయకత్వాన్ని కూడా పార్టీ ఉపయోగించుకుంటుందని, వారిని పార్టీలోకి అనిల్ కూర్మాచలం స్వాగతించారు.ఈ సమావేశంలో ఎన్నారై బీ.ఆర్.యస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం , ఎన్నారై బీ.ఆర్.యస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.





# ఈ నెల 4న జరిగే యువశక్తి సభను విజయవంతం చేయండి

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

**ముత్తారం.డిసెంబర్.02.(ది క్రైమ్ న్యూస్):** ఈ నెల 4 న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సాయంత్రం 4 గంటలకు జరగబోయే యువశక్తి బహిరంగ సభను విజయవంతం చేయాలని ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,జిల్లా పీసీసీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ శ్రేణులు అన్ని గ్రామాలనుండి తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముత్తారం ఎంపీఓగా ఎస్.గోవర్ధన్ బాధ్యతలు స్వీకరణ



**ముత్తారం.డిసెంబర్.02.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం నూతన మండల పంచాయతీ అధికారిగా కాల్వశ్రీరాంపూర్ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎస్.గోవర్ధన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ మేరకు ఎంపీడీవో సురేష్ నియామక పత్రాన్ని అందజేశారు. నూతనంగా విధుల్లో చేరిన ఎంపీవోకు కార్యాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేసిన ఎంపీవో కిరణ్ కాల్వశ్రీరాంపూర్ కు బదిలీ అయ్యారు.

# అడవి శ్రీరాంపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు విరాళం



**ముత్తారం.డిసెంబర్.02.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు సైన్స్ లాబ్ కొరకై పాన్ సీడ్స్ ఫౌండేషన్ వారు రూ. 1.50.000 విరాళాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ప్రయెగశాల లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల ప్రదానోపాధ్యాయుడు ఇరుగురాల ఓదెలు పాన్ సీడ్స్ ఫౌండేషన్ కలకత్తా వారి దృష్టికి తీసుకెళ్లగా దీనిపై స్పందించిన సంస్థ ప్రయోగశాల ఏర్పాటుకు 1.50.0000 విరాళాన్ని అందజేశామనితెలిపారు. ఈకార్యక్రమంలోపౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కల్వచర్ల ఆదర్శ రైతు వేముల వెంకటేశ్వర్లుకు మిలియనీర్ పురస్కారం అవార్డు





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 02:** ఆదర్శ రైతుగా గుర్తింపబడి నేడు ఢిల్లీలోని పూసాలో జరిగిన కిసాన్ మేళాలో మన రాష్ట్రం నుండి ఎన్నికైనా 12 మందిలో పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామ రైతు వేముల వెంకటేశ్వర్లు మిలియనీర్ పురస్కారం అవార్డు అందుకున్నారు.జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ, జాతీయ వ్యవసాయ మాసపత్రిక కృషి జాగరణ సంయుక్తంగా ప్రధానం చేసే మిలినీర్ పురస్కారాలకు మన తెలంగాణ రాష్ట్రం 12 మందిని ఎంపిక చేశారు వీరిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ముగ్గురిని ఎంపిక చేయగా, పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్లకు చెందిన వేముల వెంకటేశ్వర్లు ఎంపిక చేశారు. మూసా ధోరణి పద్ధతిలో పంటలు సాగు చేయకుండా విభిన్న పంటలను ఎంచుకుని సుమారు 18 ఎకరాల్లో అల్లం, ఉల్లి, డ్రాగన్ ఫ్రూట్, మహాగని, సరుగుడు, ఆయిల్ ఫామ్, వరి పంటలను సాగుచేసి, మిగిలిన రైతులకు ఆదర్శంగా నిలిచిన వేముల వెంకటేశ్వర్లు ఈ పురస్కారానికి ఎంపిక అయ్యారు. ఈరోజు ఢిల్లీలోని పూసలో జరిగిన కార్యక్రమంలో జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ అధికారుల చేతుల మీదగా మెమోంటో అందుకున్నారు.జిల్లాలోని మొదటి ఆదర్శ రైతుగా ఎంపికైన వెంకటేశ్వర్లను పలువురు అభినందించారు.

# మనోహర్ రెడ్డికి రుణపడి ఉంటాం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 2:** సిమెంట్ ఫ్యాక్టరీ పర్మనెంట్ కార్మికుల సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డికి రుణపడి ఉంటామని బేసిక్ కార్మికులు అన్నారు. సోమవారం బయ్యపు మనోహర్ రెడ్డిని తువ్వ సతీష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువతో సత్కరించారు. ఇటీవల పాలకుర్తి మండలం బసంత నగర్ కేసోరం సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న 42 మంది కార్మికులకు బేసిక్ ఆర్డర్లు ఇవ్వడం జరిగింది. దీంతో బేసిక్ కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కార్మికులు తెలిపారు. బేసిక్ రావడానికి పోరాటం చేసిన బయ్యపు మనోహర్ రెడ్డికి ప్రతీ కార్మికుడు రుణపడి ఉంటారని కార్మికుల పేర్కొన్నారు. మనోహర్ రెడ్డి కార్మికుల పక్షపాతి అని పేర్కొన్నారు. కార్మికుల పక్షాన పోరాడేది బయ్యప్ మనోహర్ రెడ్డి మాత్రమేనని స్పష్టం చేశారు. మనోహర్ రెడ్డి తో పాటు పరిష వీణ, శ్రీనివాస్, దాడి మహేష్, ప్రసాద్, రమేష్ లు సైతం కార్మికుల పక్షాన పోరాటం చేశారని పర్మినెంట్ కార్మికులు పేర్కొన్నారు.

# సనాతన ఆధ్యాత్మికతే హిందువులను ఒక్కటి చేసే తారకమంత్రం

## - భగవద్గీత ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైంది. - బంగ్లాదేశులో హిందువులపై మారణహోమాన్ని ఆపాలి - విహింప జిల్లా అధ్యక్షుడు డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్..



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** విశ్వవ్యాప్తంగా సనాతన హిందూ ధర్మం గురించి ఎప్పుడూ లేనంత చర్చ జరుగుతోందని, సనాతన ధర్మ విశిష్టతను గుర్తించి అనేకమంది హిందూ విధానాలను అవలంభిస్తున్నారని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్ అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని వైశ్యభవనంలో జరిగిన శ్రీశ్రీమద్భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీల నిర్వహణ, బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్వరూప్ కిరణ్ గౌడ్ మాట్లాడుతూ, సనాతన ఆధ్యాత్మికతే హిందువులను ఒక్కటి చేసే తారకమంత్రమని ఆయన అభివర్ణించారు. బంగ్లాదేశులో హిందువుల పట్ల జరుగుతున్న అత్యాచారాలు, మారణహోమం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, భారత ప్రభుత్వం బంగ్లాదేశు లోని హిందువులకు అండగా ఉండేలా సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతీ హిందువు భగవద్గీతను తప్పనిసరిగా చదవాలని, ప్రతీ ఒక్కరి జీవితంలో భగవద్గీతను భాగం చేసుకోవాలని సూచించారు. భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీల్లో పాల్గొన్న ప్రతీ విద్యార్థి మేధస్సు అమోఘమని కొనియాడిన ఆయన, ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలని అభిలాషించారు. అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులతో పాటు నగదు ప్రోత్సాహకాలను అందించారు. జిల్లాలోని 22పాఠశాలలకు చెందిన 130మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విభాగ్ కార్యదర్శి శ్రీ అయోధ్య రవీందర్, జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం, ప్రఖండ ఉపాధ్యక్షులు ఆసరి రమేష్, ప్రఖండ సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవి, మురళిమోహన్, రాజేందర్, తిరుమల, తారాబాయి, కవితక్క, వేదశ్రీ, తదితరులు పాల్గొన్నారు. ఉన్నతవర్గంలో సాహిత్య (ఇండియన్ పబ్లిక్ స్కూల్), లయవర్ధిని (గాయత్రి విద్యానికేతన్) శుభేక్షణ్ (గాయత్రి విద్యానికేతన్), మాధ్యమికవర్గంలో సాయిచరణ్ (ఇండియన్ పబ్లిక్ స్కూల్), మనస్విత (క్రిష్ణవేణి హైస్కూల్), రామక్రిష్ణ (వంశిక్రిష్ణ హైస్కూల్), ప్రాథమిక వర్గంలో చాణక్య (శిశుమందిరం), సంజయ్ మను (అప్పన్నపేట), శ్వాతికాశ్రీ(ఇండియన్ స్కూల్) విజేతలుగా నిలిచారు. విజేతలుగా నిలిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్ తెలిపారు.

# మానవుని మేధస్సును అత్యున్నత స్థాయికి చేర్చే శాస్త్రమే గణితం

## - ఘనంగా జాతీయ గణిత దినోత్సవము



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 02:** జాతీయ గణిత దినోత్సవము సందర్భముగా జిల్లా విద్యాశాఖాధికారి, పెద్దపల్లి ఆదేశముల మేరకు తెలంగాణ గణిత ఫోరం పెద్దపల్లి జిల్లా విభాగం వారి సూచనల మేరకు సోమవారం రామగిరి మండలములోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు (ప్రతి పాఠశాల నుండి 3 విద్యార్థుల చొప్పున) మండల స్థాయి గణిత ప్రతిభా పాటవ పోటీని జిల్లా పరిషత్/ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నాగేపల్లి నందు నిర్వహించనైనది, ఇట్టి గణిత ప్రతిభా పాటవ పోటీకి తెలుగు, ఆంగ్ల మాధ్యమముల నుండి 21 విద్యార్థులు ఉత్సాహముగా పాల్గొన్నారు. ఈ ప్రతిభా పాటవ పోటిలో క్రింద పేర్కొన్న విద్యార్థులు ప్రథములుగా నిలచారు. వీరు జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీకి మన మండలము నుండి ఎంపికైనారని తెలుపుటకు సంతోషిస్తున్నాము. ఈ పోటిల్లో విద్యార్థులు సాహిత్, రిషిక, కుమార్, కే.జెస్సిదేవి, సుబ్బారావు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏ. కొమురయ్య మండల విద్యాధికారి, స్థానిక పాఠశాల ఈ. హైమావతి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

# సామాజిక సేవలో విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు...



**జమ్మికుంట డిసెంబర్ 2 (ది క్రైమ్ న్యూస్):** పూలే - అంబేద్కర్ భావజాలంతో సామాజిక మార్పుకై ముందుకు సాగుతున్న తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, హుజురాబాద్ డివిజన్ సభ్యులు పాల్గొని, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు నిర్వహించిన పోటీ పరీక్షల్లో నెగ్గి, గ్రూప్-4 ఉద్యోగం సాధించిన పేద పద్మశాలి జోగు వంశీకృష్ణ, ఓం ప్రకాష్, గాజుల శ్రీకాంత్ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ, పేదవారి కుటుంబాలలో అభివృద్ధి రేఖలు ప్రసాదించేది చదువు మాత్రమే అని అన్నారు. విద్య సౌకర్యాలు సరిగా లేని ఆ రోజుల్లో చదువుకోవడానికి వాళ్ళు పడ్డ కష్టాలను నెమరువేసుకుంటూ నేటి యువతకు స్ఫూర్తినిచ్చారు. కులమతాలకు అతీతంగా పేద విద్యార్థుల చదువుకై అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మొలుగురి సదయ్య, జోగు మల్లేశం టీచర్, పొన్నగంటి రవీందర్, బుర్ర. కుమార్ మరియు విద్యుత్ ఉద్యోగులు అంబాల వెంకటేశ్వర్లు ,పుల్లూరి సంపత్, గుల్లి రవీందర్, రత్నయ్య, రుద్రారం స్వామి, గంగారపు రాజయ్య రొంటాల .సుమన్, దొడ్డే భాస్కర్, రాచపల్లి ఎల్లయ్య, బాకీ సతీష్, ఎర్రోళ్ల సంపత్, మారముల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణిత శాస్త్రంలో విద్యార్థుల ప్రతిభ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్) డిసెంబర్ 2:** కమాన్ పూర్ మండలంలోని పలు జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులు గణిత శాస్త్రంలో ప్రతిభ కనబరిచారు. సోమవారం కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో తెలంగాణ గణిత ఫోరం వారు పదో తరగతి విద్యార్థులకు మండల స్థాయి గణిత ప్రతిభ పోటీల పరీక్షలను నిర్వహించారు. ఇందులో ప్రథమ వి శ్రీ వరుణ్ (జిల్లా పరిషత్ పాఠశాల జూలపల్లి) ద్వితీయ స్థానం అక్షర (జిల్లా పరిషత్ పాఠశాల రొంపి కుంట )తృతీయ స్థానం భూమిక (జిల్లా పరిషత్ పాఠశాల కమాన్ పూర్) విద్యార్థులు ప్రతిభ చూపించారు వీరికి మండల విద్యాధికారి విజయకుమార్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సరళ, మల్లేశ్వరరావు, చొక్కా రావు, గంగారం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ గోదావరిఖని బజార్ బందు జయప్రదం చేయండి

## - రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని ఎన్టీపీసీలో లక్ష్మీనగర్లో రోడ్డు వెడల్పుతో కూల్చివేతలకు గురి అయ్యే చిరువ్యాపార సంస్థలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ 3 వ తేది మంగళవారం గోదావరిఖని, ఎన్టీపిసిలో జరిగే బజార్ బంద్ వ్యాపారులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సోమవారం స్దానిక లక్ష్మి నగర్ లో మాజీ ఎమ్మెల్యే బజారు బంద్ విజయవంతం చేయాలని వ్యాపారులను కొరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో గోదావరిఖని, ఎన్టీపిసి లో పాలకుల అభివృద్ధి పేరిట విద్వసం సృష్టిస్తూ వ్యాపారులను, చిరు వ్యాపారులకు ఎటువంటి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయకుండా వారి వ్యాపార సంస్థలను కూల్చివేయడం దుర్మార్గం అన్నారు. చిరువ్యాపారులకు న్యాయం జరిగేంతా వరకు పోరాడుతని మంగళవారం బజరుబంద్ కు వ్యాపారులు ప్రజలు పాల్గొని జయపద్రం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కార్పోరేటర్లు గాదం విజయ జనగ కవిత సరోజినీ బాదె అంజలి బిఆర్ఎస్ నాయకులు మూల విజయ రెడ్డి చల్లా రవీందర్ రెడ్డి నారాయణదాసు మారుతి సట్టు శ్రీనివాస్ జడ్సన్ తిమ్మెతి ఇరుగురాళ్ల శ్రావన్ చింటూ ముద్దసాని సంధ్యా రెడ్డి ఆవునూరి వెంకటేష్ స్వప్న రాము తదితరులు పాల్గొన్నారు.

# సదరన్ క్యాంప్ స్లాట్ బుకింగ్ డిసెంబర్ 3 నుండి ప్రారంభం

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 02:** దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల డిసెంబర్ 3 ఉదయం 11: 35 నిమిషాల నుండి మీసేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ ప్రకటనలో తెలిపారు. కొత్తగా సదరన్ క్యాంపులో సర్టిఫికెట్ కావలసినవారు, తాత్కాలిక సదరం సర్టిఫికెట్ ఉన్నవారు రెగ్యులేషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# పీవీ నరసింహారావు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాలు



**తిమ్మాపూర్(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంతో పాటు పొరండ్ల, మొగిలిపాలెం గ్రామాలలో పశుసంవర్ధక శాఖ జాతీయ సేవా పథకంలో భాగంగా పివి నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం కోరుట్ల పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో ప్రత్యేక పశువైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరంలో 95 జంతువులకు గర్భ పరీక్షలు, గర్భాశయ వ్యాధుల చికిత్స, 270 మెడిసిన్ కేసులు, 6 జంతువులకు శస్త్ర చికిత్సలు, పాథాలజీ విభాగం వైద్యులు వై.రవికుమార్ ఆధ్వర్యంలో బ్లడ్ స్మియర్ పరీక్షలు, రక్త సంబంధిత వ్యాధులు, ఇతర పరాన్నజీవుల పరీక్షలు నిర్వహించి పశు పోషణలో ఖనిజ లవణ మిశ్రమం యొక్క ప్రాముఖ్యతను, ప్రాథమిక పాఠశాల పిల్లలకు జూనోటిక్ వ్యాధులపై అవగాహన కల్పించి, పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ పశువులలో ప్రబలుతున్న వివిధ వ్యాధులు, వాటి నివారణ చర్యలు, కొత్త నివారణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించి ఖనిజ మిశ్రమంతో పాటు హైబ్రిడ్ నేపియర్ సిఓ-1 రకం గడ్డి స్లిప్‌లను పంపిణీ చేశారు. రైతుల నుంచి స్పందన రావడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలోఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాకారం, డాక్టర్ జి.అంబిక, డాక్టర్ ఎం.శ్రీనివాస్ తోపాటు అధ్యాపకులు 71 మంది విద్యార్థులు, పశు సంవర్ధక శాఖ వైద్యులు డాక్టర్ మోనికా, డాక్టర్ భారతి, డాక్టర్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగులు జీవన ప్రమాణ పత్రం అందజేయాలి

## - అడ్రియాల ప్రాజెక్టు ఏరియా పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 02:-** ఉద్యోగ విరమణ పొందిన సింగరేణి ఉద్యోగులు వారికి సమీపంలోగల మీసేవా కేంద్రంలో సంప్రదించి జీవన ప్రమాణ పత్రం అందజేయాలని రామగుండం-త్రీ , అడ్రియాల ప్రాజెక్టు ఏరియా పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం ఒక ప్రకటనలో తెలియజేశారు. కోల్ మైన్స్ పెన్షన్ స్కీం క్రింద పింఛన్ పొందుతున్న వారు, అలాగే కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీమ్ క్రింద వైద్య సేవలు పొందుతున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులు తప్పనిసరిగా నవంబర్ మాసంలో ఈ జీవన ప్రమాణ పత్రం అందజేయాల్సి ఉంటుందని, అందజేయని వారు వెంటనే మీసేవా కేంద్రంలో రెండింటికీ విడివిడిగా జీవన ప్రమాణ పత్రం అందజేయాలని కోరారు. జీవన ప్రమాణ పత్రం అందజేయనిచో వారి పింఛన్, వైద్య సేవలు నిలిపివేయబడతాయని తెలిపారు.

# మహా పాదయాత్రికునికి ఘన స్వాగతం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 02:** అయ్యప్ప మాల ధరించి 48 రోజుల పాటు మహా పాదయాత్ర ద్వారా అయ్యప్పను దర్శించుకుని వచ్చిన మండలంలోని రత్నాపూర్ గ్రామ ఎక్స్ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్ కు గ్రామస్థులు, అయ్యప్ప భక్తులు సోమవారం ఘన స్వాగతం పలికారు. ముందుగా మారుతినగర్ హనుమాన్ దేవాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శాలువా, పూలమాలతో సంపత్ ను సత్కరించారు. యువతల్లో భక్తి భావం పెంపొందించేందుకు సంపత్ చేపట్టిన మహా పాదయాత్ర స్ఫూర్తినిస్తుందన్నారు. అనంతరం సెంటినరీకాలనీ మీదుగా రత్నాపూర్ రామాలయం వరకు ర్యాలీగా బయలుదేరగా దారిపొడవునా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. రామాలయంలో ప్రత్యేక పూజల అనంతరం గ్రామస్థులు, బీఆరెస్ నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, బీఆరెస్ మండల పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవీందర్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేన కుమార్ యాదవ్, బీఆరెస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, స్థానిక మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ-పీవీ రావు, నాయకులు స్థాలిన్, అశోక్, మేడగొని రాజన్న, బుద్దె ఉదయ్, కుమారస్వామి, బాద్రపు ప్రశాంత్, వేగోలపు మల్లయ్య, రొడ్డ శ్రీనివాస్, మట్ట రాజు, ఆసం తిరుపతి, ఎలువాక సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ చిట్టిల పేరుతో ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు..

## - మరికొందరి వద్ద అప్పుగా తీసుకొని ఎగనాగమం

## - ప్రశ్నిస్తే బెదిరింపులకు గురి చేస్తున్న వైనం..

**ఇల్లందకుంట డిసెంబర్ 2 (ది క్రైమ్ న్యూస్):** ఇల్లందకుంట మండలం పరిధిలోని ఓ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేటు చిట్టి ల పేరుతో నిరుపేద ప్రజలకు పంగనామాలు పెడుతున్నాడు. వివరాల్లోకి వెళితే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ స్థానిక ప్రజల్లో నమ్మకం ఏర్పరచుకొని, ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్ చిట్టీలు నిర్వహిస్తూ అందిన కాడికి దండుకుంటూ ప్రజలను నిలువునా దోచుకుంటూ రాక్షసానందం పొందుతున్నాడు ఆ ఉపాధ్యాయుడు. అతనికి ఇచ్చిన డబ్బులు అడిగితే,తన చేతిలో మోసపోయిన బాధితులను బెదిరింపులకు గురించేస్తూ మీ డబ్బులు మీకు ముట్టాయి ఇకపై నన్ను అడిగితే మీరు అధోగతి పాలవుతారని బెదిరింపులకు గురి చేస్తూ రాక్షసానందం పొందుతున్న వైనం పలువురిని విస్మయానికి గురిచేస్తుంది. ఇంత జరిగినా అధికార గణం చూసి చూడనట్లుగా వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి .బాధితులు పలుమార్లు సదరు ఉపాధ్యాయునిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంపై బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వ మాస్టారు ఇప్పటి వరకు కోట్లలో రూపాయల వరకు ప్రజల నుండి దండుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని లేనియెడల తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సదరు ఉపాధ్యాయునిపై శాఖా పరమైన చర్యలు తీసుకునే విధంగా నిరసన తెలుపాల్సి ఉంటుందని బాధితులు మీడియాతో తమ గోడు వెళ్ళబోసుకుంటున్నారు.

# రాష్ట్రంలో నిర్బంధ పాలన సాగుతుంది

## - మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం లో నిర్బంధ పాలన సాగుతుందని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురుకుల బాట కార్యక్రమం లో భాగంగా గోదావరిఖని మైనార్టీ హస్టల్ పాఠశాలను సందర్శనకు వేళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులు సరైనా వసతులు అందటం లేదని సరైనా భోజనం పెట్టడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు తెలపడం జరిగిందని ఈ క్రమంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ గురుకుల బాటకు పిలుపునివ్వడం జరిగిందని గురకులాల్లో విద్యార్థులు పరిస్థితి వారి స్దితిగతులని తెలుసుకునేందుకు వస్తే పాఠశాల అధికారులు అనుమతులు లేవంటూ మాట్లాడుతున్నారని



ఇది దుర్మార్గపు పాలనకు నిదృనమన్నారు. ఇప్పటికీ వరకు 48 మంది గురుకుల విద్యార్థులు మృతి చేందారని చెప్పారు. గురుకుల పాఠశాలల్లో పిల్లలకు ఏ ఇబ్బందులు కలిగిన పూర్తి భాద్యత పాలకులు ప్రిన్సిపల్ వహించాలన్నారు. నిర్బంధ పాలనకు ప్రజలనుండి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కార్పోరేటర్ కల్వచర్ల కృష్ణ వేణీ నాయకులు అచ్చే వేణు నారాయణదాసు మారుతి చుక్క శ్రీనివాస్ సట్టు శ్రీనివాస్ బోడ్డు రవీందర్ జద్సన్ ఇరుగురాళ్ల శ్రావన్ కిరన్ జీ రామారాజు ఆవునూరి వెంకటేష్ చింటూ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాలపై ముసుగులు తొలగించేలా చర్యలు చేపట్టండి

## - ఇట్లు తిమ్మాపూర్ జేఏసీ కమిటీ

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో మండలకేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ ముందు నెలకొల్పిన మహనీయుల విగ్రహాలపై ముసుగులు తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టేలా ప్రభుత్వానికి నివేదిక అందించాలని కోరుతూ తిమ్మాపూర్ నూతన జేఏసి ఆద్వర్యంలో సోమవారం తహసీల్దార్ కు వినతిపత్రం అందించారు. అనంతరం జేఏసి కన్వీనర్ లు మాతంగి శంకర్, దుండ్ర రాజయ్య, సుగుర్తి జగదీశ్వరాచారి, తీన్మార్ మల్లన్న సభ్యులు అఖిల్ పాషా లు మాట్లాడుతూ.... రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రాంల విగ్రహాలపై ముసుగులు తొలగించాలని ఏర్పాటు చేసిన జేఏసి వెనక ఎవ్వరి ప్రొద్భలం లేదని ముఖ్యనాయకులు గమనించాలని, వారం పాటు శాంతియుత నిరసన కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్తామని, సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మంత్రి పొన్నం ప్రభాకర్ ను కూడా కలుస్తామని,. అయినా సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున



ఆందోళన కార్యక్రమాలు చేపట్టుతామని పేర్కొన్నారు. ఎన్నో ప్రభుత్వ కార్యాలయాలకు స్థానిక గ్రామపంచాయతీ తీర్మానంతో అనుమతులిచ్చారని, మహనీయుల విగ్రహాల విషయంలో ఎందుకు గ్రామ పంచాయతీ తీర్మానాన్ని పక్కన పెట్టుతున్నారని ప్రశ్నించారు. తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో సీనియర్ అసిస్టెంట్ షరీఫ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి కన్వీనర్ వంతడుపుల సంపత్,సభ్యులు పార్నంది జలపతి, కొయడ మురళీ,బోయిని తిరుపతి, సందుపట్ల మల్లేశం,కొమ్ము సంపత్,తుర్పాటి అజయ్, గజా సాగర్,ఇనుకొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో సకల జనులు సంబరంగా ఉన్నారు

## - పలు కూడళ్లలో ప్రజాపాలన విజయోత్సవాలకు హాజరైన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, డిసెంబర్2(ది క్రైమ్ న్యూస్):** ప్రజా ప్రభుత్వంలో సకల జనులు సంబరంగా ఉన్నారని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని శాతవాహన యూనివర్సిటీ ఎదుట మహాత్మా జ్యోతిబాపూలే చౌరస్తా వద్ద, నాకా చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఏడాది ప్రజా పాలన విజయోత్సవ సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరై.. కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించి స్థానికులు లబ్దిదారులతో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలు ప్రజలను మోసం చేసి లక్షల కోట్ల అప్పులు మిగిల్చిన బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం నుండి విముక్తి లభించి ప్రజా పాలన వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు ప్రజలతో మమేకమై ఈ సంబరాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. 500 కు గ్యాస్ సిలిండర్ వస్తుందా, బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారా, 200 యూనిట్ల లోపు వినియోగించుకున్న లబ్ధిదారులకు గృహ జ్యోతి వస్తుందా, కులగణన సక్రమంగా జరుగుతుందా అని ప్రజలను తాము అడిగితే.. సంతోషం వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ తాము తమకు సకాలంలో అందుతున్నాయని, ఆనందంగా చెప్పడంపై రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, ఇచ్చిన మాటకు కట్టుబడి



హామీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన పాపాలను కడుగుతూ ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రజాపాలనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందన్నారు. నగరవ్యాప్తంగా కలియతిరిగి ప్రజలను కలుస్తూ.. వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీస్తూ సంబరాలను నిర్వహిస్తామన్నారు. తాము వెళ్లిన చోటల్లా ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని, స్వచ్ఛందంగా ప్రజలు సంబరాలు పాల్గొంటున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు బేషూగ్గా అందుతున్నాయని, ప్రజా పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాబోయే 20 సంవత్సరాల పాటు అధికారంలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని




చెప్పారు. ఈ కార్యక్రమాలలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ల బాధ్యులు అస్తపురం రమేష్, మల్లికార్జున్, తిరుమల, రజిత రెడ్డి, కమ్రొద్దిన్, షేక్ శేహెన్ష, సిరాజొద్దిన్, బషీర్, మహమ్మద్ భారీ, షబానా మహమ్మద్, నదిం, జాఫర్ , ఇమామ్, స్వప్న, గన్ను మహేందర్ రెడ్డి, కిరణ్ రెడ్డి, వాడే వెంకట్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు సైడ్‌లో మొరం కొరకు నిధులు కేటాయించండి

## - మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం సమర్పించిన జూలపల్లి వాసులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 2:** కమాన్ పూర్ మండలం జూలపల్లి మల్లికార్జున స్వామి ఆలయం నుండి ప్రశాంత్ నగర్ వరకు ఇటీవల వేసిన రోడ్డుకు ఇరువైపులా మొరంతో నింపాలని జూలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బోల్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. జూలపల్లి గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం నుండి పర్వతాల మల్లికార్జున టెంపుల్ నుండి వయా ప్రశాంత్ నగర్ వరకు సింగరేణి వారు 50 లక్షల రూపాయల నిధులతో రోడ్డు కేవలం అడ్డం 10 ఫీట్ల వెడల్పు మాత్రమే రోడ్డు వేశారు. దీంతో రోడ్డున వెళ్లేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే ట్రాక్టర్లు వెళ్లేందుకు కూడా ఇబ్బందిగా మారిందని ఒకే మారు రెండు వాహనాలు వెళ్లకుండా ఇరుకుగా రోడ్డు తయారైందని అ పత్రంలో పేర్కొన్నారు. వాహనదారుల ఇబ్బంది కలగకుండా రోడ్డుకు ఇరువైపులా సుమారు 20 లక్షల వ్యయంతో మొరం పోసి వెడల్పు చేయాలని కోరారు. అలాగే ఈనెల 8న స్వామి వారి కళ్యాణం, శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించబడును. ఆ సమయంలో వాహనాలు ఎక్కువ రావడం వల్ల ఇబ్బందులకు భక్తులు కాకుండా చూడాలని కోరారు. అలాగే మల్లికార్జున స్వామి ఆలయం వద్ద కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరగా శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు బోల్లపల్లి శంకర్ గౌడ్ తెలిపారు. అలాగే సింగరేణి ద్వారా రెండువైపులా మురం పోయించేందుకు సింగరేణి ఎండి బలరాం నాయక్ తో శ్రీధర్ బాబు మాట్లాడారు. వెంటనే మొరం పోయించేలా చర్యలు తీసుకుంటామని బలరాం నాయక్ తెలిపారు. మొరం పోయించేందుకు బలరాం నాయక్ కు విన్నవించిన మంత్రి శ్రీధర్ బాబుకి, బలరాం నాయక్ లకు జూలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బోల్లపల్లి శంకర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి

## - డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 2:** కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య సమ్మయ్య అన్నారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ కేశోరాం కాంట్రాక్టు యూనియన్ ప్రెసిడెంట్ సూర సమ్మయ్య ఆధ్వర్యంలో ఉమ్మడి కన్నల, రాణపూర్ నుండి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్ని పెద్దమ్మ గుడి కమ్యూనిటీ హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. 4వ తేదీ బుధవారం రోజున పెద్దపల్లిలో జరిగే సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి. దుద్ధిల్లా శ్రీధర్ బాబు, మంత్రులు ఎమ్మెల్యేలు లు విచేస్తున్న సందర్భంగా, జిల్లాలో మొట్ట మొదటి సభ పెట్టడం జరుగుతుంది. కావున నిరుద్యోగ సభ కోసం నిర్వహించే ప్రోగ్రామ్ కు రాణపూర్, కన్నల,భామ్లా నాయక్ తండా,జీడీ నగర్ గ్రామాల నుండి సుమారు 1000 మంది వరకు రావాలని చెప్పడం జరిగింది. కావున అందరు కలిసి కట్టుగా ఉండి ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలనీ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కన్నలా మాజి సర్పంచ్ లల్సింగ్, భామ్లా నాయక్ తండా మాజి ఉప సర్పంచ్ జ్యోతి శంకర్ నాయక్,సింగల్ విండో డైరెక్టర్ శక్లల్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి అరకాల సతీష్, మాజి కేశోరాం కాంట్రాక్టు యూనియన ప్రధాన కార్యదర్శి అంజయ్య,వార్డ్ మెంబెర్స్ బుతాగడ్డల రమేష్,సంపంగి కుమార్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ షబ్బీర్ పాషా, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాగర్ గౌడ్, గ్రామ ప్రెసిడెంట్ బుతగడ్డల రమేష్,కన్నలా రైతు సంగం అధ్యక్షుడు గుండేటి శంకర్, రానాపూర్ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, యూత్ ప్రెసిడెంట్ రమేష్, వస్రం నాయక్, మల్లేష్ గౌడ్, గొట్టే సతీష్, అవునూరి శ్యామ్, గసికంటి రమేష్, మడి పెల్లి సంజీవ్, పిడుగు శంకర్, రాజు, అంజి నాయక్ ,సన్నీ, షఫీ, రఫీ, కాదర్, షాదుల్, దాసరి సాగర్, శ్రీను, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# రైతన్నను రాజుగా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 2:** రైతన్నను రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కమాన్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. రొంపి కుంట లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం ఆరు పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా రైతులకు సన్నరకం వడ్లకు క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతోందని అన్నారు. అలాగే రైతుల కొరకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని గత సర్కార్ హయాంలో క్వింటాల్కు నాలుగు కిలోల చొప్పున కట్ చేశారని ఆరోపించారు. మేనిఫెస్టో కమిటీ చైర్మన్గా శ్రీధర్ బాబు విజయం సాధించారని ఆయన మేనిఫెస్టోలో పెట్టినవన్నీ అమలు చేయదం జరిగిందని అన్నారు. ఈనెల 4న పెద్దపల్లిలో తలపెట్టిన యువశక్తి సభా కార్యక్రమానికి భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు ,తాజా మాజీ సర్పంచ్ కటకం రవీందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోల నరేందర్, సీనియర్ నాయకులు కటకం నారాయణ, కోలా నరసయ్య గౌడ్, అహ్మద్, చిందం సతీష్, గుండేటి శ్రీ మూర్తి, మాజీ ఉపసర్పంచ్ గుమ్మడి సతీష్, హెల్పర్ శ్రీనివాస్, భద్రపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కానిస్టేబుల్లకు శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ రిపోర్టర్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 2:** కమాన్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన కానిస్టేబుళ్లకు సీనియర్ పార్టీ చేయడం జబ్బార్‌ఖాన్ స్వీట్‌తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల శిక్షణ పూర్తి చేసుకొని రామగుండం కమిషన్ రేట్లో రిపోర్ట్ చేయగా వారిని కమాన్పూర్ పోలీస్ స్టేషన్కు అలాట్ చేశారు. నూతనంగా వచ్చిన సివిల్ కానిస్టేబుల్ ముత్తె ప్రకాష్, ఎండి రమీజ్ కందుకూరి వంశీకృష్ణ, జొన్న రాజేష్ కుమార్, నర్మెటి వినోద్, కల్లేపల్లి శ్రీనాథ్, షేర్ల సరిత, బంగారు సంగీత, ఎలుకపల్లి జాహ్నవిలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తమకుపూర్తిసహాయసహకారాలు అందిస్తానని జబ్బార్‌ఖాన్ వారికి తెలిపారు.

# బెజ్జంకి మండల అభివృద్ధికి చిత్తశుద్ధితో పాటుపడుతున్నా

## • ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**బెజ్జంకి (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో 90 లక్షల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనుల ప్రదేశాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.... బెజ్జంకి మండల అభివృద్ధికి చిత్తశుద్ధితో పాటుపడుతున్నానని, గతంలో ఇచ్చిన హామీల మేరకు ఇప్పటికే వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, ఇప్పుడు మరో 90 లక్షలతో, రెండు,మూడు రోజుల్లో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని, మండల కేంద్రంలోని ప్రదాన రహదారిపై సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షాకాలంలో రహదారిపై నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, గత వర్షాకాలంలో డ్రైనేజీ వ్యవస్థ శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని ఇచ్చిన హామీ మేరకు డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, పనులు పూర్తయితే బెజ్జంకి వాసులు ఎదుర్కొంటున్న సమస్యలు తీరుతాయని, ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న క్రమంలో ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు. అనంతరం తెలంగాణా ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఆదర్శ పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 2కె రన్ క్రీడాపోటీలను, మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు గతంలో ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు 24 లక్షల నిధులతో డార్మెటరీ హాల్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. కార్యక్రమాల్లో బెజ్జంకి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పులి సంతోష్, చెప్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువశక్తి సభకు భారీగా తరలిరండి

## - డీసీసీ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 2:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 4న జరిగే యువశక్తి కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబులు హాజరవుతున్నారని దీనికి భారీ ఎత్తున ప్రజలు హాజరుకావాలని కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన డిసిసి ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ కోరారు. యువశక్తి మీటింగును విజయవంతం చేయండి. యువశక్తి మీటింగును విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు రైతులకు మహిళలకు ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది పెద్ద పెల్లి లో జరిగే యువశక్తి మీటింగును యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది 50,000 ఉద్యోగాలను ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది యువశక్తి ప్రోగ్రాం ద్వారా పెద్దపెల్లిలో మరోసారి 50వేల ఉద్యోగాలని ప్రకటించాలని అనుకుంటుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని శాసనసభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి విజయవంతం చేయాలని దుదిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తంకుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. జరిగే బహిరంగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటిసారిగా వస్తున్న సందర్భంగా జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు ఈ సభను విజయవంతం చేయాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ కోరారు.

# దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## - దుబ్బమల్లన్న స్వామి జాతర ప్రారంభ కార్యక్రమానికి హాజరైన ప్రణవ్
## - ప్రణవ్‌కు ఘన స్వాగతం పలికిన అధికారులు, నాయకులు - వైభవంగా పెద్దపట్నం, కళ్యాణ కార్యక్రమాలు





**జమ్మికుంట డిసెంబర్ 2 (ది క్రైమ్ న్యూస్):** అత్యంత మహిమ కలిగిన కోరిన కోర్కెలు తీర్చే,మినీ కొమరవెల్లిగా పేరుగాంచిన దుబ్బ మల్లన్న ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో గల దుబ్బ మల్లన్న ఆలయంలో జరిగే పెద్దపట్నం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు,నాయకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని త్వరలోనే ఆలయ కమిటీలు నియమించి దేవాలయల అభివృద్ధికి మరింత తోడ్పాటును అందిస్తామని అన్నారు. ఇటీవల వేములవాడకు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నిధులే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాగా అని ఆలయంలో వేసిన పెద్దపట్నం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీల్లో యూనివర్సల్ పాఠశాల విద్యార్థి ప్రతిభ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్) డిసెంబర్ 2:-** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్ శ్యామ్ దాస్ నగర్ గ్రామపంచాయితీ పరిధిలోని ప్రముఖ పాఠశాల అయిన యూనివర్సల్ హైస్కూల్ విద్యార్థినీ వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఆదివారం పాలకుర్తి మండలం బసంత్ నగర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో "ప్రజాపాలన విజయోత్సవాలు"నో రెన్యువల్ ఎనర్జీ రిసోర్స్ "అనే అంశం పై వ్యాస రచన పోటీ నిర్వహించడం జరిగింది. మండల స్థాయిలో జరిగిన ఈ పోటీ పరీక్షలో "యూనివర్సల్ హైస్కూల్" విద్యార్థిని ఈ రోషిణి (10. వతరగతి) మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయి పోటీ పరీక్షకు 'ఎంపికయింది. ఈ సందర్భంగా పాఠశాల నిరోహకులు మహమ్మద్ ఇస్మాయిల్ మరియు ప్రధానోపాధ్యాములు సయ్యద్ అఫ్జల్ విద్యార్థిని అభినందించారు.

# విద్యార్థుల ఆరోగ్యం పై నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు

## - కేజీబీవీ హాస్టల్‌లో మెనూ తప్పనిసరిగా అమలు చేయాలి
## - భోజనానికి తాజా కూరగాయలు నాణ్యమైన సరుకులు మాత్రమే వాడాలని ఆదేశం
## - రామగిరి కేజీబీవీ బాలికల పాఠశాల సందర్శన - రామగిరి మండల ఎంపీడీవో శైలజ రాణి







**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 02:** రామగిరి మండల కేంద్రంలోని పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు కేటాయించిన మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని రామగిరి మండల ప్రజా పరిషత్ అధికారి శైలజా రాణి ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం లంచ్ టైమ్ లో కేజీబీవీ రామగిరి సందర్శించడం జరిగింది. వారు మాట్లాడుతూ విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, శుద్ధమైన తాగునీరు అందించాలని సూచించారు. కిచెన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని తాజా కూరగాయలు నాణ్యమైన సరుకులు వినియోగించాలన్నారు. భోజనానికి ముందు చేతులు శుభ్రంగా ఉంచుకునేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. టీచర్లు తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. వంట గదులను తనిఖీ చేసి భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలపై ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి వారు తినే ఆహారాన్ని టేస్ట్ చూడటం జరిగింది.ఈ కార్యక్రమము లో రామగిరి మండల ఎంపిడిఓ శైలజా రాణి,మెడికల్ ఆఫీసర్ ప్రదీప్, హెల్త్ అసిస్టెంట్స్ , పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, పాఠశాల ఉపాధ్యాయురాలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపెల్లి జిల్లాలో నాలుగు పోలీస్ స్టేషన్‌లను మంజూరు

## - జీవో జారీచేసిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 02:** పెద్దపల్లి జిల్లాలో నాలుగు పోలీస్ స్టేషన్ లు మంజుదరయ్యాయి. పెద్దపల్లి పట్టణం కేంద్రంలో మహిళా పోలీస్ స్టేషన్‌ను, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ను, పెద్దపల్లి టౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను మరియు ఎలిగేడు పోలీస్ స్టేషన్ ను మంజూరు చేస్తూ జీవో నెంబర్ 87 ద్వారా పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్, జీవో నెంబర్ 85 ద్వారా పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్, జీవో నెంబర్ 86 ద్వారా పెద్దపల్లి టౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, జీవో నెంబర్ 88 ద్వారా ఎలిగేడు పోలీస్ స్టేషన్ మంజూరు చేస్తూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు.

# భారత్ నుంచి తొలి దేశీయ యాంటీబయాటిక్

## - త్వరలో అందుబాటులోకి 'నఫిత్రోమైసిన్'
## - ఔషధ నిరోధక నిమోనియాకు విరుగుడు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 2 :** ఔషధాలకు లొంగని వ్యాధికారకాల పని పట్టించే యాంటీబయాటిక్ 'నఫిత్రోమైసిన్'ను భారత్ తయారుచేసింది. కేంద్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీలో భాగమైన బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రిసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్(బీఐఆర్ఏసీ) ఈ ఔషధాన్ని అభివృద్ధి చేసింది. భారత్‌లో దేశీయంగా అభివృద్ధి చేసిన మొట్టమొదటి యాంటీబయాటిక్ ఇది. ఔషధాలకు లొంగని కమ్యూనిటీ అక్వైర్డ్ బ్యాక్టీరియల్ నిమోనియా(సీఏబీపీ) చికిత్స కోసం పెద్దలకు ఈ ఔషధాన్ని వినియోగిస్తారు. ఇప్పుడు నిమోనియా చికిత్సకు ఎక్కువగా అజిత్రోమైసిన్ వాడుతున్నారు. అయితే, వ్యాధికారకాలు ఔషధ నిరోధక శక్తిని పెంచుకుంటుండటంతో చాలామంది రోగుల్లో అజిత్రోమైసిన్ సరిగ్గా పని చేయడం లేదు. దీనికి ప్రత్యామ్నాయంగా నిమోనియా చికిత్సకు నఫిత్రోమైసిన్ సమర్థంగా పని చేస్తున్నది. రూ.500 కోట్ల పెట్టుబడితో 14 ఏండ్ల పరిశోధన ద్వారా ఈ ఔషధాన్ని తయారుచేశారు. త్వరలో 'మిక్నాఫ్' పేరుతో ముంబైకు చెందిన ఫార్మా కంపెనీ వొల్కార్డ్ ఈ ఔషధాన్ని మార్కెట్‌లోకి తీసుకురానున్నది.

# నూతనంగా విధుల్లో చేరుతున్న పోలీస్ ఆఫీసర్లకు అవగాహన సదస్సు





**హుజురాబాద్ డిసెంబర్ 2 (ది క్రైమ్ న్యూస్):** హుజరాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి ఆధ్వర్యంలో సిటీ సెంటర్ ఫంక్షన్ హాల్ లో పోలీస్ డిపార్ట్మెంట్ లోకి నూతనంగా విధుల్లో చేరిన పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్లందరీ కి ఆహ్వానం, అవగాహన తోపాటు, గత కొద్ది రోజులుగా హుజురాబాద్ సబ్ డివిజన్లో పనిచేసి బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ ఆఫీసర్లకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు.పోలీస్ యొక్క సేవలను ప్రజలకు మరింత మెరుగుగా అందివ్వాలని ఉద్దేశంతో నూతనంగా విధుల్లో చేరిన ఆఫీసర్ల అందరికీ అవగాహన కార్యక్రమం చేపట్టినట్టు ఎసిపి హుజురాబాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ సీఐ తిరుమల్, జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి, రూరల్ సీఐ కోరే కిషోర్, ఇల్లంతకుంట ఎస్సై ఎన్ రాజకుమార్, వీణవంక ఎస్సై తోట తిరుపతి లతో పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## దళిత బంధు అమలు చేయకుంటే

# దళిత ద్రోహిగా ముఖ్యమంత్రి మిగిలిపోతారు

**• ఏం తప్పు చేశారని దళితులపై కేసులు పెడుతున్నారు: హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**హుజురాబాద్, డిసెంబర్ 2 (ది క్రైమ్ న్యూస్):** కెసిఆర్ ప్రవేశపెట్టిన దళిత బందును దళితులకు చేరకుండా ఆపిన దద్దమ్మ రేవంత్ రెడ్డి కాదా అని హుజురాబాద్ ఎమ్మెల్యే అన్నారు. సోమవారం హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం పైయిలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి హుజురాబాద్ లోని సుమారు 18500 కుటుంబాలను ఆదుకున్నారని అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధుతో హుజురాబాద్ లోని ఎన్నో దళిత కుటుంబాలు ఆర్థికంగా ఎదిగాయని అన్నారు. దళిత బంధు పథకం కింద ఒక్కొక్కరు ఒక్కో బిజినెస్ మొదలుపెట్టి 50 వేల నుంచి 2 లక్షల వరకు నెలకు సంపాదిస్తున్నారని అన్నారు. రెండో విడత దళిత బంధు డబ్బులు వారి అకౌంట్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అకౌంట్లను ఫ్రీజ్ చేసి దళితులను మోసం చేస్తుందని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రి బట్టి విక్రమార్క దళిత బంధు రెండో విడత ఎందుకు ఆపుతున్నారు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళిత బంధు మొదలుపెట్టిన తర్వాత సంవత్సర కాలంలో 2,00,000 లక్షల మందికి 17వేల కోట్లు దళిత బంధు పథకానికి కేటాయించారని, 10 సంవత్సరాల వ్యవధిలో తెలంగాణలోని ప్రతి 17 లక్షల దళిత కుటుంబాలకి 10 లక్షలు రూపాయల ఆర్థిక సాయం చేయాలని మహోన్నత నిర్ణయం తీసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో కెసిఆర్ కంటే రెండు లక్షలు ఎక్కువగా ఇస్తామని చెప్పి దళితులను దగా చేసిందన్నారు. రేవంత్ రెడ్డి వెంటనే దళితులకు ఇచ్చిన మాట ప్రకారం 12 లక్షలు రాష్ట్రంలో అన్ని కుటుంబాలకు అందించాలని, ఆయన డిమాండ్ చేశారు. దళితులంతా దళిత బంధు రెండో విడత విడుదల చేయాలని కలెక్టర్ ను కూడా వేడుకున్నారని అన్నారు. దళిత బంధు రెండో విడత వెంటనే విడుదల చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్కు మోకాళ్ళ మీద నిలబడి వినతి పత్రాన్ని కూడా అందించారని, ఇప్పటికీ ఎనిమిది సార్లు దళిత బంద్ కోసం మంత్రిని దళితులు కలిశారని గుర్తు చేశారు. ఇప్పటికీ దళితులు కొంతమంది మంత్రులను కలిసి వినతి పత్రం ఇచ్చినప్పటికీ వాళ్ళ తీరు కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బందును ఎందుకు ఇవ్వాలి అనే విధంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని కొంతమంది దద్దమ్మలు రెండో విడత ఆపింది నేనేనని దళితులను తన మీదికి పంపారని, అయినప్పటికీ దళితులంతా తనకే అండగా ఉండాలని ఉన్నారని అన్నారు. దళితులంతా డిసెంబర్ 9న తనని కలిసి తమ కోసం పోరాడాలని చెప్పిన వెంటనే ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా వారి వెంట నడిచాను అని అన్నారు. దళిత బంధు కోసం పోరాడిన మహిళలను కూడా చూడకుండా కేసులు పెట్టడం హేయనియమన్నారు. దళిత మహిళపై కేసులు పెట్టడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. దళితులు చేసిన తప్పేమిటని వారిపై కేసులు ఎలా పెడతారని ఆయన ప్రభుత్వంపై విడిచిపడ్డారు. తనమీద ఎన్నైనా కేసులు పెట్టుకోండి అంతేతప్ప దళిత పేదల మీద కేసులు పెడితే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. దళిత బంధు కోసం దళితులు ఆందోళన చేస్తుంటే హుజురాబాద్ పోలీసులు వారిపట్ల వ్యవహరించిన తీరు అసహ్యంగా ఉందన్నారు. దళితులను పిలిచి ఏసిపి బేధింపులకు పాల్పడితే, మేమెంటో మీకు చూపిస్తామని హెచ్చరించారు. హుజురాబాద్ ఏసిపి హుస్నాబాద్ లో జమ్మికుంటలో సీఐగా విధులు నిర్వహించినప్పుడు ఏమేమి చేశారో, దాంతోపాటు హుజురాబాద్ లో ఏమేమి చేస్తున్నారో చిట్టా మొత్తం ఉందని అధికారం శాశ్వతం కాదని, భవిష్యత్తులో దీనికి మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. సురేష్,రాజేష్, నరేష్, రాకేష్ ల మీద కేసులు నమోదు చేశారని అన్నారు. దళిత బంధుపై నిలదీసిన రాజేష్ పై కేసు పెట్టడమే కాకుండా విపరీతంగా పుట్టారని అన్నారు. అధికారం శాశ్వతం కాదని ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిత్తితో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. అధికారులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పని చేస్తున్నట్టు ఉందన్నారు. దళితులను అన్యాయంగా పోలీసులు పిలిస్తే తనకు ఒక ఫోన్ కాల్ చేయాలని, బీఆర్ఎస్ పార్టీ దళితులందరికీ అండగా ఉంటుందన్నారు. దళిత బందుపై వివక్ష చూపిస్తున్న ప్రభుత్వంపై దళితులంతా ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆయన ప్రశ్నించారు. దళిత సంఘాలన్నీ ఏకమవాల్సిన అవసరం ఉందని, దళిత బంధు కోసం ముక్తకంఠంతో పోరాడాలని అన్నారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్,హుజురాబాద్ నియోజకవర్గ దళిత నాయకులూ దళిత బంధు సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధాలో విద్యార్థులు ప్రావీణ్యం సంపాదించుకోవాలి

## - రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 2:-** కృత్రిమ మేధాలో విద్యార్థులు ప్రావీణ్యం సంపాదించుకోవాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం బాచుపల్లిలో నిర్మించిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నూతన క్యాంపస్ ను సోమవాంర నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. 100 ఎకరాల సువిశాల ప్రాంగణంలో ఏర్పాటైన ఈ యూనివర్సిటీ నిర్మాణానికి ఇప్పటి దాకా రూ.35 కోట్లు వ్యయం చేసారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం 39 వ వ్యవస్థాప దినోత్సవాలను కూడా మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ విద్యార్థులకు కంప్యూటర్ల వినియోగంలో ప్రావీణ్యం కోసం 100 కంప్యూటర్లను కేటాయించనున్నట్లు శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. కృత్రిమ మేథలో విద్యార్థులు ప్రావీణ్యం సంపాదించుకోవాలని శ్రీధర్ బాబు సూచించారు. విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేసుకునేలోగా వారికి ఇష్టమైన రంగంలో నైపుణ్య శిక్షణ అందిస్తాం. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం పైనే సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోంది అని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల వారసత్వాన్ని భావితరాలకు అందించే లక్ష్యంతోనే తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.పద్మభూషణ్ వరప్రసాద రెడ్డికి విశిష్ట పురస్కారం అందించిన మంత్రి శ్రీధర్ బాబు. పురస్కారంతో పాటు లక్ష రూపాయల నగదు బహుమతి అంద చేశారు.విశ్వవిద్యాలయ అభివృద్ధికి కోటి రూపాయల విరాళం వరప్రసాద రెడ్డి అందజేశారు.విశ్వవిద్యాలయం విద్యార్థుల చిత్ర లేఖనం ప్రతిభను అమెరికా, మలేషియా దేశాల్లో ఏర్పాటు చేసిన ప్రదర్శనల్లో చూసాం అని పేర్కొన్నారు.ఇప్పటి దాక విశ్వవిద్యాలయ కీర్తిని చాటుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటుతూ వచ్చిన మహనీయులకు ధన్యవాదాలు తెలిపారు. ఉప కులపతి నిత్యానందరావు నేతృత్వంలో ఇంకా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఫలాలను ప్రజలకు వివరిస్తాం

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి డిసెంబర్ 2, (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ ఫలాలను రాష్ట్ర ప్రజలకు వివరిస్తాం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల నాలుగవ తేదిన పెద్దపెల్లి జిల్లాలో మధ్యాహ్నం 2 గంటలకు యువ వికాస్ పేరుతో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో నియోజకవర్గ ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు ఒక సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి, ప్రజలకు అందిన ఫాలాల పైన ముఖ్యమంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడటం జరుగుతుందని లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి 50 వేల ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. 2 లక్షలలోపు ఉన్న రుణాలను కూడా మాఫీ చేయడం జరిగిందని లక్ష్మణ్ కుమార్ అన్నారు. రైతు రుణమాఫీ కింద మొత్తంగా సుమారు 20 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. చివరి రైతు వరకు రుణమాఫీని చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలకులు రైతుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించలేదని, రైతులే నేరుగా మిల్లర్లతో మాట్లాడుకొని వడ్లను అమ్ముకునే పరిస్థితి ఉండేదని లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఎక్కడైనా రైతులు వచ్చి వడ్ల కొనుగోలు విషయంలో ఇబ్బంది ఉందని పత్రిక ముఖంగా వివరించిన దాఖలాలు లేవు అని ,ప్రతి సెంటర్ వద్ద ఒక స్పెషల్ ఆఫీసర్ నీ నియమించి వడ్లను కొనుగోలు చేయించడం జరిగిందని తెలిపారు. అది రైతుల పై సిఎం కి ఉండే నిబద్ధత అని లక్ష్మణ్ కుమార్ వివరించారు. గత ప్రభుత్వంలో మిల్లర్ల దోపిడీ నుండి తట్టుకోలేక రైతు వచ్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు వడ్లు పోసి నిరసన తెలిపే దుర్భర పరిస్థితి ఉండేదని విప్ వివరించారు. గత ప్రభుత్వంలో కొప్పుల ఈశ్వర్ మంత్రిగా వ్యవహరించినప్పటికి వరి ధాన్యం కొనుగోలు పైన కనీసం ఒక రివ్యూ మీటింగ్ గాని, సెంటర్ వద్దకు వెల్లి చూసింది గాని లేదని తెలిపారు. జిల్లాకు సంబంధించి 72 వేల మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని, ఇతర సాంకేతిక కారణాల వల్ల సుమారు 19 వేల మందికి రుణమాఫీ జరగలేదని, వాటికి సంబంధించి కూడా రుణాలు మాఫీ చేస్తాం అని లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చి మా చేతిలో పెట్టారని, అయినప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నాం అని వివరించారు. మన ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు పడుతున్నాయని ప్రజా విజయోత్సవల్లో భాగంగా ఈ నెల 7 వ తేదిన నంది చౌరస్తా వద్ద సభను ఏర్పాటు చేసి ప్రభుత్వ ఫలాలను ప్రజలకు వివరిస్తాం అని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గతంలో పునః ప్రారంభానికి సాధ్యం కాదు అని పక్కకు పెట్టిన నైట్ కాలేజీని తిరిగి ప్రారంభించాం, చేగ్యం భూ నిర్వాసితులకు వారి పరిహారం 18 కోట్లు అందించాం అని ఆయన తెలిపారు. సంక్షేమ శాఖకు మంత్రిగా వ్యవహించిప్పటికి కొప్పుల ఈశ్వర్ గురుకుల పాఠశాలకు పక్క భవనాలు నిర్మించలేని పరిస్థితి గత ప్రభుత్వంలో ఉంటే, ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నీ మన నియోజకవర్గానికి మంజూరు చేయించి, దాని నిర్మాణానికి 25 ఎకరాల స్థలాన్ని కూడా సేకరించడం జరిగిందని విప్ పేర్కొన్నారు. లిఫ్టుల నిర్వహణ కుడా ప్రభుత్వమే తీసుకోవాలని ఉత్తం కుమార్ రెడ్డి ని కలిసి విన్నవించడం జరిగిందని, నవోదయ కలశాలను నియోజక వర్గంలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ద్వారా కేంద్రానికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని వివరించారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి సంబంధించిన స్థలంలో ఒక 50 పడకలతో ఆసుపత్రి నిర్మాణం చేయాలనీ కూడా ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గానికి సుమారు 20 కోట్ల రూపాయలను %చీ=జు+ూ% గ్రాంట్ ద్వారా, %జ==% గ్రాంట్ నుండి సుమారు 15 కోట్లకు పైగా రూపాయలను,%ఖీ×ణజ% నిధుల ద్వారా మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సంగన బట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణాధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్, సీనియర్ నాయకులు చిల్ముల లక్ష్మణ్, సింహారాజు ప్రసాద్, జక్కు రవీందర్, రమేష్, పవన్, అశెట్టి శ్రీనివాస్, సుముఖ్, మొగిలి, సాగర్, షౌకత్, పోచన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు ఏఐటీయూసీ నాయకుల వినతి

**- పంచాయితీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి..**

**- కలెక్టర్‌కు ఏఐటీయూసీ నాయకుల వినతి**

**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి):** గ్రామపంచాయతీ కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు.అనంతరం ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు మునుగురి హనుమంతు, ఏఐటియూసి కార్యదర్శి ఎండి ఉస్మాన్ లు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలో పనిచేస్తున్నటువంటి సిబ్బందికి సుమారు 3 నెలలుగా వేతనాలు లేక కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేస్తూ జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పాత కేటగిరిలోనే యధావిధిగా అమలు చేయాలన్నారు. పే కమిషన్ నిర్ణయించిన మినిమం బేసిక్ ప్రకారం 19వేలు వేతనంగా చెల్లించాలని, అలోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్లీపర్లకు రూపాయలు 15,600, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్లకు 19,500 వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్, వారాంతపు, పండుగ, జాతీయ ఆర్థిక సెలవులు మంజూరు చేయాలని, 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా గ్రామపంచాయతీ అవసర ప్రాతిపదికన కార్మికులను నియమించుకోవాలన్నారు.ట్రాక్టర్ డ్రైవర్ల అందరికీ పంచాయతీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలని, సంవత్సరానికి 3 జతలు యూనిఫాం, సరిపడా చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలన్నారు.కరోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వెన్న మహేష్, గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షులు బిట్కు రాములు, మోతి మహేష్, సతీష్, తిరుపతి, గంగు, నర్సు తదితరులు పాల్గొన్నారు..

# జాతీయ కరాటే పోటీలోవిద్యార్థుల ప్రతిభ




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 2:-** జాతీయస్థాయి కరాటే పోటీల్లో బ్రాహ్మణపల్లి పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపించారు. జాతీయ స్థాయి కరాటే పోటీలలో ఆదర్శ స్కూల్ విద్యార్థుల ప్రతిభ"ఆదివారం రోజున హనుమకొండలోని జకిరియా ఫంక్షన్ హాల్ లో బిఎంఆర్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి జాతీయస్థాయి కరాటే పోటీలలో పెద్దపెల్లి జిల్లా బ్రాహ్మణపల్లి శ్రీ ఆదర్శ స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచి గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ పథకాలు సాధించడం జరిగింది. వీరిని ఆదర్శ స్కూల్ కరెస్పాండంట్ భాస్కర్ సార్ ప్రధానోపాధ్యాయురాలు సుజాత , ఉపాధ్యాయ బృందం బిఎంఆర్ అకాడమీ ఫౌండర్ బండారి సంతోష్ కరాటే మాస్టర్ కర్ర వెంకటేష్ అభినందించారు.

# ఎన్ హెచ్ ఆర్ సి మూడు మండలాల సమావేశం విజయవంతం

**- హాజరైన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య**

**- జిల్లా సంయుక్త కార్యదర్శిగా వెన్నపురెడ్డి కార్తీక్ రెడ్డి**

**- మహాముత్తారం, కాటారం, మలహర్ మండలాల అధ్యక్షులుగా వంగాల శ్రీనివాస చారి, మంత్రి సునీల్, వేల్పుల మహేందర్ నియామకం**







**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 02:** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు దుంద్ర కుమార్ యాదవ్ అధ్యక్షతన మహాముత్తారం, కాటారం, మలహర్ మండలాల నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమకున్న బాధ్యతలను, హక్కులను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రశ్నించడం అనేది సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు. భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్, ప్రోటోకాల్ సిస్టంతో పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తమ సంస్థ కృషి చేస్తుందని ఆయన అన్నారు. నవ సమాజ నిర్మాణంలో మా సంస్థ చేస్తున్న కార్యచరణలో విద్యావంతులు, మేధావులు, అన్ని రంగాల ప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య మాట్లాడుతూ నీతి నిజాయితీతో కూడిన సమాజ అభివృద్ధి కోసం తమ సంస్థ కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలు మండల కమిటీలను ప్రకటించారు. జిల్లా సంయుక్త కార్యదర్శిగా: విన్నపరెడ్డి కార్తీక్ రెడ్డి మహా ముత్తారం మండల అధ్యక్షులుగా: వంగాల శ్రీనివాసచారి కాటారం మండల కమిటీ అధ్యక్షులుగా: మంత్రి సునీల్ ప్రధాన కార్యదర్శిగా: పసుల కృష్ణ ఉపాధ్యక్షులుగా: గాలి సమ్మయ్య, కట్టేకోళ్ల పర్వతాలు అధికార ప్రతినిధిగా: గౌని సుధాకర్ గౌడ్ మలహర్ మండల కమిటీ అధ్యక్షులుగా: వేల్పుల మహేందర్ ప్రధాన కార్యదర్శిగా: తెప్పల రజిత ఉపాధ్యక్షులుగా: బొమ్మల సాయి కృష్ణ, వేల్పుల వెంకటేష్ అధికార ప్రతినిధిగా: గంగాధరి సమ్మయ్య గౌడ్ తదితరులకు నియామక పత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, హైకోర్టు న్యాయవాది ఎం రాకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలపాక నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు స్వామి యాదవ్, సామాజిక ఉద్యమకారులు విజయగిరి సమ్మయ్య, నిడిగొండ మైనర్ బాబు తదితరులు పాల్గొని నూతనంగా బాధ్యతలు తీసుకున్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కార్యదర్శి వెన్నపురెడ్డి కార్తీక్ రెడ్డి, మహా ముత్తారం, కాటారం, మలహర్ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాసచారి, మంత్రి సునీల్, వేల్పుల మహేందర్ మరియు కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మాకిచ్చిన ఈ అవకాశాన్ని నీతి, నిజాయితీతో అవినీతి, అక్రమాలకు తావు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరియు సంస్థ బలోపేతం కోసం జిల్లా, రాష్ట్ర కమిటీల ఆదేశాల మేరకు కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. మాపై నమ్మకంతో ఈ పదవులు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## లోన్ కట్టమని రికవరీ ఏజెంట్స్ వేధిస్తున్నారా..?

# ఈ టిప్స్‌తో సమస్య ఫసక్..!

ఇటీవల కాలంలో పెరిగిన ఖర్చులు, అవసరాల నేపథ్యంలో రుణం తీసుకోవడం అనేది తప్పనిసరిగా మారింది. చాలా మంది ముందుగా వచ్చిన ఖర్చు నుంచి తప్పించుకోవడానికి అందుబాటులో ఉన్న రుణం తీసుకుంటూ ఉంటారు. అయితే దాన్ని కట్టడం నిర్లక్ష్యం చూపుతూ ఉంటారు. అయితే ఈ నేపథ్యంలో లోన్ రికవరీ చేసేందుకు ఆయా బ్యాంకులు లోన్ రికవరీ ఏజెంట్లను లోన్ తీసుకున్న వ్యక్తి వద్దకు పంపిస్తాయి. కానీ లోన్ రికవరీ చేసేందుకు వాళ్లు చేసే ప్రయత్నాలు సగటు రుణ గ్రహీతను ఇబ్బంది పెడతాయి. అయితే సాధారణంగా లోన్ రికవరీ ఏజెంట్లు రుణగ్రహీతలను వేధిస్తున్నారని తరచూ మనం మీడియాలో చూస్తూ ఉంటాం. అయితే రుణ ఎగవేత విషయంలో రుణగ్రహీతలకు కూడా చట్టపరమైన హక్కులు ఉంటాయని చాలా మందికి తెలియదు. ప్రస్తుతం బ్యాంకులు మరియు నాన్-బ్యాంకు రుణదాతలు తమ కస్టమర్ బేస్‌ను విస్తృతం చేసుకునేందుకు రుణాన్ని చాలా ఈజీగా అందిస్తున్నాయి. అయితే పెరుగుతున్న రుణాల నేపథ్యంలో నేపథ్యంలో ఆర్‌బీఐ కూడా రుణ నిబంధనలను కూడా సడలించింది. ఈ నేపథ్యంలో రుణం చెల్లించే విషయంలో రుణగ్రహీతలకు ఉండే చట్టపరమైన హక్కుల గురించి వివరాలను తెలుసుకుందాం. గత



కొంత కాలంలో రుణాల సులభంగా లభిస్తుండడంతో డిఫాల్ట్‌ల కూడా సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో రుణ వసూలుకు సంబంధించి కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. అయితే రుణ ఎగవేతదారులను ఆర్థిక సంస్థల అనవసరమైన వేధింపులు, దుర్వినియోగ ప్రవర్తన నుంచి రక్షించడానికి రిజర్వ్ బ్యాంక్ వివిధ చట్టపరమైన హక్కులను అందించింది. ఒక రుణగ్రహీత డిఫాల్టర్‌గా మారడం వల్ల ఉద్యోగ నష్టం లేదా ఇతర ఆర్థిక సమస్యల కారణమై ఉండవచ్చు. ఆర్‌బీఐ వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడానికి బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి వేధింపుల సంఘటనలను నివారించడానికి మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రత్యేకించి కోవిడ్ అనంతర ఆర్థిక సంస్థలు తీవ్ర ఒత్తిడికి లోనయ్యాయి. రుణాలను రికవరీ చేయడానికి ప్రయత్నిస్తున్నప్పుడు రికవరీ ఏజెంట్లు కస్టమర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కస్టమర్లకు ఉన్న చట్టపరమైన హక్కుల నిపుణులు సూచనలను చూద్దాం. వేధింపుల రుజువును చూపడానికి రికవరీ ఏజెంట్ నుంచి వచ్చే అన్ని కాల్‌లు, ఇమెయిల్‌లు, మెసేజ్‌లను రికార్డ్ చేయాలి. ఈ సాక్ష్యాన్ని మీ రుణ అధికారికి లేదా రుణదాతకు సమర్పించాలి. వేధింపులు కొనసాగితే అన్ని వివరాలతో ఆర్‌బీఐకు మెయిల్ చేయడం ఉత్తమం. రుణాలు, అడ్వాన్సుల కోసం ఆర్‌బీఐకు సంబంధించిన సర్క్యులర్ మార్గదర్శక ఉల్లంఘనలు, రికవరీ ఏజెంట్ల వేధింపుల గురించి ఫిర్యాదులను కచ్చితంగా పరిష్కరిస్తుంది. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో రికవరీ ఏజెంట్లను ఉపయోగించకుండా బ్యాంకులను ఆర్‌బీఐ నిషేధించే అవకాశం ఉంది. పదేపదే ఉల్లంఘనలకు పాల్పడితే ఆర్‌బీఐ ఆ బ్యాంకులపై నిషేధాన్ని పొడిగించవచ్చు. రికవరీ ఏజెంట్ స్నేహితులు, కుటుంబ సభ్యులను సంప్రదించడం ద్వారా లేదా మీ కార్యాలయంలో లేదా పరిసరాల్లో ఇబ్బందులకు గురిచేస్తే మీరు బ్యాంక్, ఏజెంట్‌పై పరువు నష్టం దావా వేయవచ్చు. రికవరీ ఏజెంట్లు అనుమతి లేకుండా మీ ఆస్తిలోకి ప్రవేశిస్తే మీరు కోర్టును కూడా ఆశ్రయించవచ్చు. మరింత కఠినమైన చర్యలు తీసుకునే ముందు మీ మొదటిగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేయాలి. పోలీసులు సహాయం చేయకపోతే లేదా మీ ఫిర్యాదును నమోదు చేయకపోతే మీరు కోర్టు ఆశ్రయించాల్సి ఉంటుంది.

## ఆ రెండు పథకాల్లో పెట్టుబడితో అదిరే లాభాలు.. వేలల్లో పెట్టుబడితో లక్షల్లో రాబడి

ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్), పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) అనేవి భారతదేశంలో పెట్టుబడిదారులు పదవీ విరమణ పథకాలుగా ఉపయోగించే రెండు గ్యారెంటీ రిటర్న్ ఇన్వెస్ట్‌మెంట్ ఆప్షన్‌లుగా ఉన్నాయి. అయితే ఈ పథకాలకు సుదీర్ఘ లాక్-ఇన్ పీరియడ్స్ ఉన్నాయి. ప్రతి పథకంలో ఒక ఆర్థిక సంవత్సరంలో రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడులు ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 80సీ కింద పన్ను-మినహాయింపు లభిస్తుంది. ఈ పథకాలు రెండూ ఈఈఈ కేటగిరీలో వస్తాయి. ఇక్కడ పెట్టుబడి, సంపాదించిన పన్ను, మెచ్యూరిటీ మొత్తం పన్ను రహితంగా ఉంటుంది. అలాగే ఈ రెండు పథకాల్లో పెట్టుబడిపై స్థిర వడ్డీ రేట్లను అందిస్తాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు పథకాల్లో రూ. 10,000 నెలవారీ పెట్టుబడిపై ఎంత రాబడి వస్తుందో? ఓ సారి తెలుసుకుందాం. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ అనేది ప్రైవేట్ రంగ ఉద్యోగులకు పదవీ విరమణ పథకం. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) నిర్వహిస్తున్న పథకం 8.25 శాతం వార్షిక వడ్డీ రేటును అందిస్తుంది. కనీస బేసిక్ జీతం రూ.15,000 పొందే ఉద్యోగులు ఈపీఎఫ్ సభ్యులు కావచ్చు. ఉద్యోగికి సంబంధించిన ఈపీఎఫ్ ఖాతాలో ఖాతాదారు, ఉద్యోగి ఇద్దరూ సహకారం అందించాల్సి ఉంటుంది. కనీస సహకారం నెలకు రూ. 1,800 కాగా, గరిష్ట సహకారం ప్రాథమిక వేతనం, డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ)లో 12 శాతంగా ఉంది. అలాగే యజమాని నుంచి వచ్చే 12 శాతం కంట్రిబ్యూషన్‌లో 8.33 శాతం ఉద్యోగి ఈపీఎఫ్ పింఛన్ ఖాతాకు వెళ్తే, 3.67 శాతం వారి ఎంప్లాయీ పెన్షన్ ఫండ్ (ఈపీఎస్)కి వెళ్తుంది. మెచ్యూరిటీ మొత్తం పన్ను రహితం కాబట్టి ఈ రిటైర్‌మెంట్ పథకం అనేది భారతదేశంలో అత్యధిక రిటర్న్ ఇచ్చే పథకంగా మారింది. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పీపీఎఫ్ అనేది పోస్టాఫీసు, బ్యాంకులు నిర్వహించే చిన్న పొదుపు పథకం. పోస్ట్ ఆఫీస్ పీపీఎఫ్‌లో 7.1 శాతం వార్షిక వడ్డీని అందిస్తుంది. ఈ పథకం 15 సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధిని కలిగి ఉంది. ఒక ఆర్థిక సంవత్సరంలో పీపీఎఫ్‌లో కనీసం రూ. 500, గరిష్టంగా రూ. 1,50,000 పెట్టుబడి పెట్టవచ్చు. అయితే ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 500 చెల్లించకపోతే, పోస్ట్




ఆఫీస్ పీపీఎఫ్ ఖాతాను నిలిపివేయవచ్చు. అలాగే ఖాతా వ్యవధిని మరో ఐదేళ్ల పాటు పొడిగించవచ్చు. రూ.10 వేల పెట్టుబడితో ఈపీఎఫ్‌లో మీ నెలవారీ సహకారం రూ. 10,000 లెక్కన మీరు 15 సంవత్సరాల పాటు పెట్టుబడి పెడితే ఆ కాల వ్యవధిలో మీ పెట్టుబడి రూ. 18 లక్షలు అవుతుంది. 8.25 శాతం చక్రవడ్డీతో మీ మొత్తం కార్పస్ రూ. 35,96,445.50 అవుతుంది. మీరు పోస్టాఫీసు పీపీఎఫ్ ఖాతాలో నెలకు రూ. 10,000 పెట్టుబడి పెడితే 7.1 శాతం వార్షిక వడ్డీతో, 15 సంవత్సరాలలో మీ మెచ్యూరిటీ మొత్తం రూ. 32,54,567 అవుతుంది. తద్వారా మీరు ఈపీఎఫ్‌లో రూ. 3,41,878.5 ఎక్కువగా పొందవచ్చు. అయితే పీపీఎఫ్ పెట్టుబడి అనేది మీరు 15 సంవత్సరాల తర్వాత మెచ్యూరిటీ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చు. కానీ ఈపీఎఫ్ అనేది రిటైర్‌మెంట్ పథకం, మెచ్యూరిటీ వయస్సు 60గా ఉంది. అయితే ఈ రెండు పథకాలు పాక్షిక ఉపసంహరణల ఎంపికను అందిస్తాయి.

## ఫార్చ్యూనర్‌కు పోటీగా నిస్సాన్ నయా కార్ లాంచ్.. తక్కువ ధరలోనే మెంటల్ ఎక్కే ఫీచర్లు




భారతదేశ ఆటో మొబైల్ మార్కెట్‌లో టయోటా ఫార్చ్యూనర్‌కు ప్రత్యేక ఫ్యాన్ బేస్. ఈ కారును ఎక్కువగా రాజకీయ నాయకులు అమితంగా ఇష్టపడతారు. మార్కెట్‌లో అధునాతన ఫీచర్లతో ఎన్ని కార్లు వచ్చినా ఈ కారు సేల్స్ మాత్రం పడలేదంటే ఫార్చ్యూనర్ క్రేజ్‌ను మనం అర్థం చేసుకోవచ్చు. అయితే తాజాగా ఫార్చ్యూనర్ కారుకు పోటీగా నిస్సాన్ మోటార్ ఇండియా ఎక్స్ ట్రైల్ పేరుతో జూలై 17న సరికొత్త కారును మార్కెట్‌లో లాంచ్ చేసింది. ఎక్స్-ట్రయిల్ ఫోర్త్ జనరేషన్ సీబీయూతో వస్తుందని కంపెనీ ప్రకటించింది. సీబీయూతో మాగ్నైట్ తర్వాత నిస్సాన్ కార్లలో ఎక్స్-ట్రైల్ రెండో కారుగా నిలిచింది. ఈ కారు భారత మార్కెట్లో స్కోడా కొడియాక్, జీప్ మెరిడియన్, టయోటా ఫార్చ్యూనర్, ఎంజీ గ్లోస్టర్లకు పోటీగా నిలుస్తుందని నిస్సాన్ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నిస్సాన్ ఎక్స్-ట్రయల్ గురించి వివరాలను తెలుసుకుందాం. నిస్సాన్ ఎక్స్ ట్రైల్ ఇండియన్ మార్కెట్లో మూడు రంగులలో అందుబాటులో ఉంటుంది. సాలిడ్ వైట్, డైమండ్ బ్లాక్, షాంపైన్ సిల్వర్ రంగుల్లో కొనుగోలుదారులకు అందుబాటులో ఉంటాయి. నిస్సాన్ ఎక్స్-ట్రైల్‌లో 1.5 లీటర్ టర్బోచార్జ్డ్ పెట్రోల్ ఇంజన్ ఉంటుంది. ఇది గరిష్టంగా 162 బీహెచ్‌పీ శక్తిని, 300 ఎన్ఎం గరిష్ట టార్క్ అవుట్‌పుట్‌ను విడుదల చేస్తుంది. ఇది సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్‌తో వస్తుంది. అలాగే 12వీ మైల్డ్-హైబ్రిడ్ సిస్టమ్ కూడా ఉంది. ఫీచర్ల విషయానికొస్తే, ఎక్స్-ట్రైల్ డ్యూయల్-జోన్ క్లైమేట్ కంట్రోల్, డిజిటల్ డ్రైవర్స్ డిస్ ప్లే, వైర్లెస్ ఛార్జర్, ఇంజిన్ స్టార్ట్/స్టాప్ చేయడానికి పుష్ బటన్‌తో కూడిన కీలెస్ ఎంట్రీ, క్రూయిజ్ కంట్రోల్, మల్టీ-ఫంక్షన్ స్టీరింగ్ వీల్ వంటి వాటితో అధునాతంగా ఉంటుంది. నిస్సాన్ ఎక్స్-ట్రైల్‌లో భద్రతా ఫీచర్లు ఆకట్టుకుంటున్నాయి. ఆటోమేటిక్ వైపర్లు, ఈబీడీతో కూడిన ఏబీఎస్, ముందు, వెనుక పార్కింగ్ సెన్సార్లు, 360-డిగ్రీ కెమెరా, ఏడు ఎయిర్ బ్యాగ్లు, ట్రాక్షన్ కంట్రోల్, పరిమిత-స్లిప్ డిఫరెన్షియల్ ఫీచర్లు మరింత ఆకర్షిస్తాయి. ఎక్స్ -ట్రైల్ పొడవు 4,680 ఎంఎం, వెడల్పు 1,840 ఎంఎం, ఎత్తు 1,725 ఎంఎంగా ఉంది. అలాగే వీలే బేస్ 2,705 మి.మీగా ఉండగా ఈ కారు 7-సీటర్ ఎస్‌యూవీగా ఉంది. 5.5 మీటర్ల టర్నింగ్ రేడియస్, 210 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్ రైడర్లను మరింత ఆకర్షిస్తుంది. ఎక్స్-ట్రైల్ సుమారు 40 లక్షల (ఎక్స్-షోరూమ్) మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## మీ పీఎఫ్ అకౌంట్‌లో డబ్బులు పడుతున్నాయా, లేదా.? ఇలా తెలుసుకోండి..

ఉద్యోగం చేసే ప్రతీ ఒక్కరికీ పీఎఫ్ ఖాతాపై అవగాహన ఉండే ఉంటుంది. ఉద్యోగికి వచ్చే జీతంలో కొత్త మొత్తాన్ని ప్రతీ నెల ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) అకౌంట్‌కు జమ చేస్తుంటారు. ఇది కేంద్ర ప్రభుత్వ ఆదీనంలో ఉంటుంది. ఉద్యోగ విరమణ తర్వాత ఆర్థిక భరోసా ఉండేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా మధ్యలో ఏవైనా అత్యవసర ఆర్థిక పరిస్థితులు వచ్చినా పీఎఫ్ నుంచి డబ్బులు విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే ఇంతకీ పీఎఫ్ అకౌంట్‌లో ఎంత అమౌంట్ ఉంది.? ప్రతీ నెల అసలు ఎంత అమౌంట్ యాడ్ అవుతుంది.? లాంటి వివరాలు తెలుసుకోవాలని చాలా మందికి ఉంటుంది. పీఎఫ్ బ్యాలన్స్‌తోపాటు ఎంత అమౌంట్ యాడ్ అవుతుంది లాంటి వివరాలు తెలుసుకునేందుకు 4 మార్గాలు ఉంటాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. నిజానికి ప్రతీ ఉద్యోగికి పీఎఫ్ అకౌంట్ కచ్చితంగా ఉంటుంది. ఇందుకోసం ముందుగా పీఎఫ్ అకౌంట్‌కి మీ మొబైల్ నంబర్‌ను లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ ద్వారానే పీఎఫ్ బ్యాలెన్స్ తెలుసుకోవచ్చు. ఒక ఎస్ఎమ్ఎస్ ద్వారా మీ పీఎఫ్ బ్యాలెన్స్ ఎంత ఉందో తెలుసుకోవచ్చు. అయితే ఇందుకు ముందు మీ ఫోన్ నెంబర్‌తో రిజిస్టర్ అయి ఉండాలి. మీ రిజిస్టర్ మొబైల్ నెంబర్ నుంచి 7738299899కి అని ఎస్ఎంఎస్ పంపించాలి. దీంతో వెంటనే మీ ఈపీఎఫ్ అకౌంట్ సహా అందులోని బ్యాలెన్స్ వివరాలు మీకు మెసేజ్ రూపంలో వస్తాయి. ఇక మిస్డ్ కాల్ ద్వారా కూడా మీ పీఎఫ్ బ్యాలెన్స్ తెలుసుకోవచ్చు. ఇందుకోసం మీ రిజిస్టర్ మొబైల్ నెంబర్ నుంచి 9966044425కు మిస్డ్ ఇస్తే చాలు. వెంటనే మీకు పీఎఫ్ బ్యాలన్స్ వివరాలతో కూడిన మెసేజ్ వస్తుంది. వెబ్‌సైట్ ద్వారా కూడా బ్యాలెన్స్ వివరాలు తెలుసుకోవచ్చు. ఇందుకోసం ముందుగా ఈపీఎఫ్ఓ అధికారిక వెబ్‌సైట్ లోకి వెళ్లాలి. అనంతరం హోమ్ పేజీలో సర్వీసెస్ ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకొని పై క్లిక్ చేయాలి. తర్వాత పాస్‌బుక్‌ను సెలక్ట్ చేసుకోవాలి. ఇక ఆ తర్వాత మీ నెంబర్, పాస్ వర్డ్ ఎంటర్ చేయాలి. దీంతో మీ పీఎఫ్ అమౌంట్‌కు సంబంధించి పూర్తి వివరాలు సవివరంగా కనిపిస్తాయి. మీరు గతంలో పనిచేసిన సంస్థలకు సంబంధించిన పీఎఫ్ అమౌంట్ కూడా కనిపిస్తుంది. ఉమంగ్ మొబైల్ యాప్ ద్వారా కూడా పీఎఫ్ అకౌంట్ వివరాలను తెలుసుకోవచ్చు. ఇందుకోసం ముందుగా ప్లేస్టోర్ లేదా యాపిల్ స్టోర్ నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అనంతరం యాప్‌ను ఓపెన్ చేసి పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత ఆప్షన్ ఎంచుకొని.. మీ నంబర్, పాస్‌వర్ ఎంటర్ చేయాలి. వెంటనే మీ రిజిస్టర్ మొబైల్ నెంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేయగానే మీ పీఎఫ్ బ్యాలెన్స్ వివరాలన్నీ తెలుసుకోవచ్చు.




# వ్యాపారం

## టికెట్ వెయిటింగ్ లిస్ట్‌లో ఉండగా రైలు ప్రయాణం చేస్తున్నారా? ఇక బాదుడే.. రైల్వే కొత్త రూల్స్




కన్ఫర్మ్ టిక్కెట్లు లేని వ్యక్తులు రిజర్వేషన్ కోచ్‌లోకి ప్రవేశించి అక్కడి ప్రయాణికులకు చిరాకు తెప్పిస్తున్న ఘటనలు అనేకం వెలుగులోకి వస్తున్నాయి. స్లీపర్ కోచ్‌లో వేరొకరు బుక్ చేసిన సీటులో కూర్చోవడం, అక్కడే నిలబడటం మొదలైన సంఘటనలు రైలు ప్రయాణాన్ని చికాకు పెడతాయి. దీన్ని నివారించేందుకు రైల్వే శాఖ కొత్త నిబంధనను రూపొందించింది. వెయిటింగ్ టిక్కెట్లు కలిగి ఉన్న ప్రయాణికులు టిక్కెట్‌ను ధృవీకరించకుండా రిజర్వ్ కోచ్‌లోకి ప్రవేశించరాదని మార్గదర్శకాలలో స్పష్టంగా పేర్కొనబడింది. వెయిటింగ్ టికెట్ హోల్డర్ రిజర్వ్ కోచ్‌కి వెళితే ఏమవుతుంది? మీ వెయిటింగ్ టికెట్స్ హోల్డర్లు రిజర్వేషన్ కోచ్‌లోకి వెళ్లలేరు. అలా వెళ్లినట్లయితే వారికి జరిమానా విధిస్తారు టీటీ. పెనాల్టీ మొత్తం కనీసం రూ. 440 ఉంటుంది. రైలు టిక్కెట్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. కొనుగోలు చేయవచ్చు. టిక్కెట్లను కౌంటర్‌లో ఆఫ్‌లైన్‌లో కొనుగోలు చేయవచ్చు. కౌంటర్‌లో టికెట్ తీసుకునేటప్పుడు కన్ఫర్మ్ టికెట్ లేకపోతే, వెయిటింగ్ టికెట్ పొందే అవకాశం ఉంది. ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుక్ చేస్తున్నప్పుడు కూడా, కన్ఫర్మ్ సీట్ లేకపోతే, మీరు వెయిటింగ్ టికెట్ పొందవచ్చు. రైలు ప్రయాణం రోజున కూడా ఈ వెయిటింగ్ టికెట్ కన్ఫర్మ్ కాకపోతే ఆ డబ్బు తిరిగి పొందుతారు. ఈ వెయిటింగ్ టిక్కెట్లను నివారించేందుకు రైల్వే శాఖ ప్లాన్ ఏంటి? భారతీయ రైల్వే ఒక రోజులో 10,754 రైలు ట్రిప్పులను నడుపుతోంది. అంటే రైళు ఎన్నిసార్లు తిరుగుతాయి.. ఒక సంవత్సరంలో ప్రజలు చేసిన మొత్తం రైలు ప్రయాణం 700 కోట్లు. అయినా కూడా వెయిటింగ్ టికెట్ సమస్య వేధిస్తోంది. అంటే రైళ్ల సంఖ్య పెరగాలి. ఈ సమస్యను పరిష్కరించేందుకు రైల్వే శాఖ ప్రయత్నిస్తోంది. అలాగే, మూడేళ్లలో 3,000 కొత్త రైళ్లను ప్రారంభించాలని యోచిస్తోంది. వెయిట్‌లిస్టింగ్ సమస్యను పరిష్కరించడంలో ఇది సహాయపడవచ్చు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గతేడాది కూడా ఇదే అంశంపై మాట్లాడారు. ఇది 30% పెరిగితే, వెయిట్‌లిస్టింగ్ దాదాపు సున్నా అవుతుంది. బుక్ చేసిన దాదాపు అన్ని టిక్కెట్లు కన్ఫర్మ్ చేసిన టిక్కెట్లు ఉంటాయి. వెయిటింగ్ టికెట్ అనే సమస్య ఉండకుండా పోతుందని రైల్వే భావిస్తోంది.

## అన్ లిమిటెడ్ 5జీ డేటా కోసం ఎయిర్ టెల్ కొత్త డేటా బూస్టర్లు ఇవి.. రూ. 51 నుంచి ప్లాన్లు ప్రారంభం..




దేశంలోని ప్రముఖ టెలికాం కంపెనీల్లో ఒకటైన భారతీ ఎయిర్ టెల్ కొత్త 5జీ డేటా బూస్టర్లను ప్రారంభించింది. ఇప్పటి వరకూ కేవలం 2జీబీ కన్నా ఎక్కువ రోజువారీ డేటాను ప్లాన్లకు మాత్రమే పరిమితం చేసిన 5జీ డేటా యాక్సెస్ ను ఇప్పుడు అంతకన్నా తక్కువ డేటా ప్లాన్ల వినియోగదారులకు అందించేందుకు ఈ కొత్త డేటా బూస్టర్లను తీసుకొచ్చింది. ఈ కొత్త డేటా బూస్టర్ల సాయంతో 1జీబీ, 1.5జీబీ రోజు వారీ డేటా ప్లాన్లు ఉన్న కస్టమర్లు కూడా వినియోగించుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ కొత్త డేటా బూస్టర్ల ప్యాక్లు రూ. 51, రూ. 101, రూ. 151కి అందుబాటులో ఉన్నాయి. ఈ పాక్ లు 3జీబీ, 6జీబీ, 9జీబీ డేటాను అందిస్తాయి. ఇవి కేవలం డేటా బూస్టర్లు మాత్రమే అన్న విషయాన్ని గుర్తించాలి. దీని వ్యాలిడిటీ ఇప్పటికే వినియోగిస్తున్న 5జీ బేస్ ప్లాన్ ఆధారంగానే ఉంటుంది. వినియోగదారులు నిరంతరాయంగా ఇంటర్నెట్ ను వినియోగించేందుకు వీలుగా ఈ డేటా బూస్టర్ ప్యాక్ లను తీసుకొచ్చినట్లు ఎయిర్ టెల్ ప్రకటించింది. డేటా బూస్టర్ ప్లాన్ల వివరాలు ఇవి.. ఎయిర్ టెల్ రూ. 51 డేటా బూస్టర్ ప్యాక్ తీసుకుంటే ప్రస్తుతం ఉన్న బేస్ ప్లాన్ కి 3జీబీ డేటా యాడ్ ఆన్ అవుతుంది. ఎయిర్ టెల్ రూ. 101 డేటా బూస్టర్ ప్యాక్ తీసుకుంటే ప్రస్తుతం ఉన్న బేస్ ప్లాన్ కి 6జీబీ డేటా యాడ్ ఆన్ అవుతుంది. ఎయిర్ టెల్ రూ. 151 డేటా బూస్టర్ ప్యాక్ తీసుకుంటే ప్రస్తుతం ఉన్న బేస్ ప్లాన్ కి 9జీబీ డేటా యాడ్ ఆన్ అవుతుంది. మరికొన్ని ప్లాన్లు.. ఎయిర్ టెల్ 5జీ సేవలను విస్తరించేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగానే ఈ డేటా బూస్టర్లు ప్రవేశపెట్టింది. వీటికి అదనంగా మరికొన్ని 5జీ డేటా ప్లాన్లను కూడా తీసుకొచ్చింది. రూ. 249 నుంచి ఈ ప్లాన్లను ప్రారంభిస్తోంది. వీటిల్లో కొన్ని పోస్ట్ పెయిడ్ ప్లాన్లు కూడా ఉన్నాయి. ఇవి రూ. 449 నుంచి ప్రారంభమవుతున్నాయి. రిలయన్స్ జియోతో పోటీ.. మన దేశంలో టెలికాం కంపెనీల్లో రిలయన్స్ జియో, ఎయిర్ టెల్ మధ్య గట్టి పోటీ నడుస్తోంది. ఈ క్రమంలో ఎయిర్ టెల్ ఈ డేటా బూస్టర్లను తీసుకొచ్చింది. ఇప్పటికే జియో నుంచి ఈ 5జీ డేటా బూస్టర్లు అందుబాటులో ఉన్నాయి. 1జీబీ, 1.5జీబీ రోజువారీ మొబైల్ డేటాను అందించే ప్రీపెయిడ్ ప్లాన్లకు యాడ్ ఆన్ గా ఈ డేటా బూస్టర్లను అందిస్తోంది. వీటి ధరలు రూ. 51, రూ. 101, రూ. 151 ధరతో ఈ ప్లాన్లు జియో వెబ్ సైట్ లేదా యాప్ లో అందుబాటులో ఉన్నాయి. ఇవి వరుసగా 3జీబీ, 6జీబీ, 9జీబీ యాడ్ డేటాను అందిస్తాయి. రూ. 479, రూ. 1899 ప్రీపెయిడ్ బేస్ ప్లాన్ యాక్టివ్ లో ఉన్న వినియోగదారులకు మాత్రమే ఈ డేటా బూస్టర్లు జియో అందిస్తోంది.

# జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారా? అయితే కాసిన్ని ఖర్జూరాలు తినండి..



ఏడాది పొడవునా మార్కెట్‌లో లభించే పండ్లలో ఖర్జూరం ఒకటి. వివిధ రకాల ఖర్జూరాలు మార్కెట్లో లభిస్తుంటాయి. అన్ని రకాల ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే వీటిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. రోజూ ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం. ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి6, కె అధికంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఖర్జూరంలో పోషక విలువలు చాలా



ఎక్కువ. ఖర్జూరం తినడం వల్ల ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి చక్కెరలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. శరీరానికి వెంటనే శక్తి అందుతుంది. అందుకే ఉపవాసం తర్వాత ఖర్జూరం తినడం మంచిది. ఖర్జూరం పొట్టకు చాలా మంచిది. ఖర్జూరాలు జీర్ణక్రియలో సహాయపడతాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. పీచు పుష్కలంగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరం గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఖర్జూరాలు హృదయనాళ వ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే శక్తి కూడా ఖర్జూరాలకు అధికంగా ఉంటుంది. ఖర్జూరంలో చక్కెర ఉన్నప్పటికీ ఇవి రక్తంలో చక్కెరను పెంచవు. అయినప్పటికీ డయాబెడిస్ పేషెంట్లు వీటిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు మెదడు ఆరోగ్యాన్ని పెంచడానికి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

# వీరికి సంజీవని ఈ పండు.. రోజూ ఒకటి తిన్నారంటే ఈ వ్యాధికి దీన్ని మించిన దివ్యౌషధం లేదు.!

రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో ఒకటి పండ్లు తినడం. కొన్ని పండ్లను తీసుకోవడం వల్ల సహజంగా మీ శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాంటి వాటిలో అవకాడో ఒకటి. దీనిని బటర్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. ఈ పండు మన శరీరానికి చాలా పోషకాలను అందిస్తుంది. అవకాడోలో కూరగాయల మాదిరిగానే ఆరోగ్యకరమైన పదార్థాలు ఉంటాయి. ఇందులో కొవ్వు అధికంగా ఉన్నప్పటికీ, ఇది మీ శరీరాన్ని అదనపు కొవ్వు నుండి రక్షిస్తుంది.మీ శరీరం ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు ఈ పండును పచ్చిగా తినవచ్చు. అవకాడో మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతుంది. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్ లేదా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.అవకాడోలో ఉండే కొవ్వు ఆమ్లాలు, లైపేస్ ఎంజైమ్ శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోలో విటమిన్ బి, విటమిన్ కె, విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. అవకాడోలో ఉండే పొటాషియం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మీ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడోలో ఉండే ఫైబర్ మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.



## కొబ్బరినీళ్లు తాగే అలవాటుందా..? ఈ సమస్యలున్న వారు అస్సలు తాగకూడదంట.. ఇక మీ ఇష్టం..

ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఈ తరుణంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ముఖ్యంగా ఎండాకాలంలో చాలామంది డీహైడ్రేషన్ సమస్యతో బాధపడుతుంటారు. వాస్తవానికి.. శరీరంలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఒకవేళ నీటిశాతం తగ్గితే.. అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. బాడీ డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు కొబ్బరి నీరు అమృతంలా పనిచేస్తుంది.. వాస్తవానికి కొబ్బరి నీరు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్, కాల్షియం, కాపర్, ఫాస్ఫరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడతాయి.. కొబ్బరినీళ్లు ఎప్పుడు తాగినా తాగినా మంచిదే కానీ.. కొందరికి మాత్రం సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. కొన్ని సమస్యలున్న వారు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. ఏ వ్యాధితో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదో ఇప్పుడు తెలుసుకోండి. కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉన్నవారు: కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. మధుమేహ రోగులు: మధుమేహ వ్యాధిగ్రస్తులు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఎందుకంటే దానిలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువ. అందుకే.. కొబ్బరినీళ్లు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది. అలర్జీ: అలర్జీ బాధితులు కొబ్బరినీళ్లు తాగకూడదు. కొబ్బరి నీరు తాగితే చర్మంపై దురద, మంట, చర్మం ఎర్రబడడం వంటి అనేక సమస్యలను ఎదుర్కొవలసి ఉంటుంది. అధిక రక్తపోటు: అధిక రక్తపోటుతో బాధపడేవారు కూడా సాధ్యమైనంతమేరకు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. అయితే, వైద్యుల సలహా మేరకు మాత్రం కొబ్బరి నీళ్లు తాగవచ్చు.



## కప్పు కాఫీ.. తాగితే అమేజింగ్ అంతే.! వీళ్లు మాత్రం అస్సలు జోలికి వెళ్లొద్దు..



ప్రపంచవ్యాప్తంగా కాఫీ లవర్స్ చాలామందే ఉంటారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కొంతమందికి కాఫీ తాగనిదే రోజు గడవదు. అంతలా ఎడిక్ట్ అవుతారు. ఉదయాన్నే బెడ్ కాఫీ తాగితేనే గానీ తమ రోజు మొదలుపెట్టరు. అయితే కాఫీ లిమిట్‌గా తాగితే ఫర్వాలేదు. కాని అధిక మోతాదులో తీసుకుంటేనే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ఈ వ్యాధులు ఉన్నవారు కాఫీని అస్సలు తాగకూడదు. మీరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటే.. అస్సలు కాఫీ తాగొద్దు. కాఫీలో కెఫిన్ శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడు నరాలపై ప్రభావం చూపిస్తుంది. అలాగే రక్త ప్రసరణ కూడా మందగిస్తుంది. అధిక మొత్తంలో కెఫిన్ శరీరంలోకి చేరితే.. మైగ్రేన్ మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది. మీకు హై-బీపీ ఉన్నట్లయితే.. కాఫీ తాగకండి. కాఫీ తాగడం వల్ల రక్తపోటు స్థాయి మరింతగా పెరుగుతుంది. దాని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అలాగే కాఫీ తాగడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో బీపీలో హెచ్చుతగ్గులు ఉండొచ్చు. డయాబెటిక్ పేషెంట్లు కాఫీ తాగడం మానేయాలని చాలామంది ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కాఫీ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. రక్తంలో చక్కెర స్థాయి అసమతుల్యంగా ఉన్నవారు కూడా కాఫీ తాగకూడదు. గర్భధారణ సమయంలో కాఫీ తాగడం మంచిది కాదు. కాఫీలో ఉండే కెఫిన్ శాతం మీ శరీరంలోని రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది. దీని వల్ల కడుపులో పెరుగుతున్న పిండానికి రక్తం సరఫరాలో అసమతుల్యత ఏర్పడుతుంది. ఒకవేళ మీకు ఒత్తిడిని ఎదురుకుంటున్నట్లయితే.. కాఫీ గురించి అస్సలు ఆలోచించొద్దు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాఫీని ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో కార్టిసోల్ హార్మోన్‌పై అధిక ప్రభావం పడుతుంది. ఇది ఒత్తిడిని మరింత ఎక్కువ చేస్తుంది. కాగా, ఈ వార్త కేవలం పలు అధ్యయనాలు, వైద్య నిపుణుల రీసెర్చ్ ఆర్టికల్స్ ఆధారంగా ప్రచురించింది మాత్రమే. మీరు ఏదైనా డైట్ ఫాలో కావాలన్నా.. డాక్టర్ సలహా కచ్చితంగా తీసుకోండి.

## మీ బుజ్జాయి కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజుకొక్కసారి ఇలా చేయండి



మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. చూపు లేని లోకం అంధకారం అని పెద్దలు అందుకే అంటారు. కాబట్టి కంటి సంరక్షణ చాలా ముఖ్యం. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో పిల్లలు చిన్నప్పటి నుంచే ఫోన్ స్క్రీన్‌కు అలవాటు పడుతున్నారు. దీంతో పిల్లల కళ్ళు బాల్యం దశలోనే ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి చిన్న వయసు నుంచే పిల్లల కళ్లకు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వయసు పెరిగే కొద్దీ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి. మీ కంటిపాప చూపును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఆయుర్వేదాన్ని ఆశ్రయించవచ్చు. మంచి కంటి చూపుకు, కంటి సంరక్షణకు ఆయుర్వేద నివారణలు ఎంతో ఉపయోగపడతాయి. తర్పన్ అనేది ఒక రకమైన ఆయుర్వేద చికిత్స. ఇది కళ్ళను తేమగా ఉంచడానికి, దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది కంటి దురదను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. నెయ్యిని కళ్లపై నెమ్మదిగా రాసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కళ్లను కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల కళ్లకు చాలా మంచిది. కళ్లలోకి చేరే రకరకాల దుమ్ము, కాలుష్య కారకాలను తొలగించి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే అధిక వేడి, చల్లటి నెయ్యిన కళ్లకు ఎప్పుడూ పూయకూడదు. అలాగే కళ్లపై ప్రత్యక్ష సూర్యకాంతి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల కళ్లలోకి యువి కిరణాలు నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సూర్యుడి నుండి కళ్ళను రక్షించడం కూడా అవసరమే. నేటి యుగంలో పిల్లల ముందు టీవీ, ల్యాప్‌టాప్, మొబైల్ స్క్రీన్‌లు కనిపిస్తున్నాయి. వాటిని నివారించలేం. అయితే పిల్లలను స్క్రీన్‌కు దూరం ఉంచడం మీ చేతుల్లో పనే. ఇది మీ పాపాయి కళ్లను కొంత వరకు కాపాడుతుంది. ఆయుర్వేదం ప్రకారం సోంపు గింజలు తినడం కళ్ళకు ఎంతో మేలు జరుగుతుంది. సోంపు గింజలు నోటి దుర్వాసనను తొలగించడంలో కూడా ఉపయోగపడతాయి. కాబట్టి రోజూ భోజనం తిన్న తర్వాత సోపు తింటే కళ్లకు మేలు చేస్తుంది. అలాగే త్రిఫల, ఉసిరి కళ్లకు చాలా మేలు చేస్తుంది. త్రిఫల పొడి, ఉసిరి పొడి కలిపి మీ చిన్నారికి ఆహారంలో ఇవ్వవచ్చు. దానితో పాటు కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా అలవాటు చేయాలి. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాన్ని పిల్లలకు తినిపిస్తే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

## గుండెల్లో మంట ఎక్కువైందా..? అయితే, ఈ 5హెూం రెమెడీస్‌ని పాటించండి.!

గుండెల్లో మంట సమస్య జీర్ణవ్యవస్థకు సంబంధించినది. ఇది తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మరింత తీవ్రమవుతుంది. దీనిని హార్ట్ బర్న్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ అని కూడా పిలుస్తారు. దీని కోసం అనేక రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. అయితే మీరు ఇంట్లో కొన్ని సహజ పద్ధతుల ద్వారా హార్ట్ బర్న్ సమస్యను వదిలించుకోవచ్చు. ఎలాంటి సైడ్ఎఫెక్ట్స్ లేని హెూం రెమిడీస్తో మీరు గుండెల్లో మంట, అసౌకర్యాన్ని వదిలించుకోవచ్చు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం. ఆపిల్ సైడర్ వెనిగర్- యాపిల్ సైడర్ వెనిగర్ హార్ట్ బర్న్ నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. యాపిల్ సైడర్ వెనిగర్ రెండు టీస్పూన్లు ఒక గ్లాసు నీళ్లలో కలుపుకుని తాగితే ఎసిడిటీ తొలగిపోయి బరువు కూడా అదుపులో ఉంటుంది. లవంగం గుండెల్లో మంట విషయంలో లవంగాలు కూడా చాలా ప్రయోజనకరంగా పనిచేస్తాయి. మీరు కూడా ఆహారం జీర్ణం కాలేదనే సమస్యతో ఇబ్బంది పడుతున్నట్టయితే, రెండు లవంగాలను నోట్లో వేసుకుని చప్పరించవచ్చు. లవంగాల వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది. అంతేకాకుండా నోటి దుర్వాసనను దూరం చేయడంలో కూడా ఇది చాలా మంచిది. సెలెరీ ఆకుల వినియోగం- మీరు గుండెల్లో మంటను వదిలించుకోవడానికి సెలెరీని(కొత్తిమీర వంటి ఆకుకూర) కూడా ఉపయోగించవచ్చు. దీన్ని ఒక గ్లాసు నీళ్లలో రాత్రంతా నానబెట్టి, ఉదయాన్నే తాగండి లేదా కషాయం చేసి కూడా తాగవచ్చు. ఈ రెండు పద్ధతులు మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను తొలగిస్తాయి. కలబంద రసంఅజీర్ణం,గ్యాస్, అసిడిటీ నుండి ఉపశమనం అందించడంలో కూడా కలబంద రసం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని కోసం మీరు దాని గుజ్జు నుండి రసం తయారు చేసితాగొచ్చు. ఇది మీజీవక్రియ రేటునుకూడా మెరుగుపరుస్తుంది. మజ్జిగ తాగాలిమజ్జిగ తీసుకోవడంవల్ల గుండెల్లో మంట నుండి ఉపశమనం పొందవచ్చు. ఇందులో ఉండే అసిడిక్ ఎలిమెంట్స్ అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ నుండి ఉపశమనం కలిగిస్తాయి. వేసవిలో దీనిని తీసుకోవడం ద్వారా మీ పొట్టను చల్లగా ఉంచుకోవచ్చు.

## పోషకాల్లో తిరుగులేని పొద్దుతిరుగుడు.. తింటే అద్భుతమైన శక్తి

పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ బి6, ఫైబర్, ఐరన్, జింక్, కాపర్, ఫాస్ఫరస్ మరియు కాల్షియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ ఎముకలను బలోపేతం చేయడమే కాకుండా మీ జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుచుకోవచ్చు. అలాగే, అవి డయాబెటిక్ రోగులకు ఔషధం లాంటివి. ఎందుకంటే వీటి సహాయంతో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడంలో సహాయపడతాయి. పొద్దుతిరుగుడు పువ్వుకు ఎంత అందం ఉంటుందో, దాని గింజల్లో అంత ఆరోగ్యం దాగివుందని నిపుణులు అంటున్నారు. పొద్దుతిరుగుడు విత్తనాలు ఆరోగ్యానికి వరం లాంటివి. ప్రతిరోజూ వాటిని తినడం వల్ల ఈ అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. నేటి అనారోగ్యకరమైన జీవనశైలిలో, ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో పొద్దుతిరుగుడు విత్తనాలను చేర్చుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ నుండి రక్తపోటు వరకు నియంత్రించవచ్చు. పొద్దుతిరుగుడులో డైటరీ ఫైబర్, ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి. ఇవి అనేక వ్యాధులలో గొప్ప ప్రయోజనాలను అందిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో అద్భుతమైన ఆరోగ్య నిధి దాగి ఉంది. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఆహారంలో కొన్ని గింజలను చేర్చుకోవడం చాలా మేలు చేస్తుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను ఉపయోగించడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే పొద్దుతిరుగుడు విత్తనాలను తీసుకోవడం ద్వారా, మీరు మలబద్ధకం సమస్య నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు విత్తనాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి వాటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, ఈ విత్తనాలను తీసుకోవడం ద్వారా మీరు చాలా వరకు ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు గింజలు డయాబెటిక్ రోగులకు ఒక ఔషధం లాంటివి., ఎందుకంటే వాటిలో పాలీసాచురేటెడ్ కొవ్వు పుష్కలంగా ఉంటుంది. కార్బోహైడ్రేట్ పరిమాణం తక్కువగా ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను తినడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. వాటిలో మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో సన్‌ఫ్లవర్ సీడ్స్ రెగ్యులర్ వినియోగం బరువు తగ్గడానికి, స్థూలకాయాన్ని అదుపులోకి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఎముకల ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కూడా ఈ విత్తనాలు చాలా మేలు చేస్తాయి. మీరు కూడా కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఎందుకంటే ఇందులో కాల్షియం, మెగ్నీషియం, జింక్ మరియు ఇనుము మంచి మొత్తంలో ఉంటాయి. పొట్టను శుభ్రం చేయడంలో పొద్దుతిరుగుడు గింజలకు మరొకటి పోటీ లేదు. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, శరీరంలోని టాక్సిన్స్‌ను కూడా బయటకు పంపవచ్చు . ప్రతిరోజూ 2 టేబుల్ స్పూన్ల పొద్దుతిరుగుడు విత్తనాలు మీ ఆరోగ్యానికి వరం కంటే తక్కువ కాదు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 9014159785, Mail:thecrimenews123@gmail.com